ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 18, ఏప్రిల్ 2026 16 పేజీలు








# పేట మున్సిపాలిటీ తప్పులో కాలేసిందా !?

- తాజా సంత వేలం చట్టానికి విరుద్ధమేనా
- "టివిసి" ఏర్పాటు కాకుండా ఫీజులెలా వసూల్ చేస్తారు
- ఇలాంటి విధానం చెల్లదన్న సుప్రీంకోర్ట్
- మహారాష్ట్ర ఏక్తా కేసు ని అధ్యయనం చేయండి
- జిఓ 89 ని ఎలా విస్మరించారు
- సర్వే..సర్టిఫికెట్.. ప్రక్రియ అనివార్యం
- ప్రైవేటు వ్యక్తుల కలెక్షన్లు చెల్లనేరవు
- ముంజెలమ్ముకునే వారూ కమిటీలో సభ్యులేనా
- అప్పుడే ఐస్‌క్రీం వ్యాపారుల విజ్ఞప్తులు
- ఇరకాటంలో చిక్కుకున్న కాంట్రాక్టర్
- లక్షలు చెల్లించాలి నా సంగతేంటంటూ ఆందోళన
- వ్యాపార గుర్తింపు లేకున్నా వేలం వేయచ్చన్న కమీషనర్

అశ్వారావుపేట/ప్రభాతవార్త

16 లో..

## రేపు పువ్వాడ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

హాజరుకానున్న మాజీ మంత్రి హరీష్‌రావు ● అదే రోజున అజయ్‌కుమార్ బర్త్‌డే వేడుకలు

16లో...




## ఖమ్మం మైనార్టీ వర్గాల్లో

# కలకలం

- కాంగ్రెస్ సీనియర్ నేత జావిద్ దుర్మరణం
- ముగ్గురు మంత్రుల వలన భర్తీ చేయని నామినేటెడ్ పదవులు

2 లో..

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త




2వ పేజీలో...

## మండల పరిషత్ కార్యాలయంలో

# ఎంపిడిఓకు అవమానం

- సిబ్బంది సమక్షంలో కంటతడి పెట్టిన ఎంపిడిఓ
- పని పాట లేని మినిస్టీరియల్ సిబ్బంది బ్లాక్ మెయిల్
- వారం రోజుల వ్యవధిలో ఇద్దరు ఉద్యోగులు ఆత్మహత్య చేసుకుంటామని బెదిరింపులు
- జిల్లా కలెక్టర్ సంఘటనపై విచారణ జరపండి

తల్లాడ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



# ఖమ్మం మైనార్టీ వర్గాల్లో కలకలం

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఖమ్మం నగర మాజీ అధ్యక్షుడు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి భర్తీ చేయకపోవడం పట్ల ఆ పార్టీకి చెందిన కార్యకర్తల్లో తీవ్ర నిరాశ నుస్ప్రోహలకు లోనై ఉన్నారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీకి గరుడ గట్టిన కార్యకర్త చిన్నతనం నుండి పార్టీ ప్రాణంగా భావించి పనిచేసిన నాయకుడు అతను కార్యకర్తగా ప్రారంభమైన రాజకీయ ప్రస్థానం లోనే ఒక ప్రత్యేక గుర్తింపుని పొందిన వ్యక్తి ప్రస్తుత రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లుబట్టి విక్రమార్కకు ప్రధాన అనుచరుడిగా ఉంటూ తన రాజకీయ ఎదుగుదలను ప్రారంభించాడు. ఖమ్మం జిల్లా సేవాదళ్ అధ్యక్షుడిగా డీసీసీ కార్యవర్గ సభ్యుడిగా జావిద్ పనిచేస్తూ దుర్మరణం పాలయ్యాడు ఆయన మృతితో ఖమ్మం నియోజకవర్గం లోని మైనారిటీ వర్గాలకు పెద్దదిక్కును కోల్పోయినట్టు అయింది. అందరితో చనువుగా ఉండే జావీద్ ఒకసారిగా రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం కలిసివేసింది. అయితే గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ కు మైనారిటీల అండ ఉండేది ఖమ్మం నియోజకవర్గంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కు సైతం మైనారిటీలు పూర్తి మద్దతుగా నిలిచిన సందర్భంలో కూడా జావీద్ కాంగ్రెస్ పార్టీలోనే ఉండి ఆనాటి అధికార పార్టీ పైన అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర ఉంది. అయితే ఓడిపోవడం జరిగింది కచ్చితంగా వస్తుందని అందరూ ఊహించారు. డిప్యూటీ సీఎం బట్టి ప్రధాన అనుచరుడిగా ఉన్నందున జావేద్‌కు రాష్ట్రస్థాయి పదవి వచ్చే అవకాశం ఉందని ఆయన అనుచరులు భావించారు. ఆ పదవి నుండి తనకు తానుగా వైదొలికి నాగళ్ళ దీపక్ చౌదరి నగర అధ్యక్షుడు అయ్యేందుకు కృషి చేశాడు. ఎలాంటి నామినేటెడ్ పదవి దక్కిన ఆయన ఆత్మ సంతృప్తిగా ఉండేదని పార్టీ కోసం పార్టీ అభ్యర్థులకు గెలుపు కోసం ఆయన చేసిన కృషి ఎలాంటి ఫలితం లేకుండా అయింది. అతను శాసనసభ ఎన్నికల సందర్భంలో ఆనాటి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ ఐకమందు నిర్ణయించడంతో జావీద్ అసంతృప్తికి లోనయ్యాడు. ఆ క్రమంలో పార్టీ అగ్ర నాయకులు పార్టీ అధికారంలోకి రాగానే నామినేటెడ్ పదవి కచ్చితంగా ఇదే విషయం ఖమ్మం ముస్లిం మైనారిటీ వర్గాలలో తీవ్ర చర్చకు దారితీసింది అదేవిధంగా పార్టీ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం జావీద్ మురికిపట్ల సంతాపం తెలుపుతూ ట్విట్టర్లో పోస్ట్ చేసినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం సంతాప సందేశాన్ని తెలపకపోవడం కూడా ఖమ్మం మైనారిటీ వర్గాలను బాధపెట్టినట్లు అయింది జిల్లాకు చెందిన మంత్రులు జావేద్ మృతదేహాన్ని సందర్శించడానికి వచ్చే లోపు గానే ఖమ్మం మాజీ ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ అక్కడికి వెళ్లడం జావిద్ మృత్యాలు సందర్శించడం వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం వారికి ధైర్యాన్ని కల్పించడం జరిగింది ఈ విషయం కూడా ఖమ్మం మైనారిటీలు చర్చించుకుంటున్నారు లాంటి కార్యకర్తకు జరిగిన అన్యాయం పై చర్చ జరుగుతుంది అయితే ఇప్పటికే ఖమ్మం జిల్లాలో అనేక నామినేటెడ్ పదవులు ఖాళీగా ఉన్నాయి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి గాని భద్రాచలం సీతారామచంద్రస్వామి చైర్మన్గాని అనేక దేవాలయాల కమిటీలు గాని మార్కెట్ కమిటీలు కానీ ఇంతవరకు భర్తీ కాలేదు కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావడం కోసం ఎవరైతే కృషి చేశారు పార్టీ కాంగ్రెస్ అసంతృప్తిని మద్దతుగా మలుచుకునేలా ప్రయత్నిస్తుందని చర్చ కూడా జరగడం గమనహరం.

ఈ నేపథ్యంలో ఖమ్మంలో ఈ నెల 19వ తేదీన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేస్తున్న ఆత్మీయ సమ్మేళనానికి మాజీ మంత్రి హరీష్ రావు రావడం జరుగుతుంది ప్రజలను అత్యధిక సంఖ్యలో తరలించేలా టిఆర్ఎస్ అమ్మ నియోజకవర్గ నాయకులు ప్రణాళికను రూపొందిస్తున్నారు ఏది ఏమైనా ఏది ఏమైనా మైనారిటీలలో మైనారిటీలకు ప్రాతినిధ్యం వహించే నాయకులు లేకపోవడం వారికి ప్రధాన లోటు కమ్మని నియోజకవర్గం లో 60 వేల ఓటింగ్ ఉన్న మైనారిటీలకు సరైన నాయకుడు లేకపోవడం వారికి నష్టం తీసుకొచ్చే అవకాశం ఉంది.

అధికార కాంగ్రెస్ పార్టీ కానీ ఇతర కమ్యూనిస్టు పార్టీలలో కూడా చెప్పుకోదగిన మైనారిటీ నాయకుడు అందరిని కలుపుకొని పోయే నాయకుడు లేకపోవడం వారి ఓటు బ్యాంకు ను ఒకే మాట ఒకే బాటగా తీసుకువెళ్లే నాయకుడు లేకపోవడం వలన వారి ప్రయోజనాలు నెరవేరే అవకాశం లేదు

# మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓకు అవమానం



**సిబ్బంది సమక్షంలో కంటతడి పెట్టిన ఎంపిడిఓ**

**పని పాట లేని మినిస్టీరీయల్ సిబ్బంది బ్లాక్ మెయిల్**

**వారం రోజుల వ్యవధిలో ఇద్దరు ఉద్యోగులు ఆత్మహత్య చేసుకుంటామని బెదిరింపులు**

**జిల్లా కలెక్టర్ సంఘటనపై విచారణ జరపండి ఉద్యోగుల విజ్ఞప్తి**

**తల్లాడ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

తల్లాడ మండల పరిషత్ కార్యాలయంలో పని పాట లేని కొందరు మినిస్ట్రీరియల్ సిబ్బంది ఎంపిడిఓ ఏ. శ్రీధర్‌రాజును కంట తడి పెట్టించిన సంఘటన చర్చనీయాంశంగా మారింది. కాసులకు కక్కుర్తికి అలవాటు పడ్డ వారు ప్రస్తుతం జరిగిన వార్డు సభ్యుల శిక్షణకు వచ్చే డబ్బులను కూడా మింగేందుకు ఎంపిడిఓ అడ్డు పడతారనే ఉద్దేశంతో వారి వ్యూహాత్మకంగా ఓ పంచాయితీ కార్యదర్శి ద్వారా మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయితీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది సమక్షంలో ఏకవచనంతో ఏకపక్షంగా ఏడిపించగా ఆయన బాధతో మండల పరిషత్ సిబ్బంది కూడా వారికే మద్దతు తెలుపుతారా అని వ్యాఖ్యానించగా ఎంపిడిఓకు మద్దతు తెలపక పోగా మా మినిస్ట్రీరియల్ సిబ్బందిని అనుమానిస్తారా, అవసరమైతే మేము సామూహికంగా సెలవు పెడతామని పని పాట లేకుండా తిరిగవ ఓ డిప్టేషన్ ఉద్యోగి కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో పింఛన్ల డబ్బులు కాజేసి, మూడు అగ్రిమెంట్లు కోల్పోయిన మరో ఉద్యోగి బెదిరించిన సంఘటన మండల పరిషత్ చరిత్రలో జరగడం ఇదే తొలిసారి. వారు అంతటితో ఆగకుండా ఒకరిద్దరు కాంగ్రెస్ నాయకులకు ఫోన్ చేసి ఈ ఎంపిడిఓ ఉంటే ఇబ్బందవుతోంది.. ఎమ్మెల్యేకు చెప్పి ట్రాన్స్‌ఫర్ చేయించండి అని, బ్రోకర్ పనుల స్తాయికి వచ్చారంటే వీరి పనితీరు ఏ విధంగా ఉందో అర్థమవుతోంది. మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఓ మహిళా ఉద్యోగి ఉండగా పెనుబల్లి మండలం, తాళ్ళ పెంట జిల్లా పరిషత్ పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌ను తల్లాడకు ఏడాదిన్నర క్రితం డిప్టేషన్‌గా వచ్చారు. ఆయనకు కార్యాలయంలో సీటు ఉండదు. సిబ్బంది ఎవరైనా అడ్డు తగిలితే సరెండర్ చేయిస్తానని బెదిరించే పరిస్థితి రావడం చూస్తే మండల పరిషత్ కార్యాలయంలో ఏమి జరుగుతోంది అర్థం కాని ప్రశ్నగా మిగిలింది. దాదాపు నెలకు లక్ష రూపాయల వరకు వేతనం తీసుకుంటూ రోజుకు వంద రూపాయల పని కూడా చేయడం లేదంటే ఎంపిడిఓ కూడా అతనిని ఎందుకు ప్రశ్నించడం లేదో అంతుపట్టని ప్రశ్నగా మిగిలింది. ఇంత జరుగుతున్నా పంచాయతీ రాజ్ అధికారులు ఎంత నిద్రావస్థలో ఉన్నారో అర్థమవుతోంది. ఇలాంటి వారిని పంచాయతీ రాజ్ మినిస్ట్రీడియల్ అసోసియేషన్ ప్రోత్సహిస్తే మిగిలిన సంఘాలు పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. మరో ఏడాది లోపు పదవీ విరమణ చేసే ఎంపిడిఓను అవమానపరిచిన మినిస్ట్రీరియల్ సిబ్బందికి ఉన్న సంఘం ఎంపిడిఓలకు సంఘం లేదా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఎన్నికల సమయంలో తల్లాడ పంచాయితీలో పనిచేసే సిబ్బందితో వెట్టిచారికి చేయించి వారికి ఎన్నికల డబ్బులు ఇవ్వకపోగా భోజనం కూడా పెట్టకుండా వెళ్ళగొట్టిన సంఘటన మర్చిపోకముందే వార్డు సభ్యుల శిక్షణకు వచ్చే డబ్బులతో పాటు త్వరలో జరిగే ఎంపిటిసి ఎన్నికల్లో కూడా డబ్బు సంపాదనే ధ్యేయంగా పెట్టుకుని ఎంపిడిఓను ఎలాగైనా భయంతో బెదిరిస్తే ఆయన బదిలీ చేయించుకుంటారని వ్యూహంలో భాగంగా ఇటీవల్లే కల్లూరు ఎంపిఓ ఇంఛార్జిగా విధులు నిర్వహిస్తున్న అధికారి కూడా ఇందులో భాగస్వామ్యం ఉన్నట్లు సిబ్బంది గుసగుసలాడుకుంటున్నారు.

**వారం రోజుల వ్యవధిలో ఇద్దరు ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటాం...**

వారం రోజుల వ్యవధిలో ఇద్దరు పంచాయితీ రాజ్ ఉద్యోగులు మానసిక వేధింపులతో పాటు తోటి ఉద్యోగుల ముందు అవహేళన చేయడంతో పాటు అవసరమైతే మినిస్ట్రీరియల్ సిబ్బంది మీకు మద్దతు తెలపం అని చేసిన వ్యాఖ్యలపై మేము ఆత్మహత్య చేసుకుంటామని ఇద్దరు ఉద్యోగులు వ్యాఖ్యానించిన సంఘటన భవిష్యత్తులో ఎటు దారి తీస్తుందో నని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓ ఉద్యోగి అయితే నేరుగా రైలు క్రింద పడి ఆత్మహత్య చేసుకుంటానని వ్యాఖ్యానించిన సంఘటన సహచర ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తపరుస్తోంది. తల్లాడ మండల పరిషత్‌లో ఇలాంటి సంఘటనలు తల్లాడ మండల వ్యవస్థ అమలయ్యాక ఇదే తొలిసారి. జిల్లా కలెక్టర్ తల్లాడ మండల పరిషత్‌లో జరుగుతున్న సంఘటనపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మరిన్ని పునరావృతం అవుతాయని మండల పరిషత్ ఉద్యోగులు, పంచాయితీ కార్యదర్శులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రోడ్డు భద్రతే ప్రాణ రక్ష





**ఎరైవ్ ఎలైవ్ కార్యక్రమంలో ఐజి చంద్రశేఖర్‌రెడ్డి**

**ఉచిత కంటి పరీక్షలు, హెల్మెట్ల పంపిణీ**

**పాల్గొన్న కలెక్టర్ అంకిత్,ఎస్పీ రోహిత్**

**దమ్మపేట రూరల్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత ప్రాణ రక్షా అని ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా దమ్మపేట వినాయక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఎరైవ్ ఎలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ చిన్నచిన్న నిరక్ష్యాల్ల వల్లనే పెద్ద ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కచ్చితంగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2025లో 248 ప్రమాదాలు జరిగాయన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షి త ప్రయాణాన్ని కల్పించాలన్నదే ఎరైవ్ ఎలైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ ప్రోగ్రాం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. అందులో భాగంగానే దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వాహనదారులకు ఉచిత కంటి పరీక్షలు శిబిరాలు నిర్వహించినట్టు తెలిపారు. అవసరమైన వారికి మందులను అందించారు. మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 9 గంటల లోపు ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వాహనదారులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతోపాటు ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ఎప్పుడు ఎలా సంభవిస్తాయో ఊహించలేము కాబట్టి నివారణ చర్యలు అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ప్రమాదాల వల్ల వారి కుటుంబాలకు తీరని నష్టం వాటిల్లుతుందన్నారు. బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.వాహనదారులు వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపడం,లేదా డ్రగ్స్ తీసుకొని,మొబైల్ మాట్లాడుతూ, వాహనాలు నడపడం ద్వారా ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాలు నడిపే డ్రైవర్లు సుదూర ప్రయాణం చేసే లారీ, బస్సు డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన చూపు లేకపోతే ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ సైడ్ బోర్డులు, సరిగ్గా కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతాయన్నారు. సిగ్నల్స్ పాటించడం, రాంగ్ రూట్ లో వెళ్లకపోవడం, సంకేతాలను అర్థం చేసుకొని పాటించటం చాలా ముఖ్యమన్నారు. నియమిత వేగ పరిమితిలోనే వాహనాన్ని నడపాలని వేగం ప్రాణ సంకటమని గుర్తు చేసుకోవాలన్నారు. ద్విచక్ర వాహనదారులు ఇద్దరు మాత్రమే ప్రయాణించాలన్నారు. యువత అతివేగంగా వాహనాలు నడిపి ప్రాణాలు పోగొట్టుకోవద్దన్నారు. మీ తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, వారిని దృష్టిలో ఉంచుకొని యువత మెలగాలని సూచించారు. ప్రమాదం జరగటం ద్వారా కుటుంబం చిన్నాభిన్నం మవుతుందని తెలిపారు. అనంతరం మండల పరిధిలోని గిరిజన గ్రామం పూసుకుంట గ్రామ యువతకు డ్రైవింగ్ లైసెన్సులను, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. అందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వాసం రాణి, సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, తాహసిల్దార్ రామ్ నరేష్, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, అశ్వరావుపేట సీఐ నాగరాజు, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, మండల అధికారులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ ధారా మల్లికార్జునరావు, కొయ్యల అచ్యుతరావు, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహనతోనే భద్రత. ఎస్సై సూరజ్...

*కొణిజర్ల ఏప్రిల్ 17ప్రభాత వార్త :*

ప్రజా ప్రాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల పరిధిలోని సీంగరాయపాలెం గ్రామంలో "అరైవ్ఆలైవ్ "అనే కార్యక్రమం పై శుక్రవారం స్థానిక పాత పంచాయతీ భవనం వద్ద సర్పంచ్ వేము నాగరాజు అద్యక్షతన జరిగిన సభలో ఎస్సై జి సూరజ్ హాజరై మాట్లాడుతూ రోడ్డు భద్రతా



నియమాలపై అవగాహనతోనే ప్రాణాలకు భద్రత అని,ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని,మద్యం తాగి వాహనం నడిపితే జరిగే ప్రమాదం ద్వారా కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో క్షతగాత్రులను కాపాడేందుకు సీపిఆర్ చేయాలని, వాహనాలున్న ప్రతి యాజమాని తప్పనిసరిగా అన్ని పత్రాలు ఉండేలా చూసుకోవాలి. ప్రధానంగా ఇన్సురెన్స్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు.గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటుకు స్వచ్ఛందంగా అందించేందుకు ముందుకు రావాలని సీసీ కెమెరాలు ఉండటం వల్ల గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్త పడతారన్నారు...ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ సురభి పెద్ద రామకృష్ణ వార్డు సభ్యులు మట్టా వెంకటేశ్వరరావు గ్రామస్తులు ఏలూరి శ్రీనివాస్ రావు మిద్దె రామారావు మట్టా బాబు పామర్తి నాగయ్య సురభి బజార్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు బ్లూకోట్ కానిస్టేబుల్ రామూర్తి చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్ నాగరాజు...రాష్ట్ర ప్రభుత్వం అదేశాల మేరకు గ్రామ సెంటర్ లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ వేము నాగరాజు ఉప సర్పంచ్ సురభి పెద్ద రామకృష్ణ తో కలిసి ప్రారంభించారు.

## జేఏసీ ఆధ్వర్యంలో కామేపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన

**తాసిల్దార్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్ కు మెమోరండం అందజేత**

*కామేపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*

పెండింగ్ సమస్యలను సత్వరమే పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కామేపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరిం చి ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్లు నిరసన కార్యక్రమం నిర్వహించారు.సిపిఎ స్ ను రద్దు చేయాలని, పి ఆర్ సి అమ లు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాల ని, పెండింగ్ డిఏ లు చెల్లించాలని,ఖాళీ గా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డి మాండ్ చేస్తూ పెద్దపెటున నినాదాలు చేస్తూ చారిత్రాత్మక నిరసన వ్యక్తం చేశారు.రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు వారు నిరస న వ్యక్తం చేసి డిమాండ్లతో కూడిన మె మోరాండంను తాసిల్దార్ సిహెచ్.సుధాక ర్,ఎంపీడీవో జీ.రవీందర్ కు అందజేశా రు.ఈ కార్యక్రమంలో జేఏసీ నేతలు ఎండి ఫజల్, పి.రాములు, లింగ నాయక్,మా లోత్ రామారావు, బావ్ సింగ్, తోటమల్ల పవన్, వెంకన్న, జక్కుల వెంకటేశ్వర్లు,గు డిపూడి శ్రీనివాసరావు,నల్లమోతు శ్రీనివా సరావు, జక్కుల వెంకటేశ్వర్లు, లకావత్ బాలాజీ, మైలవరపు సాంబశివరావు, ఏ. శైల,సుజాత, శ్రీ వాణి, రత్న కిరణ్, సీతా రాం,పంచాయతీ కార్యదర్శులు,జీపీవో లు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణాపై ముదిగొండ పోలీసుల దాడి

**డిరెండు లారీలు స్వాధీనం -**

**ఆరుగురిపై కేసు నమోదు,**

**అంతర్రాష్ట్ర సరిహద్దుల నుండి అక్రమ రవాణాలకు పాల్పడితే పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తాం సిఐ మురళి**

*ముదిగొండ ప్రభాతవార్త, ఏప్రిల్17:*

ఆంధ్ర ప్రాంతం నుంచి ఖమ్మం జిల్లాలోకి అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నదనే సమాచారం మేరకు ముదిగొండ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలో ముదిగొండ పోలీస్ స్టేషన్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఓ. మురళీ ఆదేశాల మేరకు సహాయ ఉపనిరీక్షకుడు ఎస్.



శ్రీనివాసరావు మరియు సిబ్బంది కలిసి వల్లభి వ్యవసాయ మార్కెట్ తనిఖీ కేంద్రం వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సమయంలో ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా రెండు లారీలలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అనుమతులు లేకుండా మోసపూరితంగా ఇసుక రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే విధంగా వ్యవహరించినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా రెండు ఇసుక లోడ్ లారీలను స్వాధీనం చేసుకొని, ఇద్దరు వాహనదారులను అదుపులోకి తీసుకున్నారు. లారీ యజమానులు షేక్ జనిమియా, పటాన్ యాకూబ్ పాషా, ఆంధ్ర నుంచి ఇసుక సరఫరా చేస్తున్న నిర్వాహకుడు మీరా, ఖమ్మానికి చెందిన భాను సహా మొత్తం ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు.నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే నిర్బంధ నిరోధక చట్టం కింద కూడా కేసులు నమోదు చేస్తామని పోలీస్ ఇన్స్పెక్టర్ ఓ. మురళీ హెచ్చరించారు.

## రేషన్ బియ్యం దందా సాగిస్తున్న ఆత్మకూరి జగదీష్ పై పీడీ యాక్ట్ అమలు: పోలీస్ కమిషనర్

*ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.*

రేషన్ బియ్యాన్ని దారి మళ్లించి దుర్వినియోగానికి పాల్పడుతున్న ఆత్మకూరి జగదీష్ పై పీడీ యాక్ట్ అమలు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పేదలకు ఉచితంగా అందాల్సిన బియ్యాన్ని తక్కువ



ధరకు కొనుగోలు చేసి, బయట రాష్ట్రాలక తరలిస్తుండటంతో ఖమ్మం జిల్లాలో 13 కేసులు, సూర్యాపేట, వరంగల్ జిల్లాలో రెండు కేసుల్లో ప్రధాన నిందుతు డుగా వున్న ఖమ్మం నగరానికి చెందిన ఆత్మకూరి జగదీష్ పై శుక్రవారం పీడీ యాక్ట్ అమలు చేసి హైదరాబాద్ చంచలగూడ సెంట్రల్ జైలు తరలించడం జరిగిందన్నారు.దీర్ఘకాలికంగా బియ్యాన్ని బ్లాక్ మార్కెటింగ్ చేస్తూ, తరచూ పట్టుబడటంతో పీడీ యాక్ట్ను నమోదు చేసినట్లు తెలిపారు. పేదల కడుపు కొట్టే రేషన్ బియ్యం మాఫియాపై కఠిన చర్యలు తప్పవని అన్నారు.

## నేడు కొండాయిగూడెం సొసైటీ కార్యాల యంలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

*కామేపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొండాయిగూడెం సొసైటీ కార్యాలయం ఆవరణలో మొక్కజొ న్నల కొనుగోలు కేంద్రాన్ని ఇల్లందు ఎమ్మె ల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రి కల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గో పాల్ రెడ్డి శనివారం ఉదయం 10 గంట లకు ప్రారంభిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి శుక్ర వారం తెలిపారు.మండల కాంగ్రెస్ నాయ కులు,గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచు లు, ఉపసర్పంచులు,పాలకవర్గ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, యువ జన కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయ కులు,కార్యకర్తలు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.




## గొర్రెల దొంగకు దేహశుద్ధి చేసిన గ్రామస్తులు

*నేలకొండపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*

నాచేపల్లి గ్రామంలో గొర్రెల దొంగను గ్రామస్తులు పట్టుకుని దేహశుద్ధి చేశారు. వివరాలు ఈ విధంగా



ఉన్నాయి. నాచేపల్లి గ్రామ శివారులో ఉన్న గొర్రెలను ఎత్తుకెళ్లేందుకు నలుగురు దొంగలు గురువారం రాత్రి యత్నిం చారు. దొంగల అలికిడికి గొర్రెల కాపారులకు మెలకువ వచ్చి చూసి కేకలు వేశారు. దీంతో గ్రామస్తులు అక్కడకు చేరుకుని దొంగలను వెంబడించారు. అందులో ఒకరు పట్టుబడగా మిగిలిన వారు పరారయ్యారు. దొరికిన దొంగను గ్రామస్తులు బంధించి దేహశుద్ధి చేసి శుక్రవారం నేలకొండపల్లి పోలీసులకు అప్పగించారు. స్థానిక పోలీసులు విచారణ జరుపుకున్నారు.

## కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా

**ఒకరు మృతి పదిమందికి గాయాలు**

**తెలంగాణ ఆంధ్ర సరిహద్దులో ఘటన**

**కూలీలంతా మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి వాసులు**

**డిప్యూటీ సీఎం ఆరా**

*మధిర ఏప్రిల్ 17 ప్రభాతవార్త*

వ్యవసాయ పనులకు కూలీలను తీసుకుని వెళ్తున్న ట్రాక్టర్ ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి పల్టీ కొట్టిన సంఘటన శుక్రవారం ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో చోటుచేసుకుంది. మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామానికి చెందిన 20 మంది మహిళలు సరిహద్దు ప్రాంతంలో ఉన్న పొలాల్లో పనిచేసేందుకు ట్రాక్టర్లో వెళ్తున్నారు ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలోని తాళ్లూరు నుండి శివాపురం వెళ్లే రహదారిపై ఎదురుగా వేగంగా వస్తున్న ఆటో ను తప్పించే క్రమంలో ట్రాక్టర్ రోడ్డు మార్జిన్ దిగడంతో అదుపుతప్పి ట్రక్కు ఫల్టీ కొట్టింది. దీంతో ట్రాక్టర్లు ప్రయాణిస్తున్న మహిళలు ట్రక్కు కింద ఇరుక్కున్నారు. మడుపల్లి గ్రామానికి చెందిన వేల్పుల అన్నపూర్ణ (35) అనే మహిళ సంఘటన స్థలంలోనే మృతిచెందగా మరో 10 మంది మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలం ఆంధ్ర సరిహద్దు పరిధిలో ఉన్నప్పటికీ మధిర పట్టణ సీఐ దోమల రమేష్ ఎస్సై కిషోర్ కుమార్ నవిత సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ట్రాక్టర్ కింద ఉన్న మహిళలను రక్షి ంచే చర్యలు చేపట్టారు. అనంతరం క్షతగాత్రులను అంబులెన్సులు ఇతర వాహనాల ద్వారా మధిర ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై వత్సవాయి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద ఘటనపై విచారణ చేపట్టారు. ప్రమాదంలో మరో మహిళ కు తీవ్ర గాయాలు అయి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. డిప్యూటీ సీఎం ఆరా: ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటన విషయాన్ని తెలుసుకున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఆయన ఆదేశాలతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు రెవెన్యూ యంత్రాంగం బాధితులకు అవసరమైన సహాయక చర్యలతో పాటు వైద్య సేవలను అందించేందుకు చర్యలు చేపట్టారు.



# కార్మిక సంఘాల నిరసనలకు స్పందించిన లేబర్ డిపార్ట్మెంట్

**సారపాక, ప్రభాతవార్త:** కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరహార దీక్ష 23 వ రోజు కాంట్రాక్ట్ కార్మికుల పక్షాన మద్దతుగా శుక్రవారం దీక్ష లో మర్రి వెంకట్ రెడ్డి,చుక్కపల్లి బాలాజీ ,మేకల సందీప్ ,జంగిలి శ్రీను పాల్గొన్నారు. వారికి ఐటీసీ ఐఎన్టీయూసీ నాయకులు రెబ్బలపల్లి హరికృష్ణ , జేఏసీ కో కన్వీనర్ ఆకిని సర్వేశ్వర రావు, ఆకిని చంద్రరావు,సూరిశెట్టి జగదీష్, బాదం సంతోష్ రెడ్డి పూల మాల వేసి దీక్షను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ కో కన్వీనర్ సానికొమ్ము రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం కోసం జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వరంగల్ వారికి పలుమార్లు వినతి పత్రం ఇవ్వగా వారు స్పందించి యాజమాన్యంకి 7 రోజులలో వివరణ ఇవ్వాలని ఆదేశించారని తెలియచేశారు




.కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ భవిష్యత్తులో మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**- టీజీఈ జేఏసీ వినతి**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ఎంప్లాయీస్, టీచర్స్ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) పిలుపు మేరకు శుక్రవారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కేఆర్ కే ప్రసాద్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగుల పలు సమస్యలు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు చేయడం, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లులను క్లియర్ చేయడం, ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, 2004 సెప్టెంబర్ 1కు ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలని కోరారు.



పెండింగ్ డీఏ బకాయిలు విడుదల చేయడంతో పాటు, 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సాధారణ బదిలీలు చేపట్టాలని సూచించారు. ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు త్వరగా పూర్తి చేయాలి

**- లబ్దిదారులతో సమీక్షలో ఎంపీడీఓ జమలారెడ్డి**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి



చేయాలని ఎంపీడీవో జమలారెడ్డి అన్నారు. బూర్గంపాడు మండల పరిధిలోని సోంపల్లి గ్రామపంచాయతీ ని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పైలెట్ ప్రాజెక్టుగా ప్రకటించి 106 ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయించారు. ఇటీవల శాసనసభ్యులు సమీక్ష సమావేశంలో త్వరితగతిన సోంపల్లి పైలెట్ ప్రాజెక్టు గా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేయించాలని ఆదేశించడంతో శుక్రవారం సోంపల్లి గ్రామ పంచాయితీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సోంపల్లి ప్రాథమికోన్నత పాఠశాల నందు ఎంపీడీవో జమలారెడ్డి సమీక్ష నిర్వహించారు. గ్రామంలోని లబ్దిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వివిధ



దశల్లో నిలిచిపోయిన ఇళ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణంలో ఆలస్యం జరగకుండా అధికారులకు లబ్దిదారులు సహకరి స్తూ సమన్వయంతో సకాలంలో ఇళ్ళు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లబ్దిదారులు తమ సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లగా, వాటిని త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ పంచాయితీ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పరిశీలించారు.అనంతరం గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీ, చలివేంద్రాన్ని స్వయంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతి, మౌలిక వసతులపై వివరాలు తెలుసుకున్నారు. అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సోంపల్లి సర్పంచ్ తాటి లక్ష్మీ, ఉప సర్పంచ్ పండగ సౌజన్య, హౌసింగ్ ఏఈ ఉదయ్ కిరణ్, పంచాయితీ కార్యదర్శి వెంకటేష్, వార్డు సభ్యులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు పాల్గొన్నారు.

## పలు అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించిన పోషన్ పక్వాడ కార్యక్రమాలు






**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజులు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా దుమ్ముగూడెం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండలంలోని పలు అంగన్వాడి కేంద్రాల వద్ద పోషణ్ పక్వాడ కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించారు మండల పరిధిలోని దుమ్ముగూడెం 2 కాశీనగరం పర్ణశాల తదితర అంగన్వాడీ కేంద్రాల్లో పోషన్ పక్వాడ కార్యక్రమాలపై గర్భిణీ బాలింతలు కు అవగాహన కల్పించారు అంగన్వాడీ కేంద్రాల్లో పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందిస్తున్నట్లు సిబ్బంది తెలిపారు దుమ్ముగూడెం 2 అంగనవాడి కేంద్రంలో ఆరు నెలల నిండిన శివాని అనే పాపకు అన్నప్రసాన కార్యక్రమాన్ని నిర్వహించారు జింక్ ఫుడ్ వద్దు పోషక ఆహారం ముద్దు అనే నినాదాలు చేశారు ఈ కార్యక్రమాల్లో పలువురు గ్రామపంచాయతీ సర్పంచులు అంగన్వాడి టీచర్లు తల్లులు తదితరులు పాల్గొన్నారు.




## గిరిజన పాఠశాలల ప్రగతి తెలియజేయాలి

- హెచ్ఎంలు, ప్రిన్సిపాల్ లు, ఉపాధ్యాయులు బాధ్యత వహించాలి

- ఐటిడిఏ పిఓ బి. రాహుల్



**భద్రాచలం ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, వసతి గృహాలలో హెచ్ఎంలు వార్డెన్లు ప్రిన్సిపాల్ లు ఉపాధ్యాయులు అందరూ కలిసి రాబోయే విద్యా సంవత్సరానికి తప్పనిసరిగా ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలకు అందిస్తున్న వసతి సౌకర్యాల గురించి పిల్లల తల్లిదండ్రులకు గ్రామ ప్రజలకు తెలియజేసి అనుకున్న దానికంటే ఎక్కువ శాతం విద్యార్థులు మన పాఠశాలల్లో చేరే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అశ్రద్ధ చేసే ఉపాధ్యాయులపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం సాయంత్రం ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, వసతి గృహాలు, పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ హెచ్ఎం, వార్డెన్, ప్రిన్సిపాల్ లతో చేపట్టవలసిన కార్యాచరణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటితో ప్రైమరీ పాఠశాలల్లో పరీక్షలు అయిపోతున్నందున పేపర్లు దిద్దేసి ప్రోగ్రెస్ రిపోర్ట్ లు తయారుచేసి పిల్లల యొక్క పేరెంట్స్ మీటింగ్ పెట్టి పాఠశాలకు సమకూరుస్తున్న వివిధ రకాల వసతి సౌకర్యాల గురించి తెలియజేయాలని, అలాగే పిల్లల యొక్క తల్లిదండ్రులకు ప్రత్యేకంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయాలని అన్నారు. పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించి ఇండ్లకు పంపించేటప్పుడు సరియైన జాగ్రత్తలు తెలియజేయాలని, వేసవి సెలవులకు వెళ్లిన పిల్లలు ఇష్టానుసారంగా తిరగకుండా చూసే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. 20వ తారీకు నాడు ప్రతి పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల యొక్క స్కాలర్షిప్ సంబంధించిన అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న స్కాలర్షిప్ ల గురించి తెలియజేయాలని అలాగే గురుకులాలు ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాలలో మైనర్, మేజర్ రిపేర్ కు సంబంధించిన ఏమైనా పనులు ఉంటే ఎస్టిమేట్ తయారు చేసి తనకు పంపించాలని, మైనర్ రిపేర్ చేయమైనా ఉంటే ట్రైబల్ వెల్ఫేర్ తెలియజేసి చేయించుకోవాలని అన్నారు. ప్రైవేట్ బిల్డింగ్స్ ఏమైనా ఉంటే సంబంధిత ఓనర్ తో కోఆర్డినేషన్ చేసుకొని మైనర్ రిపేర్ చేయించాలని అన్నారు. అలాగే పాఠశాలల్లో ఫ్యాన్లు ట్యూబ్లైట్లు ఎక్కడ అవసరం పడతాయో దానికి సంబంధించిన వివరాలు అందిస్తే తప్పనిసరిగా సమకూరుస్తానని అన్నారు. అదేవిధంగా బడిబాట కార్యక్రమంలో మీ పాఠశాలల స్పెషలాఫీసర్లతోపాటు హెచ్ఎం వార్డెన్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు మీ దగ్గర ఉన్న గ్రామాలలో పిల్లలతో కలిసి లోకల్ పబ్లిక్ ను కూడా కోఆర్డినేషన్ చేసుకొని గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలలో విద్యార్థిని విద్యార్థులకు సమకూరుస్తున్న కాస్మోటిక్ మొదలుకొని యూనిఫాం, మెనూ, క్రీడాకారులకు అందిస్తున్న సౌకర్యాల గురించి తెలియజేయాలని అన్నారు. ప్రతి కార్యక్రమాన్ని ఫోటో షూట్ చేసి తప్పనిసరిగా తనకు పంపించాలని అన్నారు. అలాగే ఈ సంవత్సరం క్రీడలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నందున ఈ సమ్మర్ క్యాంపులో ప్రతి పాఠశాల నుండి నిష్ణాతులైన విద్యార్థినీ విద్యార్థులను సిద్ధం చేయాలని, 60 మంది బాలికలు, 60 మంది బాలురకు సమ్మర్ క్యాంప్ క్రీడలతోపాటు పిల్లలకు వారికి ఇష్టమైన ఆర్ట్, క్రాఫ్ట్ మ్యూజిక్ లో శిక్షణ అందిస్తామని అందుకు విద్యార్థులను సిద్ధం చేయాలని అన్నారు. రాబోయే విద్యా సంవత్సరం అన్ని పాఠశాలలకు గ్రీన్ చాట్ బోర్డ్ మరియు డ్యూయల్ చేసి బల్లలు బెంచీలు తప్పనిసరిగా అందిస్తానని, ఎస్ ఓ ఈ ఖమ్మం, సి ఓ ఈ భద్రాచలం కళాశాలలకు కంప్యూటర్లు తప్పనిసరిగా ఇప్పించడానికి ప్రయత్నిస్తానని అన్నారు. ఆశ్రమం పాఠశాలల హెచ్ఎం, వార్డెన్ లు, ఉపాధ్యాయులు అందరూ అందుబాటులో ఉండాలని, అనధికారికంగా ఎవరు సెలవులు పెట్టి వెళ్ళకూడదని, సంబంధిత అధికారుల అనుమతి లేకుండా వెళ్లిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# అనంతారంలో కిడ్నీ జబ్బులతో పరేషాన్..!?

- రెండేళ్లుగా వరుసగా మరణాలు, ఆసుపత్రుల్లో చికిత్స
- అసలు కారణాన్ని తేల్చలేకపోయిన యంత్రాంగం
- కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో మళ్లీ అధికారుల హడావిడి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 17:** మండల పరిధిలోని



అనంతారం గ్రామ ప్రజలను గత కొన్నేళ్లుగా కిడ్నీ సంబంధిత వ్యాధులు పీడిస్తున్నాయి. అంతేకాదు నెలల తరబడి ఆసుపత్రుల్లో వైద్యం తీసుకుంటూ, మంచాన పడుతున్నారు. వైద్యం కోసం కొత్తగూడెం, ఖమ్మం, హైదరాబాద్ వంటి పట్టణ ప్రాంతాల్లోని కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్యం సైతం పొందినవారు ఉన్నారు. వీరంతా వైద్య పరీక్షలు, వైద్యం కోసం లక్షల రూపాయల ఖర్చు పెట్టారు. అయినా ఆరోగ్యపరంగా, ఆర్థికంగా, అన్ని విధాలుగా నష్టమే గాని ఉపయోగం లేకుండా పోతోంది. చివరకు కిడ్నీ వ్యాధులు వారి ప్రాణాలను కూడా తీస్తున్నాయి. ఈ నేపథ్యంలో గత రెండు, మూడేళ్లుగా గ్రామంలో కిడ్నీ వ్యాధులతో నరకయాతన పడి పలువురు మరణించిన సంఘటనలు ఉన్నాయి. కిడ్నీ సంబంధిత వ్యాధులు ప్రబలుతుండంతో గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఒకరి వెంట మరొకరికి ఈ వ్యాధులు ఉన్నట్లు వైద్య పరీక్షల్లో తేలటం, వీరి సంఖ్య పెరగడంతో మొదట్లో గ్రామ ప్రజలు భయపడిన సందర్భాలు లేకపోలేదు. ఇటువంటి వ్యాధులతో మనుషులు మంచానపడి చనిపోయిన సమయంలో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంటుంది. కిడ్నీ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతున్న విషయం యంత్రాంగం దృష్టికి వెళ్ళటంతో గత రెండేళ్లుగా వైద్య ఆరోగ్య శాఖ, రక్షిత నీటి సరఫరా శాఖ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు అప్రమత్తమయ్యారు. గ్రామ ప్రజలకు తాగునీటి అవసరాలను తీరుస్తున్న నీటి పథకాలను సైతం పరిశీలన చేశారు. నీటి నమూనాలను సేకరించి ఆయా శాఖల వద్ద ఉన్న ప్రత్యేక ప్రయోగశాల్లో నీటి పరీక్షలు కూడా నిర్వహించారు. వైద్యారోగ్య శాఖ గ్రామంలో శిబిరాలు ఏర్పాటు చేయడం, రక్తనమూనాలను సేకరించడం వంటి చర్యలు కూడా తీసుకుంది. కానీ గ్రామంలో ప్రజలు కిడ్నీ వ్యాధుల బారిన పడుతుండటానికి అసలు కారణమేంటనేది ఇప్పటివరకు అధికారులు తేల్చలేకపోయారు. గ్రామంలో మొత్తం 724 మంది జనాభా ఉండగా, వీరికి



చేతిపంపులతోపాటు మిషన్ భగీరథ రక్షి త నీటి పథకం ద్వారా తాగునీరు సరఫరా జరుగుతోంది. వైద్య ఆరోగ్యశాఖ మాత్రం గ్రామంలో కిడ్నీ వ్యాధి ప్రబలటానికి మరో కారణం చెబుతూ వస్తుంది. గ్రామస్తులు సీజనల్ వ్యాధుల బారిన పడిన సమయంలో వైద్యం కోసం స్థానికంగా ఉండే గ్రామీణ వైద్యులను ఆశ్రయిస్తుంటారని, అవగాహన లేని కొందరు వైద్యులు ఇష్టారాజ్యంగా అధిక మోతాదు కలిగిన యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్ ఇస్తుంటారని వైద్యశాఖ పదే పదే వెల్లడి చేస్తోంది. ఇదే సమయంలో గ్రామ సందర్శన కోసం వచ్చిన అడిషనల్ డీఎంహెచ్ఓ, సంబంధిత జిల్లా అధికారుల సైతం గ్రామాన్ని సందర్శించిన అనంతరం మండలంలోని ప్రైవేటు ఆసుపత్రులను కూడా తనిఖీలు చేస్తున్నారు. ఇన్నేళ్లుగా వైద్యశాఖ గ్రామ సందర్శనలు, ప్రైవేట్ ఆసుపత్రులకు తనిఖీలు చేయడంతోనే సరిపెట్టుకొని, తగు చర్యలు తీసుకోవడంలో మాత్రం విఫలమవుతుందనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. గ్రామంలో ఇటీవల జరిగిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక గ్రామసభలో గ్రామస్తులు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దృష్టికి సైతం గ్రామంలో కిడ్నీ వ్యాధుల సమస్యను తీసుకొచ్చారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో ఫోన్లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ తర్వాత మరుసటి రోజు అడిషనల్ డిఎంహెచ్ఓ బృందం గ్రామాన్ని పర్యటించి వెళ్ళిపోయింది. ఇదిలా ఉండగా గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమీక్షా సమావేశానికి జిల్లా కలెక్టర్ అంకిత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ కొర్సా రమేష్ గ్రామంలో ప్రధాన సమస్యగా మారిన కిడ్నీ వ్యాధుల గురించి కలెక్టర్ దృష్టికి నేరుగా తీసుకెళ్లారు. సంబంధిత శాఖలకు చెందిన అధికారులు ఎప్పటిలాగే మళ్లీ కలెక్టర్ కు సమాధానమిచ్చారు. కానీ జిల్లా కలెక్టర్ మాత్రం గ్రామ ప్రజలు కిడ్నీ వ్యాధుల బారిన పడడానికి అసలు కారణాన్ని గుర్తించడానికి చర్యలు తీసుకోవాలని ఆయా శాఖలను ఆదేశించారు. ఇందులో భాగంగా శుక్రవారం ఆర్ డబ్ల్యూఎస్ డివిజనల్ ఇంజనీర్ శివయ్య ఆధ్వర్యంలో గ్రామంలో సరఫరా జరుగుతున్న రక్షిత నీటి నమూనాలను సేకరించారు. ప్రత్యేక ల్యాబ్ ల్లో నీటి నమూనాలను పరీక్షించిన తర్వాత రెండు రోజుల్లో రిపోర్ట్ వస్తుందని వారు తెలిపారు. ఆయన వెంట గ్రామ పంచాయతీ సర్పంచ్ కొర్సా రమేష్, ఎంపీఓ తులసీరామ్, ఆర్డ డబ్ల్యూఎస్ ఏఈ యాస్మిన్, పంచాయతీ కార్యదర్శి శైలజ, లేబోరేటరీ టెక్నీషియన్స్, సిబ్బంది ఉన్నారు.

# కదం తొక్కిన ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లు....

- ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలి....

చింతకాని ఏప్రిల్ 17 ప్రభాతవార్త :



పిఆర్సి, పెండింగ్ డిఏలు, పెండింగ్ బిల్లులు, విడుదల చేసి ి ్లు ను రద్దు చేయాలని ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు శుక్రవారం కదం తొక్కాయి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో విరామ సమయంలో శుక్రవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు పెన్షనర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవడంతోపాటు భోజన విరామ సమయంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు... తాసిల్దార్ జంగం బాబ్జి ప్రసాదు కు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రజా ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు అనేక హామీలను ఇచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏళ్ళు గడుస్తున్న ప్రభుత్వం హామీల అమలులో నిరక్ష ్యల్ల వహిస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు జూన్ రెండులోగా నూతన పిఆర్సి ని ఏర్పాటు చేయాలని సిపిఎస్ ను రద్దు చేయాలని పెండింగ్ డిఏ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని హెల్త్ కార్డులను ఉపయోగపడే విధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తోటకూరి శ్రీనివాసరావు ,జిడిఎస్ వి రమణ ,ప్రభాకర్ రెడ్డి ,సుదర్శనం ,హనుమంతరావు మల్లంపాటి వెంకటేశ్వర్లు ఆర్ఐలు జగదీష్ ఏకవీర సూపరిడెంట్ జానిమియా ఎడిసి వేణు రాయల శ్రీనివాసరావు సుధాకర్ జిపిఓ సిబ్బంది వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం నాయకులుఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# మొక్కజొన్న మార్కెట్‌గా మారిన ఆర్టీసీ బస్టాండ్..

- పట్టించుకోని పాలకవర్గం..
- చోద్యం చూస్తున్న అధికారులు..

**చంద్రుగొండ ప్రభాతవార్త:** చంద్రుగొండ మండల కేంద్రంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ను మొక్కజొన్న వ్యాపారులు బస్టాండ్ కాస్త మార్కెట్ గా మార్చి యదేచ్ఛగా తమ వ్యాపార లావాదేవిలు మూడు పువ్వులు ఆరుకాయలుగా చేసుకుంటున్నారు ...మండల ప్రజల సౌకర్యార్థాన్ని దృష్టిలో పెట్టుకొని కోట్లు విలువచేసే భూమిని ఆర్టీసీ అధికారులకు దానంగా అప్పగిస్తే... స్థల దాతలు అవమానపడేలా ఆర్టీసీ అధికారులు అలసత్వంని ఆసరా చేసుకుని గత కొన్ని సంవత్సరాలుగా మండలంలో గుట్టుగా సాగిన అనాధికారికంగా జరిగిన ఆడ మగ. మొక్కజొన్న వ్యాపారంఇప్పుడు ఏకంగా ప్రభుత్వ ఆర్టీసీ బస్టాండ్ ని అడ్డాగా మార్చుకొని వ్యాపారం చేస్తున్న ఘటనతో ..ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల ప్రజా ప్రణాళికలో అధికారులు ఊదరగొడుతున్న మాటలు అన్నీ ఉత్తి మాటలే అనేవి చెప్పనక్కర్లేదు అనుకుంటా వివరాల్లోనికి వెళితే..

చంద్రుగొండ మండల కేంద్రంలోని ఉన్న ఆర్టీసీ బస్టాండ్ కి స్థలంని అదే గ్రామానికి చెందిన కాపుగంటి రంగయ్య అనే పెద్దాయన గ్రామం కోసం తనకున్న భూమిలో కోట్లు విలువచేసే భూమిని ఆర్టీసీకి దానంగా ఇచ్చారు దీంతో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం చేపట్టి కొన్ని సంవత్సరాలుగా ఓ వెలుగు వెలిగిన బస్టాండ్ రాను రాను మూత పడింది దీంతో గత కొన్ని నెలల క్రితం బస్టాండ్ వినియోగంలోనికి తీసుక రాకపోతే స్థల దాతలు స్వాధీనం చేసుకుంటామని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేయగా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్టాండ్లో బస్సులు ఆపేలా చర్యలు తీసుకొని వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో పంచాయతీ పాలకవర్గం ఆర్టీసీ ఆవరణంలో మరుగుదొడ్లను ఏర్పాటు చేసినారు. అదేవిధంగా 99 రోజుల ప్రజా ప్రణాళికలు భాగంగా పంచాయతీ నిధులతో ఆర్టిసి ప్రాంగణం మొత్తం డోజర్లతో సదును చేయించిమరుగుదొడ్లను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంచారు ఈ క్రమంలో మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఆడ మగ అనే మొక్కజొన్న అమాయక రైతులతో సాగు చేయించి పంట చేతికొచ్చే సమయంలో వ్యాపారస్తులు రైతుల చేను వద్దకే వెళ్లి పంటను వాహనాలు ద్వారా ఇతర రాష్ట్రాలకు తరలించేవారు ఈ ఏడాది మండలంలో ఎక్కువ సాగు చేయడంతో రైతుల అవసరాలను ఆసరాగా చేస్తుకున్న వ్యాపారస్తులు తము చెప్పిన స్థలానికే సరుకుని తీసుకురావాలని హుకుం జారీ చేయడంతో ఓ కంపెనీ వ్యాపారస్తులు ఖాళీగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ను అడ్డాగా చేసుకొని బస్టాండ్ ను మార్కెట్ యార్డును తలిపించేలా మండలంలోని రైతులను ట్రాక్టర్ల ద్వారా శుక్రవారం బస్టాండ్ ప్రాంగణంలో వందల టన్నులకొద్ది బస్తాలు నిల్వలు చేసుకొని భారీ వాహనాలలో లోడింగ్ చేస్తూ ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు.అటుగా వెళ్లిన ప్రభాత వార్త కంటబడటంతో అక్కడే ఉన్న కొందరు వ్యక్తులను ఆర్టీసీ అనుమతులు ఉన్నాయా అని అడగగా ఆశ్చర్యపోయే సమాధానం ఇచ్చారు వారిని అడగడం ఏంటి ఖాళీగానే ఉందిగా అని వాడుకుంటున్నామంటూ సమాధానం



ఇచ్చారు.ఈ తతంగమంతా జాతీయ రహదారి పక్కనే అది మండల కేంద్రంలో జరుగుతున్న ఆర్టీసీ అధికారులకు తెలియకపోవడం బాధాకరమే ఇకపోతే మండలంలో విధులు నిర్వహిస్తున్న అధికారులందరూ ఇదే బస్టాండ్ మీదుగా మండల ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్నారు వారి కంట కూడా పడకపోవడం మరి... విడ్డూరంగా ఉంది ఇక పంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ సర్పంచ్ కు తెలియదా లేక మామూలు ముట్టడంతో ముఖం తిప్పుకొని తిరుగుతున్నారా ....అని మండలంలో పలువురు ఆరోపిస్తున్నారు 99 రోజుల ప్రజా ప్రణాళికలోఅదే బస్టాండ్ ను బాగు చేసి మొక్కజొన్న వ్యాపారస్తులకు అప్పజెప్పినట్లు ఉంది అని అధికారుల.. మరియు పాలకవర్గంపై మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఆర్టీసీ అనుమతులు లేకుండా ఆర్టీసీ ప్రాంగణంలో భారీ వాహనాలతో లోడింగ్ చేసి తరలించడంతో ప్రాంగణం మొత్తం గుంటల మయంగా మారింది ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి ఆర్టీసీ బస్టాండ్ ను ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుచున్నారు.

ఇదే విషయంపై ఆర్టీసీ డిఎం రాజ్యలక్ష్మిని వివరణ కోరగా ఆర్టిసి ప్రాంగణం ఎవరికి లీజ్ కి ఇవ్వలేదన్నారు మా అనుమతి లేకుండా ఆక్రమించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



# ఉపాధ్యాయ, ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలపై ధర్నా...

**- అన్ని మండల కేంద్రాలలో మధ్యాహ్నం భోజన**

**విరామ సమయంలో నిరసనలు**



**కొత్తగూడెం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ గెస్ట్ అధికారుల ఉపాధ్యాయుల కార్మిక, పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో అన్ని మండల కేంద్రాలలో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో మండల తహసీల్దార్ కార్యాలయాలలో నిరసన ప్రదర్శనలు చేసి తహసిల్దార్లకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. దీనితోపాటు కలెక్టర్ కార్యాలయం ఐడిఓసిలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఉదయం నుండి నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై మధ్యాహ్న భోజన విరామ సమయంలో కార్యాలయా అవరణలో నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ అమరనేని రామారావు, జేఏసీ కన్వీనర్ సంఘం వెంకట పుల్లయ్య, టీజీఈజాక్ రాష్ట్ర బాధ్యులుగా హాజరైన బి.రాజు మాట్లాడుతూ... ఉపాధ్యాయులకి రావలసిన ఆర్థిక ప్రయోజనాలన్నీ కూడా ఎంతో కాలం నుండి పెండింగ్లో ఉన్నాయని వీటన్నిటిని తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు రావాల్సిన పిఆర్సి రిపోర్టులు వెంటనే తెప్పించుకొని జూన్ రెండవ తేదీ నుండి అమలు చేయాలని కోరారు. ఎంతోకాలంగా సిపిఎస్ రద్దు కొరకు ఎదురుచూస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న ఐదు డిఎలను వెంటనే విడుదల చేయాలని కోరారు. పెన్షనర్లకు సంబంధించిన పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఇవ్వాల్సిన హెల్త్ కార్డులను వెంటనే అమలు జరపాలని కోరారు. నేడు ఉపాధ్యాయ ఉద్యోగులు ఎంతో కాలంగా తమ పిఎఫ్ అకౌంట్లలో దాచుకున్న సొమ్ము కూడా ఇవ్వకుండా సంవత్సరాలు కాలయాపన చేస్తున్నారని ఇది సరైనది కాదని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఖజానాలో ఉపాధ్యాయ ఉద్యోగులకు పెన్షనర్లకు సంబంధించిన బిల్లులు దాదాపు పది పదివేల కోట్లకు పైగా పెండింగ్లో ఉన్నాయని వీటన్నింటినీ ఏక మొత్తంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో పాటు రాష్ట్రంలో ఇంకా జీతాలు మొదటి తేదీన రాకుండా ఉన్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా మొదటి తారీకున వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు 64 డిమాండ్లు ప్రభుత్వానికి ఇచ్చిన మెమొరండంలో ఉన్నాయని వాటిని కూడా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సభ్య సంఘాల నాయకులు టీఎస్ యుటిఎఫ్ నుండి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, పిఆర్టియు టీఎస్ నుండి నరసయ్య, పిఆర్టియు టీజీ నుండి సంగమేశ్వరరావు, సిపిఎస్ ఉపాధ్యాయుల నుండి టి శ్రీనివాసరెడ్డి, ట్రెస్సా నుండి పుల్లయ్య, టిజిఓ సెక్రెటరీ మహేష్, డ్రైవర్ల సంఘం నుండి శ్రీనివాస్, డిగ్రీ కాలేజీ లెక్చరర్ అసోసియేషన్ నుండి కామేష్, జూనియర్ లెక్చరర్ల సంఘం నుండి వెంకటేశ్వర్లు, పెన్షనర్ల సంఘం నుండి వెస్లీ, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నుండి దినేష్ మహిళా ప్రతినిధులు, విజయలక్ష్మి ృ, రాణి ,ఉష, రెవెన్యూ క్లాస్ ఫోర్ నుండి రామ్ రవి, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం నుండి నాగేశ్వరరావు, ఎంపీడీవోల సంఘం నుండి శ్రీనివాస్ గారు, టిటిఎఫ్ నుండి బాలకృష్ణ, ఎస్టియు నుండి లాల్ మొహమ్మద్, డిఈఓ కార్యాలయ సిబ్బంది నుండి వై శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటాలు

**- మహాసభలో కీలక తీర్మానాలు**

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 17,ప్రభాతవార్త:**





రైతుల సమస్యల పరిష్కారానికి గత మూడు సంవత్సరాలుగా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు విస్తృతంగా పోరాటాలు నిర్వహించినట్లు రైతు సంఘం నాయకులు తెలిపారు. రైస్ మిల్లుల యాజమాన్యాలతో చర్చలు జరిపి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఒత్తిడి తీసుకొచ్చామని చెప్పారు. రైతులతో పాటు మిల్లర్లకు కూడా బ్యాంకు రుణాల్లో రాయితీలు కల్పించాలని డిమాండ్ చేసినట్లు వెల్లడించారు.కౌలు రైతులు పెట్టిన పెట్టుబడులు తిరిగి రాక ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని నిరంతరం పోరాటం చేస్తున్నామని పేర్కొన్నారు. పోడుభూములపై ఆధారపడి జీవిస్తున్న పేద రైతులను తొలగించకుండా, వారికి హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పత్తి, మిర్చి, పామాయిల్ రైతులకు సరైన ధరలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా, కమిషన్ల కోసం కొత్త ప్రాజెక్టులు ప్రారంభించడం సరికాదన్నారు. తక్కువ ఖర్చుతో త్వరగా పూర్తి చేసే ప్రాజెక్టులను పక్కనపెట్టడం రైతులకు నష్టమని అభిప్రాయపడ్డారు.కల్తీ లేని విత్తనాలు, సకాలంలో ఎరువులు అందించాలనే డిమాండ్తో అనేక ఉద్యమాలు నిర్వహించినట్లు తెలిపారు. అయినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రకృతి విపత్తుల వల్ల పంటలు నష్టపోయినా సరైన నష్టపరిహారం అందడం లేదని విమర్శించారు.వ్యవసాయ రంగ అభివృద్ధికి సంబంధించిన నివేదికలను ప్రభుత్వం పట్టించుకోకుండా చెత్తబుట్టలో వేస్తోందని, బదులుగా కార్పొరేట్ సంస్థల నివేదికలను అమలు చేస్తోందని ఆరోపించారు. రైతులకు న్యాయం చేయాలంటే భారీ స్థాయిలో సమరాలు తప్ప మార్గం లేదని స్పష్టం చేశారు.రాబోయే కాలంలో లక్షలాది మంది రైతులను సమీకరించి బలమైన పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాసభలో కీలక అంశాలపై చర్చించి తీర్మానాలు ఆమోదిస్తామని చెప్పారు. తెలంగాణలో అమలు చేయాల్సిన పంటల ప్రణాళికపై ప్రత్యేక సెమినార్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సెమినార్లో మేధావులు పాల్గొంటారని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శివరాం ప్రసాద్, రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్, ఎలమంచిలి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భవన్‌లో విద్యుత్ ఆర్టిజన్ల సమస్యలపై చర్చలు.. సమ్మె విరమణ



**పాల్వంచ టౌన్ , ఏప్రిల్ 17,ప్రభాతవార్త:** ప్రజా భవన్‌లో విద్యుత్ శాఖ ఆర్టిజన్ల జేఏసీ నాయకులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లును కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సమస్యల పరిష్కారానికి చర్చల ద్వారానే ముందుకు వెళ్లాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు.ట్రాన్స్కో సిఎండితో వెంటనే సమావేశమై పెండింగ్ అంశాలపై చర్చించాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆర్టిజన్ల జేఏసీ చైర్మన్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ట్రాన్స్కో సిఎండితో చర్చలు జరగనున్నందున వెంటనే సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించారు. తమ సమస్యలపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, ఉద్యోగులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా వేసవిలో విద్యుత్ డిమాండ్ అధికంగా ఉండే సమయంలో సమ్మెలు సరికాదని పేర్కొన్నారు. అన్ని సమస్యలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయని, ప్రభుత్వం మానవీయ కోణంలో ఉద్యోగుల సమస్యలను పరిశీలిస్తుందని తెలిపారు.విద్యుత్ శాఖ ఉద్యోగ సంఘాల నాయకులు ఎప్పుడైనా చర్చలకు రావచ్చని, ఆర్థిక భారం లేకుండా పరిష్కరించగలిగే అంశాలపై ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్‌తో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌తో పాటు ఆర్టిజన్ల జేఏసీ నాయకులు పాల్గొన్నారు.




# అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం...

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**



కార్పొరేషన్ పరిధిలోని 25 వ డివిజన్ లో మన కార్పొరేటర్ కనుకుంట్ల శ్రీనివాస్ (కేకే) చేతుల మీదుగా పిల్లలకు అక్షర అబ్యాసం, శ్రీమంతలు అంగన్వాడీ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బస్తీ వాసులు, లబ్దిదారులు, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్స్, ఆర్పీ లు, నాలుగు సెంటర్ల అంగన్వాడీ సెంటర్ల టీచర్స్, ఆయాలు, నాలుగు బస్తిలా పెద్దలు పాల్గొని పిల్లలని మరియు గర్భిణీలను దీవించి వారికీ పోషకా ఆహారం పై అవగాహన కల్పించారు.

# జిల్లా అధికారులు సమస్యలు పరిష్కరించరా..

**– సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్**

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**



ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు సమస్యలు పరిష్కరించరా... లేక ప్రజలంటే లెక్కలేదా అని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్ చేసారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రజాస్వామ్య వ్యవస్థ కుప్పకూలిందని, కొందరు అధికారులు తమ బాధ్యతను విస్మరించి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని వివిధ ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు అనేకమార్లు అర్జీలు సమర్పించినా, ఒక్క సమస్య కూడా పరిష్కారానికి నోచుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. ప్రజావాణి వంటి కార్యక్రమాలు కేవలం అర్జీలు తీసుకోవడానికే పరిమితమయ్యాయని, క్షేత్రస్థాయిలో ప్రజల కష్టాలు తీర్చే నాథుడే కరువయ్యారని విమర్శించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో మేము చేస్తున్న విజ్ఞప్తులను బలహీనతగా భావించవద్దనీ ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలను యుద్ధప్రతిపాదికన పరిష్కరించాలి డిమాండ్ చేశారు. లేని పక్షంలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం. ప్రజల గొంతుకగా మారి కలెక్టరేట్‌ను ముట్టడించడానికి కూడా వెనకాడం అని ఆయన హెచ్చరించారు.

# మానవసేవే.. మాధవ సేవ.. ఆధ్వర్యంలో అన్నదానం..

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** గత తొమ్మిది నెలలు నుండి ప్రతి నెల పితృ అమావాస్య పర్వదినం సందర్భంగా మానవసేవే.. మాధవ సేవ.. కార్యనిర్వాహణ సభ్యుల ఆధ్వర్యంలో 300 మందికి పైగా అన్నప్రసాదాం వితరణ కార్యక్రమం జరుగుతుంది. ఇందులో భాగంగా శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి చేపట్టారు. ముఖ్య అతిథిగా వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, మానవసేవ మాధవసేవ కార్యనిర్వాహన సభ్యులు బండారు సత్యనారాయణ చారి, బండారు శ్రీనివాసాచారి, గుత్త శివన్నారాయణ, దాసరి రాజు, గడిపేసి నరసింహారావు, బండారు రామాచారి, ధనుమూరి వీరాచారి, లింగాచారి, నరేష్, కోటా సత్యనారాయణ, జగదీశ్వర్ రావు, శ్రీనివాసరావు భానుమూర్తి రామకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిరసనగళమెత్తిన ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లు

**- పిఆర్‌సి పెండింగ్ డిఎలు, పెండింగ్ బిల్లుల విడుదల చేయాలని డిమాండ్**

**- మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలి**

మధిర ఏప్రిల్ 17 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు పెన్షనర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవడంతోపాటు భోజన విరామ సమయంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబుకు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రజా ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు అనేక హామీలను ఇచ్చింది అన్నారు. ప్రభుత్వం




ఏర్పడి రెండున్నర ఏళ్ళు గడుస్తున్న ప్రభుత్వం హామీల అమలులో నిరక్ష్య్లం వహిస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు జూన్ రెండులోగా నూతన పిఆర్సి ని ఏర్పాటు చేయాలని సిపిఎస్ ను రద్దు చేయాలని పెండింగ్ డిఏ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని హెల్త్ కార్డులను ఉపయోగపడే విధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. టీఎన్జీవో మధిర మండల అధ్యక్షులు ..గుర్రం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఆర్ బ్రహ్మ రెడ్డి , నాగరాజు, కోటా రెడ్డి, సుబ్బారావు, మీరాఖాన్, అబ్రహం, బాజీ సైదులు, వినోద్ గద్దలరజనీకాంత్, నాగేశ్వరరావు ఎర్రివీరయ్య సత్యనారాయణ రెడ్డి సుధాకర్ సత్యజిత్ సాంబర్యామ బ్రహ్మాచారిఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు అధిక సంఖ్యలో హాజరయ్యారు.




# మధిర రివర్ ఫ్రంట్ అభివృద్ధికి రూ.9 కోట్లు మంజూరు..

**- సుందరంగా మారనున్న వైరా నది పరివాహక ప్రాంతాలు..**

**- డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన చైర్పర్సన్..**

మధిర ఏప్రిల్ 17 ప్రభాతవార్త :

మధిర పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పట్టణాన్ని సుందరంగా పర్యావరణహితంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో సృష్టించేందుకుగాను రూ. 9 కోట్లను రివర్ ఫ్రంట్ అభివృద్ధినిధుల కింద మంజూరు చేశారు. పట్టణ పరిధిలో రైల్వే బ్రిడ్జి నుండి రాయపట్నం బ్రిడ్జి వరకు వైరా నది పరివాహక ప్రాంతం లో పూర్తిస్థాయి లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసే దిశగా మెట్రోపాలిటన్ సిటీస్ లో మాత్రమే చేపట్టే రివర్ ఫ్రంట్ ఇన్నోవేటివ్ డెవలప్మెంట్ ను ఇక్కడ అమలు చేయనున్నారు. దీనిలో భాగంగా, నది పరివాహక ప్రాంతం పూర్తిగా పచ్చదనంతో పార్కు ల నిర్మాణంతో పిల్లలు పెద్దలు ప్రశాంత వాతావరణంలో గడిపేందుకు వీలుగా పర్యాటక రంగ హంగులను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే మధిర పట్టణంలో ముంపు ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి 142 కోట్లు విడుదల చేసిన డిప్యూటీ సీఎం వైరా పరివాహక ప్రాంతంలో రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఈ పనులలో భాగంగా త్వరలోనే అంబేద్కర్ సెంటర్ నుండి శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయం ప్రాంతం నుండి వైరా నదిపై హై లెవెల్ వంతెన నిర్మాణం చేపట్టేందుకు దీనికి అనుసంధానంగా



మడుపల్లి శివారు వరకు రహదారి విస్తరణ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం కోసం నిధుల కేటాయింపు జరిగే అవకాశం ఉన్నదని విశ్వసినీ సమాచారం. డిప్యూటీ సీఎం హామీ ఇచ్చిన క్రమంలో మధిర మున్సిపాలిటీ పరిధిలో విలీన గ్రామాలుగా ఉన్న మడుపల్లి ఇల్లందులపాడు అంబర్పేట జిలుగుమాడు గ్రామాల అభివృద్ధి కి ప్రత్యేక ప్రణాళికలను నిధులను విడుదల చేయనున్నట్లు తెలిసింది. రానున్న రెండేళ్లలో మధిర పట్టణం సుమారు 1000 కోట్ల రూపాయల అంచనా నిధులతో మోడల్ పట్టణంగా రూపుమార్చుకొనున్నదని డిప్యూటీ సీఎం ఆలోచనల ద్వారా వెళ్లడవుతున్నంశం. వెనుకబాటుకు గురైందన్న ప్రచారాలకు తెరదించుతూ నగిరి పట్టణంలో విద్య వైద్య ఉపాధి అవకాశాలతో పాటు సుందరీ కరణ దిశగా జరుగుతున్న కృషి దీనికి మరింత దోహదపడేలా ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం మధిర పట్టణాన్ని అనుసంధానం చేస్తూ జాతీయ రహదారి కి గ్రీన్ ఎక్స్ప్రెస్ హైవేకు అనుసంధానంగా రహదారుల విస్తరణకు జరుగుతున్న కృషిని బట్టి వెల్లడవుతుంది.

**- చైర్ పర్సన్ కృతజ్ఞతలు..**

మున్సిపాలిటీ అభివృద్ధికి కోట్లు రూపాయలు నిధులు మంజూరు చేస్తూ ప్రజల ఆకాంక్షలను నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం నల్లుబట్టి విక్రమార్కకు మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత రామనాథం కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి విద్యార్థి పఠన నైపుణ్యం సాధించాలి: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**- "ప్రతి విద్యార్థి చదవాలి" కార్యక్రమంతో విద్యార్థుల్లో గణనీయమైన పురోగతి**

**- స్వాతంత్ర్య దినోత్సవానికి 100 లక్ష్యం**

ముదిగొండ ప్రభాతవార్త, ఏప్రిల్17:




ప్రతి విద్యార్థి తప్పనిసరిగా చదివే నైపుణ్యం సాధించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పేర్కొన్నారు. ముదిగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "ప్రతి బాలుడు చదవాలి ఉత్సవాలు" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా "ప్రతి బాలుడు చదవాలి" కార్యక్రమానికి సంబంధించిన ప్రదర్శనను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో మమేకమై వారి పఠన నైపుణ్యాలను పరిశీలించారు. విద్యార్థులు నాటికలు ప్రదర్శించడం, కథలు చదవడం, ఆత్మవిశ్వాసంతో పఠనం చేయడం తనను ఆకట్టుకున్నాయని తెలిపారు. కార్యక్రమం లక్ష్యానికి అనుగుణంగా మంచి ఫలితాలు సాధిస్తున్నందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. చదవడం ఒక ప్రాథమిక నైపుణ్యమని, అది రాయడం, మాట్లాడడం వంటి ఇతర సామర్థ్యాలకు పునాది అని తెలిపారు. చదవలేని విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం తగ్గిపోతుందని, అందుకే ఈ సమస్యను ప్రారంభ దశలోనే పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 29 వేల మంది విద్యార్థులు పఠన నైపుణ్యాలు సాధించారని వెల్లడించారు. ఉపాధ్యాయుల కృషిని ప్రశంసిస్తూ, ప్రారంభంలో కేవలం 1213 శాతం మంది విద్యార్థులు మాత్రమే చదవగలిగిన పరిస్థితి నుంచి ప్రస్తుతం 84 శాతం వరకు పెరగడం గొప్ప పురోగతిగా పేర్కొన్నారు. మిగిలిన 16 శాతం మంది విద్యార్థులు కూడా త్వరగా ఈ నైపుణ్యాన్ని సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ ఒక గంట సమయం కేటాయిస్తూ పఠన నైపుణ్యాల పెంపుకు కార్యక్రమం అమలు చేస్తున్నామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి మరింత ఉత్సాహంతో కార్యక్రమాన్ని కొనసాగించి, స్వాతంత్ర్య దినోత్సవం నాటికి 100 శాతం లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. వాక్యాలు చదవడం మాత్రమే కాకుండా, ప్రవాహంగా చదవడం, చదివినది అర్థం చేసుకోవడం కూడా సమానంగా ముఖ్యమని పేర్కొన్నారు. 3వ తరగతి విద్యార్థులు నిమిషానికి 30 పదాలు, 4వ తరగతి 40 పదాలు, 5వ తరగతి 50 పదాలు చదవగలిగే స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు రూపొందించిన బోధనఅభ్యాస సామగ్రి ఎంతో ఉపయోగకరమని, ముదిగొండలో నిర్వహించిన బోధనఅభ్యాస సామగ్రి ప్రదర్శనలు, పోటీలు అభినందనీయమని తెలిపారు. "పాఠశాల బాట" కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోలను ప్రదర్శించి, ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమం తనకు ప్రత్యేక సంతృప్తిని ఇచ్చిందని పేర్కొంటూ, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, జ్ఞాపికలు, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేసి ప్రజా ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలి: టిజి ఈజెఎస్‌సి

**బోనకల్, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీజీఈజెఏసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం నాడు బోనకల్ మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు ఉద్యోగులు నిరసన ప్రదర్శన నిర్వహించి బోనకల్ ఎమ్మార్వో ఆర్ రమాదేవికి 64 డిమాండ్లతో కూడిన మెమోరాడం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రత్నాకర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పిఆర్సి ని వెంటనే 51 ఫిట్మెంట్తో అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న డిఎ లను విడుదల చేయాలని, హెల్త్ స్కీమును వెంటనే అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, గురుకుల పాఠశాలల టైం టేబుల్ మార్చాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం స్కేల్ ఇవ్వాలని, పెండింగ్ బిల్లుల చెల్లింపుకు నెలకు 1500 కోట్లు అయినా కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సదా బాబు టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు చిన్న రంగారావు, పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కాంతారావు, కె





రామ్మోహన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘంనాయకులు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, సెక్రెటరీల సంఘం నాయకులు ఎస్కె సైదులు,టీఎస్ మండల యుటిఎఫ్ ఉపాధ్యక్షులు, పి. గోపాలరావు, మండల కోశాధికారి పి .నరసింహారావు, మండల ఉపాధ్యక్షురాలు సౌభాగ్య లక్షి్మ, టిపిటిఎఫ్ నాయకులు యాకూబ్ పాషా, నరేంద్ర సింహ, పిఆర్టియు నాయకులు ఝాన్సీ, యుటిఎఫ్ నాయకులు అల్వాల నాగేందర్, ఎం నాగ మహేష్, కే లక్ష్మణరావు, , పీజీహెచ్ఎంఏ నాయకులు గోపీచంద్, సిహెచ్ కోటేశ్వరరావు శ్రీరామారావు, తదితరులు పాల్గొన్నారు..

# ముదిగొండలో పశు వైద్యశాల, పాల ఉత్పత్తి కేంద్రంపై ఆకస్మిక తనిఖీలు

**- వ్యాక్సినేషన్, పాల సేకరణ సామర్థ్యంపై వివరాలు తెలుసుకున్న అడిషనల్ డైరెక్టర్ డా. సుబ్బారాయుడు**

ముదిగొండ ప్రభాతవార్త: ముదిగొండలోని పశు వైద్యశాలను రాష్ట్ర పశు వైద్య సమర్థక శాఖ అదనపు డైరెక్టర్ డా. సుబ్బారాయుడు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యాక్సినేషన్ కార్యక్రమాల అమలు గురించి మండల పశువైద్యాధికారి అశోక్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఇందిరా పాల ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన ఆయన, అక్కడ ఉన్న సదుపాయాలు, పాల ఉత్పత్తి కోసం అవసరమైన పరికరాలు సమృద్ధిగా ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించారు. పాల ఉత్పత్తి ప్రారంభమైన తర్వాత రైతుల నుంచి ఎంత మేరకు పాలు సేకరించగలరనే అంశంపై వెలుగు సిబ్బందిని ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. పాల ఉత్పత్తి కేంద్రాలు రైతులకు ఆదాయ వనరుగా మారేలా సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీడీ కొండపల్లి శ్రీరామ్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి పురేందర్, అదనపు పీడీ జయశ్రీ, ఎంపీడీవో



భాస్కరరావు, ఏపిఎం సత్యనారాయణ, ఏపీఓ రంగనాయకమ్మ, సీసీ అనురాధ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన సింగరేణి అధికారులు

**రుద్రంపూర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రేమలత ని సింగరేణి కొత్తగూడెం ఏరియాకు చెందిన అధికారులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి కి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఆమె తన పదవీకాలంలో న్యాయ పరిపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు న్యాయం మరింత చేరువ చేయాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం కోటిరెడ్డి, ఏజీఎం (సివిల్) సి.హెచ్.



రామకృష్ణ, భూక్య తావూర్య నాయక్ పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## రుద్రంపూర్‌లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**- పాల్గొన్న కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ**

**రుద్రంపూర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**
సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్‌లోని ఆర్సీఓఏ క్లబ్‌లో శుక్రవారం పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, కొత్తగూడెం ఏరియా జీఎం ఎం.షాలెంరాజు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి పౌరుడి బాధ్యత అత్యంత కీలకమని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరిగా చేయాలని సూచించారు. అనంతరం జీఎం మాట్లాడుతూ... రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం సమాజ అభివృద్ధికి అవసరమని, ప్రతి వ్యక్తి బాధ్యతాయుతంగా ప్రవర్తించడం ద్వారా భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించిన పోలీస్ శాఖ అధికారులను ముఖ్య అతిథులు అభినందించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించి, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 2 టౌన్ సీఐ శ్రీ ప్రతాప్, ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్ కుమార్, రుద్రంపూర్ సర్పంచ్ బానోత్ కేస్లీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## బాల్యవివాహాలను అంతం చేద్దాం..

**- ఆడపిల్లలకు బంగారు భవిష్యత్తును అందిద్దాం**

**- గోడ పత్రిక ఆవిష్కరణ డీఆర్డీఓ, డిడబ్ల్యూఓ**

**కొత్తగూడెం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**



బాల్యవివాహాలను అంతం చేద్దాం... ఆడపిల్లలకు బంగారు భవిష్యత్తును అందిద్దామని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని విద్యా చందన, జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనినా అన్నారు. ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సౌజన్యంతో బాల్య వివాహాల నిర్మూలనకై గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాల్య వివాహాల నిర్మూలనకై అందరూ నడుం బిగించాలని బాలల భవిష్యత్తుకు ఎంతో కీలకంగా అని, బాల్య వివాహాలు అనేవి ఒక సామాజిక దురాచారం, అనదిగా కొనసాగుతున్నటువంటి ఈ సాంఘిక దురాచారాన్ని అందరం కలిసి సమూలంగా నిర్మూలించాలని బాల్య వివాహం అనేదే లేని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కై నిరంతరం శ్రమించాలని విద్యాచందన పిలుపునిచ్చారు. ఏప్రిల్ 19 అక్షయ తృతీయ సందర్భంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికను వారు చాంబర్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డి. సమ్మక్క డిపిఎం, నర్మద డీపీఎం, అనురాధ ఏపిఎం ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్స్ మోహన్ , మాన్సి ంగ్,జ్యోతి, మోనిక పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగిన వెంటనే తొలి గంట ఎంతో కీలకం...

**- వాహన దారులకు గోల్డెన్ అవర్, సీపీఆర్‌పై అవగాహన**

**- పాల్గొన్న డిఎంహెచ్ఓ తుకారం రాథోడ్**

**చుంచుపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**
రహదారి ప్రమాదాలను తగ్గించడంతో పాటు ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ ప్రాణరక్షణ చర్యలు అందించాలనే లక్ష్యంతో కొత్తగూడెం రవాణా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఎరైవ్ఎలైవ్ రహదారి భద్రత వారోత్సవాలు స్థానిక రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ తుకారం రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు "గోల్డెన్ అవర్" ప్రాముఖ్యతను వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే తొలి గంట ఎంతో కీలకమని, ఆ సమయంలో బాధితులను ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలు కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఆలస్యం వల్ల చాలా ప్రాణాలు కోల్పోతున్నాయని అధికారులు పేర్కొన్నారు.అదేవిధంగా గుండె ఆగిపోవడం వంటి అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ ఎలా చేయాలో వైద్యాధికారులు ప్రాక్టికల్‌గా చూపించి డ్రైవర్లకు శిక్షణ ఇచ్చారు. ప్రమాద స్థలంలో ఉన్న వారు భయపడకుండా ముందుకు వచ్చి సహాయం చేయాలని, ప్రభుత్వం కూడా గుడ్ సమారిటన్ విధానంతో



సహాయం చేసే వారికి రక్షణ కల్పిస్తుందని వివరించారు. కారు, ఆటో డ్రైవర్లకు రహదారి నియమాలు పాటించడం, వేగ నియంత్రణ, హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ ధరించడం వంటి భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి ప్రమాదకర అలవాట్లను నివారించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ద్వారా డ్రైవర్లలో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించి ప్రమాదాల సంఖ్యను తగ్గించవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుభాషిని, ఎంవీఐ నిర్మల, మనోహర్, శ్వేత కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 26న కొత్తగూడెంలో "హిందూ సమ్మేళనం"

**- పోలీసు అధికారులను ఆహ్వానించిన కమిటీ సభ్యులు...**

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం పట్టణంలో ఈనెల 26న నిర్వహించనున్న "హిందూ సమ్మేళనం" కార్యక్రమానికి సంబంధించి, సమ్మేళనం కమిటీ సభ్యులు మరింత కార్యాచరణను వేగవంతం చేస్తున్నారు. ఈ సందర్భంగా హిందూ సమ్మేళనం కమిటీ సభ్యులు కొత్తగూడెం డి.ఎస్.పి ఆదినారాయణ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి, సమ్మేళనం కార్యక్రమానికి ఆహ్వానం అందజేశారు. కార్యక్రమం యొక్క లక్ష్యాలు, ఏర్పాట్లు మరియు ప్రజల పాల్గొనిక గురించి వివరించారు. కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ... హిందూ సమాజంలో ఐక్యత, ధర్మ పరిరక్షణ, సాంప్రదాయ విలువల పరిరక్షణ లక్ష్యంగా ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం శాంతియుతంగా, క్రమబద్ధంగా నిర్వహించబడుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి కార్యక్రమం గురించి తెలుసుకుని, చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించినట్లు తెలిసింది. ఈ సమావేశంలో కమిటీ అధ్యక్షులు పి. వీరవర్ధనరావు, కార్యదర్శి లట్టి జగన్ మోహన్, సభ్యులు యెలదండి పూర్ణచందర్ రావు, వెంకట్ రెడ్డి, రాజేశ్వరరావు, న్యాయవాది పాతూరి పాండురంగ విటల్ పాల్గొన్నారు.



## భోజన విరామ సమయంలో ఉద్యోగుల నిరసన

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**



ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీజీఈజాక్ పిలుపు మేరకు శుక్రవారం ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మికుల మరియు పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు కొత్తగూడెం తహసీల్దార్ కార్యాలయం లో నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహిస్తూ మధ్యాహ్నం భోజన విరామ సమయం లో నిరసన కార్యక్రమా నిర్వహించారు. ఈ నిరసనలో ట్రెసా డివిజన్ అధ్యక్షుడు షేక్ అంజాద్ పాషా డిప్యూటీ తహసీల్దార్, తాలూకా విశ్రాంతి ఉద్యోగ సంఘం అధ్యక్షుడు రాములు, కార్యదర్శి భాస్కర్, జక్కుల రవి కుమార్, నరసింహారావు , రెవెన్యూ సిబ్బంది సూర్యనారాయణ, ధవళ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పక్కన డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టండి

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**



కొత్తగూడెం కార్పొరేషన్ రామవరం నుండి విజయవాడ వైపు వెళ్లే జాతీయ రహదారిపై డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని 16 వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ అధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ విజ్ఞప్తి మేరకు డివిజన్లో ఉన్న సైడ్ డ్రైనేజీలు, కల్వర్టులు, కిన్నెరసాని మంచినీటి సమస్యలపై పర్యటించి వాటి పరిష్కార మార్గాన్ని చూపించాలని కోరిన వెంటనే స్పందించిన డి ఈ రవికుమార్ 16వ డివిజన్లో పర్యటించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే పక్కన సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ నుండి పాత డ్రైనేజీ మొత్తం పుడుకపోయి, ఆక్రమణలకు గురై చిన్న వర్షం పడితే ఒక చెరువు లాగా జాతీయ రహదారి మారిపోతుందని అధికారులకు వివరించారు. ఆక్రమణదారులకు నష్టం జరగకుండా ముందస్తుగా వారికి నోటీసులు అందించి, కాలువ నిర్మాణాన్ని చేపట్టి జాతీయ రహదారిపై నీళ్ల నిలవకుండా చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన డి ఈ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు ఆమె తెలిపారు.

# జాతీయ స్థాయి క్రీడల్లో "సర్వజ్ఞ" విద్యార్థుల ప్రతిభ




**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** ఖమ్మం నగరంలోని వీడిఓస్ కాలనీ సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు క్రీడారంగంలో అసాధారణ ప్రతిభను చాటుతూ జాతీయ స్థాయిలో పాఠశాల పేరును మారుమోగించారు. ఈ నెల 6 నుండి 13వ తేదీ వరకు జరిగిన అండర్14 జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు పతకాలతో తిరిగి రావడంతో పాఠశాలలో సందడి నెలకొంది. చెన్నైలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో అండర్14 విభాగంలో విద్యార్థులు శ్యామ్, జశ్వంత్ సాయి, మరియు జాసిక్ తమ కృషి, పట్టుదలతో ఆడి ద్వితీయ స్థానాన్ని (రన్నరప్) కైవసం చేసుకున్నారు. టచ్ రగ్బీ విభాగంలో శశాంక్, హృతిక్ చంద్ర, మహిదర్, శ్రీకర్ మరియు సాత్విక్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ , డైరెక్టర్ నీలిమ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు కోచ్‌లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# త్రివేణి విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**




ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, రోడ్డు భద్రత వారోత్సవాల కి సంబంధించి నిర్వహించిన వ్యాసరచన పోటీలలో త్రివేణి విద్యార్థులు వనీషా రెడ్డి, మెహక్ ముస్కాన్, సాకేత్ రామ్, లాస్య, చంద్ర సిద్ధార్థ్ అత్యుత్తమ ప్రతిభ కనబరచి ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు, ఈ సందర్భంగా స్థానిక ఆర్టీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, నగర మేయర్ పునుకొల్లు నీరజ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి వారిని అభినందించారు. విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి శుభాకాంక్షలు తెలియజేశారు . పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల్లో ఎప్పుడు అత్యుత్తమ ప్రతిభ ని కనబరుస్తారనీ తెలియజేశారు. విజేతలైన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, తదితరులు అభినందించారు.

# న్యాయమైన డిమాండ్ల సాధనకై ఉద్యోగుల పోరుబాట



**ఖమ్మం అర్బన్, ఏప్రిల్17(ప్రభాతవార్త):** ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకై టీ జి ఇ జే ఏ సీ దశల వారి పోరాటం సిద్ధమైనది. శుక్రవారం ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట టీజీ ఈ జె ఏ సి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేసి తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించామని ఖమ్మం అర్బన్ మండల టిజిఈ జెఎసి చైర్మన్ బియ్యని కృష్ణయ్య తెలియజేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ రెండవ పిఆర్సి నివేదిక తెప్పించుకొని 51 శాతం ఫిట్మెంట్ ప్రకటించి అమలు చేయాలని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, హెల్త్ కార్డ్స్ వెంటనే మంజూరు చేయాలని అపరిష్కృత సమస్యల సాధనకై మధ్యాహ్న భోజన విరామ సమయంలో టిజిఈ జె ఏ సి ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన కార్యక్రమంలో విజయ్ టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి వెంకన్న జిల్లా కోశాధికారి వల్లం కొండా రాంబాబు, కిషోర్, కే సాంబమూర్తి టీఎస్ యుటిఎఫ్ నాయకులు, ,టి పి టి ఎఫ్ మండల నాయకులు భాస్కర్, పి ఆర్ టి యు మండల నాయకులు రెబ శ్రీనివాస్, ఎస్ జి పి ఈ టి నాయకులు సుధాకర్ మరియు టీఎన్జీవోస్ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని వారు తెలియజేశారు.

# కలెక్టర్‌ను కలిసిన దీపక్ చౌదరి

- రోడ్లు, మురుగు సమస్యలపై వేగం పెంచిన కాంగ్రెస్‌నేతలు
- ప్రజా సమస్యల పరిష్కారానికి ముందడుగు
- అధికారులను అలర్ట్ చేసిన దీపక్ చౌదరి



**ఖమ్మం టౌన్ ప్రభాతవార్త:** ఖమ్మం నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న



ప్రధాన సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ నాయకులు కృషి ముమ్మరం చేస్తున్నారు. డీసీసీ ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి శుక్రవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిసేటిని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా 46వ డివిజన్ పరిధిలో రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి కలెక్టర్ బంగ్లా పక్కగా గాంధీ చౌక్ వరకు నూతన రహదారి నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ రహదారి నిర్మాణం ద్వారా ప్రయాణ దూరం తగ్గడమే కాకుండా, ట్రాఫిక్ సమస్య కూడా గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న రహదారి ఇరుకుగా ఉండటంతో పాటు జనావాసాల గుండా సాగుతుండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ముఖ్యంగా స్వర్ణభారతి కళ్యాణ మండపం వద్ద ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందని పేర్కొన్నారు. ఇదే సమయంలో ఖమ్మం నగరంలోని 45వ డివిజన్ మామిళ్లగూడెం ప్రాంతంలో సాయి టవర్స్ సమీపంలో పెద్దనాల ఫ్లోరింగ్ పూర్తిగా దెబ్బతినడం వల్ల మురుగు నీరు బోర్లలోకి చేరి ప్రజలు కలుషిత నీరు వినియోగించాల్సి వస్తోందని స్థానికులు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన దీపక్ చౌదరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను పిలిపించి పరిస్థితిని పరిశీలింపజేసి, ఫ్లోరింగ్ పనులకు ఎస్టిమేషన్ సిద్ధం చేసి త్వరలోనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బోజడ్ల సత్యనారాయణ, ఐఎన్‌టీయూసీ నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు, ఓబీసీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే ముజీబ్, అనంతలక్ష్మి, ప్రభాకర్, శ్రీదేవి, దండ సుజాతతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రారంభించిన కార్పొరేటర్

**ప్రభాతవార్త గాంధీ చౌక్ ఏప్రిల్ 17:**



36 డివిజన్ ట్రంకు రోడ్డులో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు చేతుల మీదుగా హెచ్పీ వీ వి వ్యాక్సిన్ (గర్భసంచి క్యాన్సర్ రాకుండా) ప్రారంభించారు. 14 సంవత్సరాల పిల్లలు అందరూ అర్హులేనని తెలియజేశారు. కావున పిల్లల అందరికీ ఈ వ్యాక్సిన్ వేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవి శ్రీ, డాక్టర్ బి నిహారిక, డిస్టిక్ వాక్సిన్ లాజిస్టిక్ మేనేజర్ సిహెచ్ రమణ, సూపర్వైజర్స్ జైపాల్ బి సరోజినీ దేవి, ఏఎన్ఎంలు సంధ్య శారద శిరీష తదితరులు పాల్గొన్నారు. కావున ఎక్కువ సంఖ్యలో పిల్లలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కార్పొరేటర్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.




# ఖమ్మం జిల్లా పౌర సరఫరాల అధికారిగా బాధ్యతలు చేపట్టిన సునీల్ రెడ్డి

- నిష్ణాతుడికి వరించిన పట్టం
- హర్షం వ్యక్తం చేసిన ప్రజానీకం

**ఖమ్మం టౌన్ ప్రభాతవార్త:**



ఖమ్మం జిల్లా పౌర సరఫరాల సంస్థలో కీలక పరిపాలనా మార్పు చోటుచేసుకుంది. జిల్లా ఇన్‌చార్జ్ మేనేజర్‌గా తుంబూరు సునీల్ రెడ్డిని నియమిస్తూ శుక్రవారం ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పదవిలో కొనసాగుతున్న శ్రీలత ఇటీవల హైదరాబాద్‌లోని రేరాకు బదిలీ కావడంతో ఆ స్థానం ఖాళీగా ఉంది. కొంతకాలంగా పూర్తి స్థాయి అధికారి నియామకం జరగకపోవడంతో శాఖ పనితీరుపై ప్రభావం పడే అవకాశం కనిపించింది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రస్తుతం డీవైఎస్ఓగా పనిచేస్తున్న సునీల్ రెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగించడం ద్వారా వ్యవస్థను మరింత సమర్థవంతంగా నడిపించాలని అధికారులు భావించారు. ముఖ్యంగా జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమైన వేళ సరఫరాల నిర్వహణ, నిల్వలు, పంపిణీ ప్రక్రియలు సజావుగా సాగేందుకు అనుభవజ్ఞుడైన అధికారిని ముందుకు తేవడం అవసరమని నిర్ణయించారు. సునీల్ రెడ్డి గతంలో వివిధ పౌరసరఫరాల విభాగాల్లో పని చేసిన అనుభవం కలిగి ఉండటంతో, ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారనే నమ్మకం వ్యక్తమవుతోంది. ఆయన నియామకంపై శాఖలోని పలువురు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రస్తుతం ఉన్న సవాళ్లను అధిగమించి వ్యవస్థను మరింత బలోపేతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదం లో గోల్డెన్ అవర్ రెస్పాన్స్ అత్యంత కీలకం

- ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదం సమయంలో గోల్డెన్ అవర్‌లో బాధితులను ఆస్పత్రికి తరలిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అన్నారు. ఖిఅరైవ్ అలైవ్‌ఖి ప్రచార కార్యక్రమంలో భాగంగా ఖమ్మం టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో సాధారణ ప్రజలు, విద్యార్థులతో కలిసి గోల్డెన్ అవర్ రెస్పాన్స్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించి, సీపీఆర్, ప్రథమ చికిత్స, అత్యవసర కాల్స్, పీఎం రహత్ నగదు ప్రోత్సాహం, సామాజిక బాధ్యత, గోల్డెన్ అవర్ రెస్పాన్స్ టైమ్ మొదలైన వాటి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..ప్రమాదం నుండి బాధితులను కాపాడినవారికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. నగదు సాయంతో పాటు ప్రశంసాపత్రం కూడా అందిస్తారు. రోడ్డు ప్రమాదంలో బాధితులను కాపాడేలా ప్రజలను ప్రోత్సహించేందుకు ఈ పథకాన్ని కేంద్రం అమలు చేస్తోందని తెలిపారు.






## వస్త్ర దుకాణాల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతన చట్టం అమలుకు చర్యలు తీసుకోవాలి

– మణుగూరులో లేబర్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేసిన రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 17:

మణుగూరు పట్టణంలో వస్త్ర, పెట్రోల్ బంకులు, హోటల్స్, లాడ్జిలు, సూపర్ మార్కెట్స్ వంటి వివిధ వ్యాపార సంస్థల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతన చట్ట ప్రకారం వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మణుగూరు మండల రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆధ్వర్యంలో శుక్రవారం లేబర్ ఆఫీసర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మణుగూరు పట్టణంలో ప్రముఖ వస్త్ర సూపర్ మార్కెట్ లు, పెట్రోల్ బంకుల్లో పనిచేసే కార్మికుల శ్రమను యజమానులు దోచుకుంటున్నారని, అక్కడ పని చేసే కార్మికులతో సుమారు పది గంటలు పని చేయించుకుంటూ రూ.5వేల



నుండి రూ.8వేల వరకు మాత్రమే వేతనాలను ఇస్తున్నారని అన్నారు. కష్టపడి పని చేసే కార్మికుల శ్రమను దోచుకునే వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మణుగూరు పట్టణంలోని ప్రముఖ వస్త్ర దుకాణం వ్యాపారి అక్కడ పనిచేసే మహిళల కనీస వేతనం ఇవ్వకుండానే సుమారు 10 గంటలు పని చేయించుకుంటున్నారని వారు అన్నారు. ఇప్పటికే కనీస వేతన చట్టం అమలయేల చర్యలు తీసుకోవాలని లేబర్ ఆఫీసర్ కు వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు ప్రశంసనీయం

- మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి హెచ్‌డీఎస్ సమీక్ష
- సమావేశంలో ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త ఏప్రిల్ 17:

మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో హెచ్‌డీఎస్ సమీక్ష సమావేశ నిర్వహించారు. ఈ సమావేశంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని ఆసుపత్రి పనితీరుతో పాటు ఆసుపత్రి అందిస్తున్న వైద్య సేవలు, రోగులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులు, సిబ్బంది పనితీరు వంటి అంశాలపై చర్చించారు. ఆసుపత్రి అందిస్తున్న సేవలను అభినందిస్తూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో సిబ్బంది చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భవిష్యత్తులో ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు తాను కట్టుబడి ఉన్నానని, ప్రభుత్వ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. గౌరీ ప్రసాద్, ఎంఆర్ఓ నరేష్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు పిరినాకి




నవీన్, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, లంక మల్లారం సర్పంచ్ పూనెం రమేష్, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన వెంకట్రావుపేట సర్పంచ్

పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 17:

మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ సింధూజ శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో చేరిక జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. గ్రామస్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు నాయకులు పార్టీని బలపరిచే దిశగా ముందుకు రావడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

- టిజిఐ జేఏసీ డిమాండ్
- వినతిపత్రం అందచేసిన నాయకులు

అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 17:

తెలంగాణా ఉద్యోగ, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికుల, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న నాలుగు ప్రధాన సమస్యలను పరిష్కరించాలని అశ్వాపురం డిటి రాజేశ్వరరావు కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని, సిపిఎస్ రద్దు చేసిఓపిఎస్ విధానాన్ని అమలుచేయాలని, తెలంగాణ రెండవ పీఆర్సీ బెనిఫిట్ ని వెంటనే అమలు చేయాలని, ఉద్యోగుల హెల్త్ స్కీమ్ వెంటనే



అమలు చేయాలని వినతి పత్రాన్ని అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల నాయకులు పాయం కృష్ణయ్య, పి.అంజయ్య, టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షుడు సీతా రామయ్య , జిల్లా బాధ్యులు బి.రాము, పిఆర్టియు రాష్ట్ర బాధ్యులు బి.నాగులు, ఉపాధ్యక్షులు బి.కిషోర్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు మరియు ఉపాధ్యాయులు రామకృష్ణయ్య, నరేందర్ సింగ్, శంతన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు

– మణుగూరులో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు, అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 17: రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల చెక్కుల పంపిణీ, అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల చెక్కులను 70 మంది లబ్ధిదారులకు అందజేసినట్లు, అలాగే అంగన్వాడీ టీచర్లకు 45 స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 20 మంది లబ్ధిదారులకు రూపాయలు 15 లక్షల నగదును విలువగల సీఎంఆర్ఎఫ్



చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తాసిల్దార్ అద్దంకి నరేష్ , ఎంపీవో పి వెంకటేశ్వర్లు , మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా అరైవ్ - అలైవ్ కార్యక్రమం

- నిబంధనలను విరుద్ధమైన డ్రైవింగ్ హత్యతో సమానం: ఎస్డిపిఓ రవీందర్ రెడ్డి
- గోల్డెన్ అవర్స్ ప్రాముఖ్యత వివరించిన డాక్టర్ సంకీర్తన
- సీట్ బెల్ట్ మీ కుటుంబానికి శ్రీరామరక్ష: సిఐ అశోక్ రెడ్డి
- భవిష్యత్తుకు భరోసా హెల్మెట్: ఎంపిడిఓ ముత్యాలరావు

అశ్వాపురం, ప్రభాతవార్త ఏప్రిల్ 17:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు ట్రాఫిక్ నియమాల పట్ల, హెల్మెట్, సీట్ బెల్ట్ ల వలన ఉపయోగాలు, గోల్డెన్ అవర్స్ ప్రాముఖ్యత వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మణుగూరు ఎస్డీపీఓ వంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా, నిర్లక్ష్యంతో చేసే డ్రయివింగ్ హత్య చేయడంతో సమానమని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం తాగి డ్రైవింగ్ చేయవద్దని, మనసు బాగోలేకున్నా వాహనం నడపవద్దని, ఓవర్ లోడ్ తో ప్రయాణం చేసి ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని, ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని, మీకోసం, మీపైనే ఆధారపడిన మీ కుటుంబాల కోసం, మీ ఇంటిలో చిరునవ్వుల కోసం, పదికాలాల పాటు అందరూ హాయిగా జీవించడం కోసం, ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలు ఆచరించాలని, మరింత మందికి అవగాహన కల్పించాలని డివిజన్ వ్యాప్తంగా ఉన్న ప్రజలను వారు కోరారు. అశ్వాపురం మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గోల్డెన్ అవర్స్ ప్రాముఖ్యతను వివరించారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే తొలి ఒక గంటను గోల్డెన్ అవర్స్‌గా పేర్కొంటారని, ఈ సమయంలో సరైన వైద్య సహాయం అందితే ప్రాణాలను కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆలస్యం చేయకుండా బాధితులను సమీప ఆసుపత్రికి తరలించడం ఎంతో కీలకమని, అంబులెన్స్ సేవలను వినియోగించడం ద్వారా వేగంగా చికిత్స అందించవచ్చని ఆమె సూచించారు. ప్రమాద సంఘటనలో బాధితులు అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు అనిపిస్తే సిపిఆర్ ఏ విధంగా చేయాలో డెమో చేసి ప్రజలకు చూపించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, ప్రమాద బాధితులకు సహాయం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత అందరి సామాజిక బాధ్యతన్నారు. ద్విచక్రవాహన ప్రయాణంలో హెల్మెట్ తలపై ఉంటే మీ ప్రాణం క్షేమమన్నారు. ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ఖచ్చితంగా ధరించాలన్నారు. అశ్వాపురం ఎంపిడిఓ ముత్యాలరావు మాట్లాడుతూ రోడ్డు భద్రత అందరి బాధ్యతని, హెల్మెట్ ధరిస్తే వచ్చే నష్టం ఏమీ లేదని, దురదృష్టవశాత్తు రోడ్డుప్రమాదం జరిగితే, తలకు గాయమై కోమాలోకి వెళితే జరగకూడని ప్రమాదమే జరిగిపోతే, మీ కుటుంబానికి ఎంతటి కష్టం ఎదురయ్యేదో ఒక్కసారి ఊహించుకోవాలని, మీ భవిష్యత్తుకు భరోసా హెల్మెట్ అని, ఖచ్చితంగా హెల్మెట్ ధరించాకే ద్విచక్ర వాహనాలు నడపాలని కోరారు. అశ్వాపురం డిటి రాజేశ్వర రావు మాట్లాడుతూ భయంతో కాదు, అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని బాధ్యతగా భావించండని, మీ ప్రాణాలతో పాటు వాహనంలో ప్రయాణం చేసే వారందరి కుటుంబాలు మీ పైనే ఆధారపడి ఉన్నాయని మరిచిపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎస్ ఐ రాజేష్, సర్పంచ్ సదర్ లాల్, వివిధ పార్టీల నాయకులు, మండలంలోని సర్పంచ్ లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పనివేళల్లో మార్పుల పట్ల హర్షం

ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:

సింగరేణి ప్రాంతంలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల పనివేళల్లో మార్పులు చేయడం పట్ల కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. యూనియన్ల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పనివేళలను సవరించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. అయితే ఈసారి మే నెల రాకముందే ఎండలు తీవ్రరూపం దాల్చడంతో, ఎండలో పనిచేస్తున్న కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని యూనియన్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లాయి.ఈ నేపథ్యంలో ఇల్లందు జెకె సివిల్ విభాగంలో ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ) రాష్ట్ర అధ్యక్షుడు షేక్ యాకుబ్ షావలి, ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇప్పటి వరకు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతున్న పనివేళలను, శనివారం నుండి ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మార్చడం వల్ల కార్మికులకు ఉపశమనం లభిస్తుందని తెలిపారు.అన్ని యూనియన్ల సమిష్టి కృషితో కార్పొరేట్ స్థాయి నుంచి జీఎం కార్యాలయాల వరకు వినతిపత్రాలు సమర్పించడంతో ఈ మార్పు సాధ్యమైందని వారు పేర్కొన్నారు. యూనియన్ల విజ్ఞప్తిని ఆమోదించిన మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర, మున్సిపల్ కమిషనర్ గణేష్, ఇల్లందు జీఎం వీసం కృష్ణయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తరుణ్, బాబురావు, సుమన్, కిరణ్, ప్రణయ్, రాజేశ్వరి, విజయ, సైదా, జమున, గంగా, దుర్గా, చిలకమ్మ, లీలాబాయి, ఎల్లమ్మ, కిషన్, భయ్యా తదితరులు పాల్గొన్నారు.






ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పిఆర్సి ఫిట్మెంట్ ప్రకటించి పెండింగ్ డీఏలు విడుదల చేయాలి

- ఉద్యోగుల హెల్త్ కార్డులు విడుదల చేయాలి, సిపిఎస్‌ను రద్దు చేయాలి
- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్

టేకులపల్లి ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇవ్వాల్సిన పిఆర్సి ఫిట్మెంట్ను ప్రకటించి వెంటనే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని, 13 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వెంటనే వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాలని, సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సెప్టెంబర్ ఒకటి 2003 తరువాత నియామకం పొందిన 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని,కాంట్రాక్టు ఉద్యోగ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించి వారికి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ టీజీఈ జెఎసి ఆధ్వర్యంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారం నందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నినదిస్తూ నిరసన తెలపడం జరిగింది.ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ మాట్లాడుతూ! రాష్ట్ర ముఖ్యమంత్రి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే,వచ్చిన ఆరు నెలల లోపు పిఆర్సి ఫిట్మెంట్ ప్రకటించి అమలు చేస్తామని,పెండింగ్ డిఎ లన్నింటిని వెంటనే విడుదల చేస్తామని,సిపిఎస్ ను రద్దు చేస్తామని ఇచ్చిన మాటను నిలుపుకోవాలని,పే రివిజన్ కమిషన్ రిపోర్టును తెప్పించుకోకుండా కమిషన్ కాలవ్యవధిని పొడిగిస్తూ ఉపాధ్యాయ ఉద్యోగులకు అన్యాయం చేస్తున్నారని,వెంటనే రిపోర్టును తెప్పించుకొని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి ఫిట్మెంట్ను ప్రకటించి,పిఆర్సి ని అమలు చేయాలని వారు కోరారు. ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల 13వేల కోట్ల పెండింగ్ బిల్లులు అన్నింటిని ఒకేసారి విడుదల చేసి వారికి న్యాయం చేయాలని కోరారు.ప్రభుత్వం ముందుంచిన 63 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డి.జగన్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.రామారావు, టిపిటిఎఫ్ మండల కార్యదర్శి జి.నందా, ఉపాధ్యాయులు కె.ఎర్రయ్య, డి.వీరన్న, ఎం.శ్రీనివాసరావు, టీ.బిక్షమయ్య, ఎం.రాంబాబు, బి.కన్నా నాయక్,బి. వీరన్న, బి.శ్రీవాణి,టి.వెంకటరమణ, జి.బిచ్చు, జానయ్య పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రాన్ని చిన్నచూపు చూడడం తగదు

ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీస్తున్నాయని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి ఆరోపించారు. తెలంగాణ ప్రజల దీర్ఘకాల పోరాటం, అమర వీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన రాష్ట్రాన్ని అవమానించే విధంగా బీజేపీ నేతలు మాట్లాడటం దురదృష్టకరమని ఆమె మండిపడ్డారు.తెలంగాణ సాధన కోసం ఎన్నో ఉద్యమాలు, ఆత్మబలిదానాలు జరిగినప్పటికీ, బీజేపీ నాయకులు వాటిని అవహేళన చేస్తూ ప్రజల భావోద్వేగాలను దెబ్బతీస్తున్నారని పేర్కొన్నారు. కోట్లాది మంది ప్రజల ఆకాంక్షతో ఏర్పడిన రాష్ట్రాన్ని చిన్నచూపు చూడటం తగదని ఆమె స్పష్టం చేశారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేసిన శ్రీదేవి, ఆ ప్రక్రియను అవమానించడం అంటే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను అవమానించినట్టేనని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బీజేపీ సీనియర్ నాయకురాలు సుష్మా స్వరాజ్ మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆమెను తెలంగాణ ప్రజలు "చిన్నమ్మ"గా భావించారని చెప్పారు.ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు బీజేపీ నేతలు రాష్ట్ర విభజనపై గతంలో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆమె విమర్శించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు కూడా ప్రజాస్వామ్య విలువలను ప్రశ్నించేలా ఉన్నాయని అన్నారు.ఇటీవల బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలు మరింత వివాదాస్పదంగా మారాయని, తెలంగాణను పాకిస్తాన్‌తో పోల్చడం తీవ్రంగా ఖండించాల్సిన అంశమని శ్రీదేవి పేర్కొన్నారు. అయితే ఆ వ్యాఖ్యలను బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఖండించకపోవడం ఆశ్చర్యకరమని, పైగా వాటిని సమర్థించడం మరింత బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను తక్షణమే నిలిపివేయాలని, లేనిపక్షంలో ప్రజలు తగిన సమాధానం ఇస్తారని ఆమె హెచ్చరించారు.

## ప్రమాదం జరిగినప్పుడు అప్రమత్తంగా ఉండాలి

- బాధితులకు సమీప ఆసుపత్రిలో తరలించాలి..
- ఇల్లందు డిఎస్పి వెంకన్నబాబు

టేకులపల్లి ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

టేకులపల్లి మండలం లోని లారీయూనియన్ ఆఫీస్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎరైవ్ ఎలైవ్ కార్యక్రమంలో గోల్డెన్ అవర్స్ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై ఆలకుంట రాజేందర్, బోడు ఎస్ఐ పి.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇల్లందు డిఎస్పి వెంకన్నబాబు పాల్గొని మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే తొలి ఒక గంటను గోల్డెన్ అవర్స్ గా పేర్కొంటారని, ఈ సమయంలో సరైన వైద్య సహాయం అందితే ప్రాణాలను కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆలస్యం చేయకుండా బాధితులను సమీప ఆసుపత్రికి తరలించడం ఎంతో కీలకమని, అంబులెన్స్ సేవలు వినియోగించడం ద్వారా వేగంగా చికిత్స అందించవచ్చని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, ప్రమాద బాధితులకు సహాయం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో, పోలీస్ సిబ్బంది, 60 మంది లారీ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలను పరిష్కరించాలి

- ఉపాధ్యాయ సంఘ నాయకులు వి.హాథిరాం నాయక్

టేకులపల్లి ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

టేకులపల్లి మండలం బోడు కాంప్లెక్స్ పరిధిలో బోడులో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న అధ్యక్షులు వి హాథీరామ్ నాయక్ టీజీ టిటిఎఫ్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసినటువంటి పిఆర్సి, పెండింగ్ డీఏలు, సిపిఎస్ రద్దు,ఓ పి ఎస్ అమలు, హెల్త్ కార్డులు, వివిధ రకాల 64 సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో టిజిఈ జెఎసి ఉద్యమ కార్యాచరణను ముందుకు తీసుకువెళ్లి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల అందరినీ కలుపుకొని భవిష్యత్ కార్యాచరణలను ప్రకటిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలాజీ నాయక్ దేవిలాల్ కిషోర్ గిరిబాబు లక్ష్మణ్ సుమన్ పొట్టెమ్మ ఉమా జ్యోతి భానుప్రియ తదితరులు పాల్గొన్నారు.



## పాన్ షాప్ యజమాని ఆకస్మిక మృతి

- సింగరేణి గ్రౌండ్‌లో గుండెపోటుతో కుప్పకూలిన ప్రకాష్
- వాకర్స్ క్లబ్ సభ్యుల నివాళులు..
- కుటుంబానికి అండగా ఉంటామని హామీ

ఇల్లందుఅర్బన్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:

ఇల్లందు పట్టణంలో విషాదం నెలకొంది. పట్టణానికి చెందిన పాన్ షాప్ యజమాని ప్రకాష్ (52) గురువారం సింగరేణి గ్రౌండ్‌లో వాకింగ్‌కు వచ్చిన సమయంలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతిచెందారు. ఈ ఘటన స్థానికులను కలచివేసింది.శుక్రవారం జెకె కాలనీ సింగరేణి గ్రౌండ్‌లో వాకర్స్ క్లబ్ సభ్యులు సమావేశమై ప్రకాష్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన సభ్యులు ప్రకాష్‌ను మంచి మనసున్న వ్యక్తిగా, అందరితో స్నేహపూర్వకంగా మెలిగే వ్యక్తిగా అభివర్ణించారు. ప్రతిరోజూ వాకింగ్‌కు వచ్చే వారితో ఆయనకు సన్నిహిత అనుబంధం ఉండేదని, ఆయన మరణం తీరని లోటని పేర్కొన్నారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు దంతాల ఆనంద్‌తో పాటు సభ్యులు సతీష్ ఖండేల్వాల్, విశ్వనాథం, అప్పలరాజు, మధు, మురళి, శ్రీను, రాజయ్య, శివనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## రైతుభరోసా ఎకరానికే పరిమితమా..!?

### వాయిదాలతో విసుగు చెందుతున్న రైతన్నలు

దమ్మపేట, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట పెట్టుబడి సాయంగా అందించే రైతుభరోసా పంపిణీలో వాయిదాల పర్వం కొనసాగుతున్నది. రైతు భరోసా పరిస్థితి ఒక అడుగు ముందుకు. నాలుగు అడుగులు వెనక్కి అన్నట్లు తయారైంది. ఈ సీజన్‌లోనూ అస్పష్టంగా విడుదలౌతున్న రైతుబ రోసా నిధుల జమలో రైతుల్లో గందరగోళం నెలకొన్నది. రైతులకు పెట్టుబడి సాయంగా అందజేస్తున్న రైతుభరోసా సొమ్ములను రాష్ట్ర ప్రభుత్వం దశలవారీగా ఖాతాల్లో జమచేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. మార్చి 24న రాష్ట్రంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా.. ఆదివారం సెలవు కావడంతో.. సోమవారం నుంచి సొమ్ములను రైతుల ఖాతాల్లో జమచేసే ప్రక్రియను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో తొలిదశగా ఎన్ని ఎకరాలున్నా సరే.. ప్రతీ రైతుకు ఎకరానికి రూ.6వేల చొప్పున జమచేశారు. ఉదాహరణకు ఐదెకరాలు సాగుచేస్తున్న రైతుకు కూడా ఎకరం భూమికి మాత్రమే రైతుభరోసా జమచేశారు. మిగతా 45 రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తానన్న ప్రభుత్వం 20 రోజుల్లో 2వ విడత, 45 రోజుల్లో 3వ విడత విడుదల చేస్తామన్న ప్రభుత్వం మొదటి విడత విడుదల చేసి 22 రోజులు పూర్తి కావస్తున్నా ఇంతవరకూ మిగతా రైతులకు రైతు భరోసా అందించే విషయమై సర్కారు ఊసెత్తడం లేదు. బీఆరఎస్ హయాంలో రైతుబంధు పంపిణీ ప్రారంభమైన తర్వాత రోజుకు ఎకరం చొప్పున పదిహేను రోజుల్లో మొత్తం రైతులకు పెట్టుబడి సాయం జమయ్యేది. తమకు ఏ రోజున అందుతుందో రైతులే లెక్కలేసుకునేవారు. కానీ కాంగ్రెస్ హయాంలో రైతుభరోసా పంపిణీపై ఏర్పడిన గందరగోళంతో రైతుల్లో ఆందోళన నెలకొన్నది. వాయిదాలపై వాయిదాలు వేస్తుండటంతో రైతుల్లో అసహనం పెరిగిపోతున్నది. దీనిపై సర్కార్ రైతులకు స్పష్టమైన ప్రకటన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పెద్దవాగు ప్రాజెక్టును పునర్‌నిర్మాణం చేపట్టాలి

### సిపిఐ పాదయాత్రలో జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త):

పెద్దవాగు ప్రాజెక్టును పునర్‌నిర్మాణం చేపట్టాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా డిమాండ్ చేశారు. పెదవాగు ప్రాజెక్టును పున:నిర్మాణం చేపట్టాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో పాదయాత్రను చేపట్టారు. ఈ క్రమంలో షాబీర్‌పాషాతో పాటు రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్యలు మాట్లాడుతూ పెద్దవాగు ప్రాజెక్ట్ వరద కు కొట్టకు పోయి దాదాపు రెండు ఏళ్ళు అవుతున్న నేటివరకు ప్రాజెక్టు పుననిర్మాణం చేపట్టలేక పోవటం అంటే ప్రభుత్వం వైఫల్యం చెందినదని అన్నారు. పెద్దవాగు ప్రాజెక్టు ఆయకట్టు 82 శాతం ఆంధ్రప్రదేశ్ రైతులకు తెలంగాణ రైతులకు 18 శాతం ఆయకట్టు ఉన్నది అని ప్రాజెక్ట్ పునర్‌నిర్మాణం కోసం రూ.92 కోట్లు ఎస్టిమేషన్ చేసి నిధులు మంజూరి చెయ్యకుండా నిద్రపోతున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు గిరిజన రైతులకు సాగునీరు అందించటం కోసం నిధులు మంజూరి చెయ్యారా అని ప్రశ్నించారు. రెండు ఏళ్ళు నుండి పంటలు సాగు చెయ్యక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు కట్ట తెగిపోతే తెలంగాణ ప్రభుత్వం రింగు బండ కోసం రూ.3 కోట్ల పై చిలుకు ఖర్చు పెట్టినా నిరుపయోగం చేసి చేతులు దులుపుకున్నారు అని, తక్షణమే రూ.92 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని, కొత్తగా 5 లాక్స్ ఏర్పటు చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్కినేని వనజ, చైత న్య, విశ్వనాథం, సలీమ్, నరాటి ప్రసాద్, రాము తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన మల్టీ జోన్1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి

అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త):

అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌ను మల్టీ జోన్1 ఐజీ ఎస్ చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట స్టేషన్‌లోని అన్ని విభాగాలను ఆయన సవివరంగా పరిశీలించి, పోలీస్ సిబ్బంది పనితీరు, సేవల నాణ్యతపై సమీక్ష నిర్వహించారు. స్టేషన్ పరిశు భ్రత, రికార్డుల నిర్వహణ, కేసుల నమోదు విధానం, పాత కేసుల పరిష్కా రం, సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థ వంటి అంశాలను ఒక్కొక్కటిగా సమీక్షి ంచారు. స్టేషన్‌లో నమోదైన వివిధ కేసుల పురోగతిని ఆయన అడిగి తెలుసుకుని, విచారణలు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వడం పోలీస్ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. ప్రతి కేసును సున్నితంగా, నిష్పాక్షి కంగా విచారించాలని సూచించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాలపై ఐజీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రమాదాల కారణాలు, ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యల అమలు వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. ప్రమాదాల నివారణకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, ప్రమాద ప్రదేశాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, స్పీడ్ కంట్రోల్ చర్యలు చేపట్టాలని సూచించారు. సిబ్బంది పని ఒత్తిడి, విధుల సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విధుల్లో నిబద్ధత, ప్రజలతో సౌమ్యంగా వ్యవహరించడం పోలీస్ శాఖకు గౌరవాన్ని తెస్తుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా అశ్వారావుపేట స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడడంలో ఎలాంటి అలసత్వం చూపకూడదని హెచ్చరించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి పోలీస్ అధికారికి ముఖ్య బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ నాగరాజు, ఎస్సైలు యాయంతి రాజు, అఖిల, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్, పోలీస్ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు




## పోటు రంగారావుపై పెట్టిన దేశద్రోహం కేసు ఎత్తివేయాలి

దమ్మపేట, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త):

సిపిఐఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి పోటు రంగారావు మీద పెట్టిన దేశద్రోహం, ఉపా తదితర కుట్ర కేసులను వెంటనే ఎత్తివేయాలని మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి గొకినేపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని జగ్గారంలో జరిగిన సమావేశంలో ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, ఆరఎస్ఎస్ అధినేతలైన అమిత్ షా, మోదీ లు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద ప్రశ్నిస్తున్నవారిపై ఎటువంటి ఆధారాలు లేకుండా కుట్ర కేసులను పెడుతున్నారని, నోటీసులు ఇస్తున్నారని విమర్శించారు. పోటు రంగారావుపై కేంద్ర ప్రభుత్వం తప్పుడు పద్ధతులలో దేశద్రోహం, ఉపా, అక్రమ ఆయుధాలు కల్గి ఉన్నాడని లాంటి కుట్ర పూరితమైన, అక్రమంగా నోటి సులను తక్షణమే ఉపసంహ రించుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని చేపడతామని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమర్లపూడి రాము, నూపా భాస్కర్, కల్లూరికిషోర్, కంగాల కల్లయ్య, తొడం దుర్గమ్మ, పోతుగంటి లక్ష్మణ్ పాల్గొన్నారు.






## నాయక పోడు తెగను విడిగా గుర్తించాలి

### ఆదివాసి నాయకపోడు సేవా సంఘం

దమ్మపేట రూరల్ ఏప్రిల్ 17 (ప్రభాతవార్త):

నాయక పోడు తెగను ప్రత్యేకంగా గుర్తించాలని ఆదివాసి నాయక పోడు సేవా సంఘ నాయకులు అన్నారు.నాయక పోడు సంఘం నాయకులు మీడియా ముందు తమ ఆవేదనను వెల్లబుచ్చారు. స్వతంత్ర తెగగా ఉన్న నాయక పోడు తెగను ఆ తర్వాత గోండు తెగలో ఉపకులంగా కలపడం



వల్ల తమ ప్రత్యేకత, గుర్తింపు, ప్రయోజనాలను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తమను విడిగా గుర్తించాలని 2025 సంవత్సరంలో తెలంగాణ గవర్నర్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులకు వినతులు అందించామన్నారు. దీనిపై చర్చలు జరిపి నాయక పోడులను స్వతంత్ర గిరిజన తెగగా ప్రకటించడానికి ఆరు నెలల సమయం కోరారని, 2026 ఫిబ్రవరి 28లో ప్రకటిస్తామని హామీ ఇచ్చినట్లు అందులో పేర్కొన్నారు. ప్రభుత్వం ఇటీవల నాయక పోడు జనాభాను కేవలం 16,000 వేలు గానే చూపిస్తుందన్నారు. ఇది వాస్తవ పరిస్థితులకు విరుద్ధమని విరుద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో 6 లక్షల పైచిలుకు నాయకపోడు జనాభా ఉందన్నారు. తమ జనాభాని తక్కువ చేసి చూపడంపై అభ్యంతర వ్యక్తం చేస్తూ నాయక పోడు తెగలు స్వతంత్ర తెగగా గుర్తించి ఖచ్చితమైన జనాభా లెక్కలను ప్రకటించాలని ముఖ్యమంత్రి కి లేఖ ద్వారా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకపోడు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పసుల బుచ్చయ్య, రాష్ట్ర సెక్రెటరీ భోగిర స్వామి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెక్రెటరీ తాళ్ల దుర్గయ్య, కాసిని శ్రీనివాసరావు, పూసి నరేష్, గుల్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పార్కెలగండిలో జిల్లా కలెక్టర్ పర్యటన

### ఇందిరమ్మ గ హాల పనుల పరిశీలన

దమ్మపేట, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ దమ్మపేట మండలంలోని పార్కలగండి గ్రామంలో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామంలోని ఇందిరమ్మ గృహాల నిర్మాణ పనులను పరిశీలించారు. గృహాల నిర్మాణ నాణ్యత, పురోగతి, లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారు లకు సూచించారు. గృహాల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్ర రెడ్డి, తహశీల్దార్ రామ్‌నరేష్, పార్కల గండి గ్రామ పంచాయతీ సెక్రెటరీ సుజాత తదితరులు పాల్గొన్నారు.





# ఢీ లిమిటేసన్ బిల్లు..చిన్న రాష్ట్రాల అస్తిత్వానికి పెద్ద ప్రమాదం

**దేశాన్ని హిందూ రాజ్యంగా మార్చాలని చూస్తున్న బీజేపీ ప్రభుత్వం..**

**సామ్రాజ్యవాదానికి మద్దతు ఇస్తున్న మోడీ**

**స్వామినాథన్ సిఫార్సుల మేరకు మద్దతు ధర కల్పించాలి**

**తెలంగాణ రైతు సంఘం రాష్ట ఉపాధ్యక్షులు నున్నా నాగేశ్వరరావు**

**.రైతాంగ హక్కుల పరిరక్షణకు సమరశీల ఉద్యమాలు**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు.**

*కొణిజర్ల ఏప్రిల్ 17(ప్రభాత వార్త :*

భారత దేశాన్ని హిందూ రాజ్యంగా మార్చేందుకు మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం డీలిమిటేషన్ బిల్లు తీసుకొచ్చిందని, 2026 జనగణన లెక్కల తర్వాత చేయాల్సి న డీలిమిటేషన్ ను హడావిడిగా చేయడంలో బీజేపీ కుట్ర కోణం దాగుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నున్నా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని దిద్దుపుడి గ్రామంలోని కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు నగరంలో కొత్తా నాగయ్య, కొరిన్ని రామయ్య ప్రాంగణం నందు తెలంగాణ రైతు సంఘం వైరా డివిజన్ మహసభ జరిగింది. మహాసభ ప్రారంభ సూచికగా కొత్త సీతారామయ్య రైతు సంఘం జెండాను ఎగురవేశారు. అనంతరం కొప్పుల కృష్ణయ్య, దుగ్గి కృష్ణ, మల్లెంపాటి రామారావు అధ్యక్షతన జరిగిన సభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ హిందూ రాజ్యం, వన్ ఎలక్షన్వన్ నేషన్, డీలిమిటేషన్ మొదలగు ప్రమాదకర చర్యలకు బిజెపి ప్రభుత్వం చెపట్టిందని, దక్షిణాది రాష్ట్రాల ప్రాముఖ్యతను తగ్గించి రాజకీయంగా లబ్ది పొందాలని బిజెపి ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య అసమానతలను పెంచే విధంగా వ్యవహరిస్తోందని, ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల పేరుతో డీలిమిటేషన్ బిల్లును తెచ్చేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలను, డీలిమిటేషన్ బిల్లు కోసం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాద కాంక్షతో యుద్ధాలు చేస్తున్న అమెరికాకు మోడీ మద్దతు ఇస్తున్నారని, చమురు నిల్వల దోపిడీ కోసం ఇరాన్ పై అమెరికా యుద్ధం చేస్తున్నా మోడీ నోరు మెదపడం లేదని విమర్శించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా రైతుల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధరల చట్టం చేయడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్న కాంగ్రెస్ హామీ నెరవేరలేదన్నారు. పైగా కేంద్ర ప్రభుత్వం పంటల కొనుగోలు యాప్, యూరియా అమ్మకం యాప్ తెచ్చినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. పండించిన ప్రతి గింజకూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధర కల్పించేలా పోరాటాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ అమలు కాకపోవడంతో బ్యాంకుల కుల వేధింపులు పెరిగిపోతున్నాయని చెప్పారు. సీతారామ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 21 ఏళ్లు గడుస్తున్న నిర్మాణం పూర్తి చేయకపోవడం సిగ్గు చేటు అని, వెంటనే సీతారామ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలి, నిర్వాసితులకు పూర్తి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ భారతదేశంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభంపైన, రైతాంగ హక్కుల పరిరక్షణకు, రైతులు, వ్యవసాయాన్ని రక్షించుకోవడానికి అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వైపరీత్యాలు ఒకవైపు, పాలకుల నిరక్ష్యం మరోవైపు రైతన్నను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయని, మెక్కజోన్న, వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వలన రైతులు క్వింటాకు 600 నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోడు సాగుదారులకు హక్కు పత్రాల పంపిణీలో జాప్యంతో అటవీ అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని చెప్పారు. పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అసలైన సాగుదారులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు తగిన గిట్టుబాటు ధరలు చెల్లించడంలో ప్రభుత్వాలు నిరక్ష్యం వహిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతకు న్యాయం జరగాలంటే పండించిన ప్రతి గింజకూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధర కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాల్సి న అవసరాన్ని నొక్కి చెప్పారు. విత్తన చట్టం, విద్యుత్ సంస్కరణలతో వ్యవసాయంలో విదేశీ సంస్థల పెత్తనం, ప్రైవేట్ విద్యుత్ సంస్థల ఆధిపత్యం పెరుగుతుందని అన్నారు. ప్రతి గ్రామంలో మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఎటువంటి నిబంధనలు లేకుండా కొనుగోలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం, రైతు సంఘం సీనియర్ నాయకులు వింజం నాగభూషణం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తాళ్ళపల్లి కృష్ణ, సిఐటియూ జిల్లా నాయకులు సుంకర సుధాకర్, కౌన్సిలర్లు నల్లమోతు శైలజ, కిన్నెర కృష్ణ, ఏరువ నరసింహారావు, మాచర్ల నాగభూషణం, కొత్త వెంకటేశ్వరరావు, అమర్లపూడి మరియమ్మ తదితరులు పాల్గొన్నారు




# ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**ఉద్యోగుల భారీ బైక్ ర్యాలీ**

**తహసిల్దార్ గారికి వినతి పత్రం సమర్పణ**

*వైరా టౌన్ ఏప్రిల్ 17 (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ పిలుపుమేరకు.టి జి ఈ జె ఏ సి వైరా ఆధ్వర్యంలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల, ఉపాధ్యాయుల,పెన్షనర్ల, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయాల్లో మండల తహసీల్దార్ ఆఫీసు వద్ద నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. అనంతరం మండల తహసీల్దార్ కి మెమోరాండం సమర్పించడం జరిగింది.టి. జి ఈ జె ఏ సి బాధ్యులు మాట్లాడుతూ రెండవ పిఆర్సి కమిషన్ రిపోర్ట్ తెప్పించి వెంటనే అమలు చేయాలని,పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ప్రభుత్వం పెండింగ్ బిల్లులు నెలకు ..700 కోట్లు విడుదల చేసినప్పటికీ, రాష్ట్రంలో నెలకు సగటున 600 మంది ఉద్యోగులు రిటైర్ అవుతుండటంతో బకాయిలు భారీగా పేరుకు పోతున్నాయని కాబట్టి ఏకమొత్తంగా పెండింగ్ లో ఉన్న రూ.13000 కోట్లను వెంటనే విడుదల చేసి పెన్షనర్స్ కుటుంబాలు ఇబ్బందులు పడకుండా చూడాలని ,అందరికీ ఆరోగ్య కార్డులను వెంటనే మంజూరు చేసి అమలు చేయాలని,కొత్త ఈ హెచ్ ఎస్ స్కీం విధి విధానాలను వెంటనే రూపొందించి, మే 1వ తేది నుండి వైద్య సేవలు అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని,రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ (సి పి ఎస్)ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీం (ఓ పి ఎస్) ను పునరుద్ధరణ చేయాలని,01/09/2004 కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగులకు వెంటనే పాత పెన్షన్ స్కీం (ఓ పి ఎస్) ను అమలు చేయాలని కోరారు.పైన తెలిపిన (4) ప్రధాన డిమాండ్ లతో పాటు తెలంగాణ రాష్ట ప్రభుత్వ ఉద్యోగులకు సంబందించిన, మిగిలిన దీర్ఘకాలికంగా ఉన్న (64) అంశాలలో పెండింగ్ లో ఉన్న వాటిని సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టి జి ఈ జె ఏ సి నాయకులు, పి శరత్ బాబు, చల్లా కృష్ణారావు, మాచర్ల జయశంకర్, సూర్య ప్రకాష్ రావు వెలిశెట్టి నరసింహారావు, వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి,పి భాస్కరరావు, ఎ. సుధాకర్, ఉపేందర్, ప్రకాశం, ఆకుల నాగేశ్వరరావు, విజయ్ కుమార్ ,బోసు బాబు, కరుణాకర్,పి బాలాజీ, తన్నీరు ప్రవీణ్ కుమార్, జూనియర్ లెక్చరర్స్, సుధాకర్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మాధవరావు, రిజిస్టర్ ఆఫీస్ డిపార్ట్మెంట్ సాయికృష్ణ, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ సుధారాణి, ఏటిఓ ప్రసన్నకుమార్, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పంచాయతీరాజ్ సిబ్బంది హెల్త్ డిపార్ట్మెంట్ ఇరిగేషన్ శాఖ బాధ్యులు పాల్గొన్నారు.




# ముచ్చర్ల లో రహదారికి ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదలు తొలగింపు

*కామేపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యం లో రహదారికి ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదలను జెసిబి తో శుక్రవారం తొలగిం చారు.పెద్దమ్మ తల్లి గుడి నుండి ఆంజనే యస్వామి ఆలయం వరకు రోడ్డుకు ఇరు పక్కల ఉన్న ముళ్ళ పొదలను తొలగించ డం జరిగింది.పంచాయతీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.







# తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలన.

**వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కృషితో పబ్లిక్ స్కూల్ మంజూరు.**

**ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్ వరకు విద్యాబోధన.**

**ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ.**

*ఏన్కూరు,ఏప్రిల్ 17, ప్రభాతవార్త :*

ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు మండ ల కేంద్రమైన ఏనుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఖమ్మం జి ల్లా అదనపు కలెక్టర్ శ్రీజ పరిశీలించారు.అక్షరాస్యతలో ముందు వరుసలో ని లుపేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుంది.ప్రభుత్వ వి ద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.ఇటీవల మాలోతు రాందాస్ నాయక్ ఏన్కూరు మండలంలో పర్య టించినప్పుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఉద్దేశంతో ఆయన ఆరోజు ఆ పాఠశాలను పరి శీలించారు. వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ప్రత్యేక కృషితో ఏర్పాటు చేయనున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ఏన్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయ డానికి చర్యలు ప్రారంభమయ్యాయి.తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు అ నువైన సౌకర్యాలు ఏమి కావాలి..వసతులు ఏమి ఏర్పాటు చేయాలనే విష యంపై క్షుణంగా పరిశీలించేందుకు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణను పరిశీలించారు.ఈ సందర్భంగా మండల విద్యా శాఖ అధికారి..నాగిరెడ్డి..పంచాయతీరాజ్ డిఇ..కరుణాకర్ రెడ్డి..ఏఈ సూర్య నారాయణతో కలిసి అవసరమైన వసతులపై అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రాంతంలో ఎక్కువ గిరిజన విద్యార్థులు విద్యను అభ్యసించడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లి విద్య అభ్యసించాలంటే ఇబ్బందికర పరిస్థితులు ఎదురవ డంతో ఈ ప్రాంత వి ద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వైరా ఎమ్మె ల్యే మాలోతు రాందాసు నాయక్ ప్రత్యేక శ్రద్ధ వహించి ఏనుకూరు జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ఏర్పాటు కు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.స్కూల్లోని వసతులు గురించి..అదనపు కలెక్టర్ శ్రీజ స్కూలు వాతావరణ ప్రాంగణం మొత్తం తిరిగి పరిశీలించారు.ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యా బోధన ఉంటుంది.ఆమె వెంట జిల్లా పరిషత్ ఉన్నత ప్రధానోపాధ్యాయురాలు.వాసవి..ఉపాధ్యాయులు..అధికా రులు తదితరులు ఉన్నారు.జిల్లా పరిషత్ పాఠశాలకు సక్రమంగా అద్దె చెల్లించేలా చర్యలు తీసుకోండి.అదనపు కలెక్టర్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేసిన గ్రామస్తులు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణం ముందు కొనసాగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ అద్దెలు పెండింగ్ లేకుండా ప్రతి నెల సక్రమముగా చెల్లించేలా చర్య లు తీసుకోవాలని ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజకు గ్రామస్తులు వినతి పత్రాన్ని అందజేసి కోరారు.ఒక్కొక్క షాపుపై సుమారు 50 వేల రూపాయ లు.. నుంచి 70 వేల రూపాయలు వరకు అద్దె బకాయి పెండింగ్ ఉందని.. తక్షణమే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ విషయంపై సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేయనున్నట్లు ఆమె తెలిపారు.





# సింగరేణిలో కార్మికుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలు..

**- కార్మికులకు మజ్జిగ, ఓఆర్ఎస్, ప్యాకెట్లు పంపిణీ..**

సత్తుపల్లి ఏప్రిల్ 17 ప్రభాతవార్త :



సింగరేణి సత్తుపల్లి ఏరియా పరిధిలోని జలగం వెంగళరావు, జే వి ఆర్ సి హెచ్ పి, కిష్టారం,గనులలో పనిచేసే కార్మికులకు వేసవిలో వడదెబ్బ తగలకుండా ఉండేందుకు గాను ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆదేశాల మేరకు ప్రాజెక్టు అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాద్, ఏ ఎల్ ఎస్ వి సునీల్ వర్మ, సోమశేఖర శర్మ, లు ప్రత్యేకచర్యలుతీసుకుంటున్నారు. దీనిలో



భాగంగా గత రెండు రోజుల నుంచి కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ లలిత ఆధ్వర్యంలో ఎండల తీవ్రత దృష్ట్యా వడదెబ్బ తగలకుండా గనులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కీలక సూచనలు చేశారు. కార్మికులు డిహైడ్రేషన్కు గురికాకుండా ఉండడం కోసం కంపెనీ సరఫరా చేస్తున్న ఓఆర్ఎస్, మజ్జిగ ,ప్యాకెట్లు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, నిరంతరం నీరు తాగుతూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యురాలు లలిత కార్మికులకు సూచించారు. కే ఎల్ పి ఆఫ్ లోడింగ్ కంపెనీ నందు కూడా ఎంప్లాయిస్ ఎండ తీవ్రత నుంచి ఉపశమనం కోసం జాగ్రత్తలపై ఆమె అవగాహనకల్పించారు. ఈ కార్యక్రమంలో జేవిఆర్ఓసి మేనేజర్ బి రాజేశ్వరరావు ఆపరేషన్ మేనేజర్ జి కళ్యాణ్ రామ్, వెల్ఫేర్ అధికారి డి కావ్య, కిష్టారం ఓసి మేనేజర్ బుడగం రామకృష్ణ, లతోపాటు అధికారులు, ఐఎన్టియుసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ శ్రీధర్, ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ జి నరసింహారావు, తదితరులు హాజరైయ్యారు.

# మున్సిపాలిటీలోని పలు కుటుంబాలను, పరామర్శించి ఓదార్చిన ఎమ్మెల్యే...

సత్తుపల్లి ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

సత్తుపల్లి మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో ఇటీవల కాలంలో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించి, మృతులకు గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు వారిని ఓదార్చారు. గత నాలుగు రోజుల నుంచి ఎండలు తీవ్రత అధికంగా ఉన్నప్పటికీతననునమ్ముకున్న వారిని కష్ట సుఖాల్లో సైతం తోడుగా ఉంటూ వారి స్వగృహాలకు వెళ్లి కుటుంబా లను శుక్రవారం పరామర్శించారు.( పభుత్వఉపాధ్యాయులుగా ఇటీవల రిటైర్డ్ అయిన చల్లగుల్ల అప్పారావు ను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద నివాసంలో కలుసుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మసీదు రోడ్ లోని నివాసం ఉంటున్న కిరాణా షాప్ యజమాని మట్టా కృష్ణ ఇటీవల మృతి చందగా ఆయన స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసి ఎమ్మెల్యే నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కళ్యాణ మండపం 17వ వార్డులో నివాసముంటున్న మోడీది సత్యనారాయణ ఇటీవల మృతి చెందగా ఆయన స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించే కుటుంబ సభ్యులనుఎమ్మెల్యే పరామర్శించారు. అదేవిధంగా కల్లు తరువు రోడ్డు 16వ వార్డులో నీ వాసముంటున్న నల్లమోతు సత్యనారాయణ ఇటీవల మృతి చెందారు. శ్రీనివాస టాకీస్ రోడ్డు 23వ వార్డులో కొల్లు వెంకటేశ్వరరావు రిటైర్డ్ టీచర్ ఇటీవల మృతి చెందారు. తుమ్మూరు రామారావు వీధి 19వ వార్డులో నివాసం ఉంటున్న అక్కిరాజు శివ ఫ్రూట్ బిజినెస్ వారి మాతృమూర్తి అక్కిరాజు రాధాకుమారి ఇటీవల మృతి చెందింది. 18 వార్డులో నివాసముంటున్న కందుకూరు దుర్గ వెంకట సూర్యనారాయణ ఎలక్ట్రీషియన్ ఇటీవల మృతి చెందారు. ఆరో వార్డు తోట



వెంకటరావు వీధిలోని ఆర్టీసీ డ్రైవర్ రిటైర్ రాము ప్రమాదంలో తీవ్ర గాయాలు అయివిశ్రాంతితీసుకుంటున్నారు. ఆరో వార్డ్ రాజబాపయ్య రోడ్లో నివాసముంటున్న కొమ్మినేనికృష్ణవేణిఇటీవలమరణించగా వారి స్వగృహాలకి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబీకులను పరామర్శించి కుటుంబాల వారిని ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానంద్ ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, రెహానా కమల్ పాష, బొంతు సుమలత వేణు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, తోటసుజులా రాణి, మట్ట ప్రసాదు,గ్రాండ్ మోలాలి, దేవి సీడ్స్ శీను ఇరువాడ అపర్ణ భూషణం, పరస మానస, కర్నాటి విజయలక్ష్మి ్మ, జగనాదం శీను, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# సింగరేణి ఆస్తులను గుల్ల చేస్తున్న “ఎనర్గో” ప్రైవేట్ కాంట్రాక్ట్...

**- జె.వి.ఆర్. సీహెచ్‌పీ వద్ద ఏఐటీయూసీ భారీ గేట్ మీటింగ్...**

సత్తుపల్లి ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

సత్తుపల్లి సింగరేణి ఏరియా లోని జె.వి.ఆర్. కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (జేవిఆర్ సిహెచ్ పి) లో నెలకొన్న సమస్యలపై కార్మిక సంఘాలు గళమెత్తాయి.సింగరేణి సంస్థకు గుండెకాయ వంటి జె.వి.ఆర్. కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ నిర్వహణను ప్రైవేట్ పరంచేయడం వల్ల ప్లాంట్ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఏఐటీయూసీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. జె.వి.ఆర్. సీహెచ్‌పీ వద్ద సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ ఆదేశానుసారం ఫిట్ సెక్రటరీ డి. ప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం భారీ గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ సత్తుపల్లి ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ పి. సూర్య ప్రకాష్ రావు, హెడ్ ఓవర్ మాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జనవరి నెల నుంచి రూ. 16.2 కోట్ల భారీ వ్యయంతో ప్లాంట్ నిర్వహణ బాధ్యతలను ఖీఎనర్గోఖీ అనే ప్రైవేట్ సంస్థకు అప్పగించారని, కానీ నెల రోజుల్లోనే ప్లాంట్ పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని మండిపడ్డారు. గతంలో జనరల్ షిఫ్ట్ లో 50 మంది సింగరేణి కార్మికులు, 1520 మంది నిపుణులైన టెక్నీషియన్లు చేసే పనిని, ప్రస్తుతం ఎనర్గో సంస్థ కేవలం ఇద్దరు టెక్నీషియన్లతో నెట్టుకొస్తోంది.ప్లాంట్ మెకానిజంపై కనీస అవగాహన లేని సిబ్బంది వల్ల కోట్ల రూపాయల విలువైన యంత్రాలు బ్రేక్ డౌన్ అవుతున్నాయి. ఇది సంస్థ ఆస్తికి కోలుకోలేని నష్టం అనిప్రైవేట్ సంస్థ చేయాల్సిన పనులను కూడా అక్కడ మిగిలి ఉన్న కొద్దిమంది సింగరేణి



కార్మికులతో చేయిస్తుండటంతో వారు తీవ్ర మానసిక, శారీరక ఒత్తిడికి గురవుతున్నారనిఆరోపించారు. మెయింటెనెన్స్ లోపంతో ప్లాంట్తరచుగాఆగిపోతుండటం వల్ల బొగ్గు రవాణా నిలిచిపోయి సంస్థకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లుతోంది.వెంటనే ఎనర్గో సంస్థపై సమగ్ర విచారణ జరిపించాలని, ఒప్పందం ప్రకారం పూర్తిస్థాయి మ్యాన్పవర్‌నుకేటాయించేలా చూడాలని నాయకులు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సదరు సంస్థ కాంట్రాక్టును తక్షణమే రద్దు చేసి, పాత పద్ధతిలోనే సింగరేణి కార్మికులతో ప్లాంట్‌ను నడపాలని వారు కోరారు.అనంతరం తమ డిమాండ్లతో కూడిన మెమరాండంను జె.వి.ఆర్. సీహెచ్‌పీ ఇంచార్జి హెచ్ఓడీ బి. రాంబాబు కి అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ పి సూర్య ప్రకాష్ రావు , ఫిట్ సెక్రటరీ డి ప్రసాద్ , బ్రాంచ్ కౌన్సిల్ సభ్యులు సుశీల్ కుమార్ , కృష్ణ సింగ్ , మోహన్ , నాగయ్య , వినయ్ కుమార్ , పెద్ద సంఖ్యలో సింగరేణి కార్మికులు, టెక్నీషియన్లు, సూపర్వైజర్లు ఏఐటీయూసీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర దంపతులు..

సత్తుపల్లి ఏప్రిల్ 17 ప్రభాతవార్త:



తిరుమల తిరుపతి దేవస్థానంలో కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామి వారిని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మహాలక్ష్మి ్మ దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు వారికి ఆశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు, పవిత్ర శేషవస్త్రాలు అందజేశారు. స్వామివారి అనుగ్రహాలతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషంగా, సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఈసీ మెంబర్‌గా డాక్టర్ బలుసుపాటి...

సత్తుపల్లి ఏప్రిల్ 17 ప్రభాతవార్త:



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ కి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్స్ ఎన్నిక ప్రక్రియను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారంనాడు నిర్వహించి జీవో ని రిలీజ్ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అధికసంఖ్యలో ప్రయత్నాలు చేసినప్పటికి నలుగురికే చోటు దక్కింది. దీనిలో భాగంగా బీసీ కోటాలో ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామానికి చెందిన డాక్టర్ బలుసుపాటి వెంకటేశ్వరావు( రజక )కు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా అవకాశం దక్కింది. ఈ సందర్భంగా డాక్టర్ బలుసుపాటివెంకటేశ్వరరావు మాట్లాడుతూ కౌన్సిల్ మెంబర్ రావటానికి సహకరించిన సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్లాకివెంకటేశ్వరావుకృతజ్ఞతలు తెలియజేశారు. చిన్నతనం నుంచి ఎన్నో కష్టాలు చూస్తూ చదువుకొని ఎదిగిన నాకు ఇది ఒక గొప్ప గౌరవం అని ఆయన తెలిపారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికైన డాక్టర్ బలుసుపాటి వెంకటేశ్వరరావు కు పలువురు అభినందనలు తెలిపారు.

# సత్తుపల్లి జాతీయ రహదారిపై సాఫీగా ప్రయాణం...

**-ఎమ్మెల్యే చొరవతో ప్రారంభమైన రోడ్డు పనులు...**



సత్తుపల్లి ఏప్రిల్ 17 ప్రభాతవాస్తత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారి నేషనల్ హైవేపై ప్రయాణికులకు నరకంగా మారిన అప్ అండ్ డౌన్ (ఎత్తుపల్లాలు) రోడ్డు సమస్యకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఈప్రమాదకరమైన రోడ్డుపై స్థానికులు, వాహనదారులు గత కొంతకాలం నుండిపడుతున్న ఇబ్బందులను గమనించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తక్షణమే స్పందించారు. ఖమ్మంనేషనల్ హైవే ప్రాజెక్టు అధికారిని దివ్య తో ఎమ్మెల్యే ప్రత్యేకంగా మాట్లాడి, సమస్య తీవ్రతను వివరించారు. ఎమ్మెల్యే విన్నపానికి సానుకూలంగా స్పందించిన అధికారులువెంటనేమరమ్మతు పనులకు అనుమతులు మంజూరు చేసి, పనులను చక చక ప్రారంభించారు.ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానంద్ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో జరుగుతున్న రోడ్డు పనులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా , మున్సిపల్ కమిషనర్ కె నరసింహ , మున్సిపల్ ఏ ఈ సురేష్ కలిసి పరిశీలించారు. నాణ్యతతో కూడిన పనులను వేగంగా పూర్తి చేసి ప్రయాణ ఇబ్బందులను తొలగించాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు.ఈ సందర్భంగా పనులు వేగంగా చేపట్టినందుకు పట్టణ ప్రజల వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## టీజీఈజెఏసి ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన

*నేలకొండపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీజీఈజెఏసి ఆధ్వర్యంలో ఆయా సంఘాల ప్రతినిధులు శుక్రవారంనేలకొండపల్లి మండల తహసీల్దార్



కార్యాలయం ముందు నల్లబ్యాడ్జీలు ధరించి నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మండల తహసీల్దార్ జి.రాంప్రసాద్ కు వారు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2వ తేదీ వరకు పిఆర్సి ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న డిఏడిఆర్ లను ప్రకటించాలని, ఈహెచ్ఎస్ కార్డులను వెంటనే విడుదల చేసి మే ఒకటి నుండి అమలు చేయాలని, పదవి విరమణ చేసిన ఉద్యోగస్తులకు పెన్షన్లు బెనిఫిట్ లను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ తరఫు నుండి టీఎస్ జిఆర్ ఈఏ నేలకొండపల్లి యూనియన్ అధ్యక్షులు ఈ. రంగారావు, స్థానిక ఎంపీడీవో యం.యర్రయ్య, మండల తహసీల్దార్ జి.రాంప్రసాద్, ఆల్ పెన్షనర్స్ అధ్యక్షులు రామారావు, టిఆర్టి అధ్యక్షులు టి.సురేష్, యుటిఎఫ్ ప్రతినిధి బండి పద్మ, టిపిపిఎఫ్ ప్రతినిధి గోవిందరావు, ఎస్.జి.పి.ఏ.టి ప్రతినిధి రామారావు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిటాస్క్ శిక్షణ శిబిరం

*నేలకొండపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) ఆధ్వర్యంలో ఏప్రిల్ 16వ తేదీ నుంచి 18వ తేదీ వరకు మూడు రోజుల పాటు విద్యార్థులకు నిర్వహించిన ట్యాలీ విత్



జీఎస్టీ శిక్షణ శిభిరం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. మాస్టర్ ట్రైనర్ టి. రామకృష్ణ బీకాం విద్యార్థులకు జీఎస్టీ తో ట్యాలీ పై మెళకువలు నేర్పించారు. ఈ సందర్భంగా ఆకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ నేడు టాలీ, జీఎస్టీ గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మూడు రోజుల శిక్షణ విద్యార్థులు అందరికీ ఎంతో ఉపయోగపడుతుందన్నారుఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.నారాయణస్వామి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వెంకటేశ్వరరెడ్డి,అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రమేష్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల దహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు.

### .. సర్పంచ్ బోడ మంజు రవి

*తిరుమలాయపాలెం, ఏప్రిల్ 17(ప్రభాత వార్త)*

మండల పరిధిలోని సుబ్లేడు క్రాస్ రోడ్డు ఆవరణంలో శుక్రవారం మహమ్మదాపురం గ్రామ సర్పంచ్ బోడ మంజు రవి ఆధ్వర్యంలో



చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రధాన రహదారిగా ఉ!!!న్నఈ రహదారిపై వందల సంఖ్యలో ప్రజలు, ప్రయాణికులు, బాటసారిలు వెళ్తుంటారని. వేసవిలో అలాంటి ప్రజల దహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని వారు అన్నారు.!!అటుగా ప్రయాణించే ప్రయాణికులకు, బాటసారులు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తోపాటు గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ నాయక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లో వోల్టోజీ సమస్య పరిష్కరించిన నాయకులు

*కూసుమంచి, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త) :*

కూసుమంచి గ్రామ పంచాయితీ 4వ వార్డులో నెలకొన్న లో వోల్టేజి సమస్యను సర్పంచ్ కొండా కృష్ణవేణి, ఉప సర్పంచ్ చెన్ను వెంకటరమణ ఆధ్వర్యంలో పరిష్కరించారు. గత కొన్ని రోజులుగా లో వోల్టేజి సమస్యతో వార్డులోని గృహిణిలు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని వారు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రజల అవసరాల దృష్ట్యా అత్యవసరంగా 25 కేవీ నూతన ట్రాన్స్ఫార్మర్ ను మంజూరు చేయించారు. 4వ వార్డు సభ్యురాలు బోడపట్ల శ్రీవిద్య నరేష్ నివాసం ఎదుట విద్యుత్ స్థంభానికి ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ ను ఉప సర్పంచ్ వెంకటరమణ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ!! గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ పాలకవర్గం సమన్వయంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. అనంతరం వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు, గ్రామస్తులు నెల్లూరి రవి, నరేష్, విద్యుత్ శాఖ లైన్ మెన్ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి..

### కూసుమంచి టీజీఈ జాక్ డిమాండ్

*కూసుమంచి, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త) :*

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల కార్యాచరణ సమితి (టీజీఈజేఏసీ)కూసుమంచి యూనిట్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో హాజరై సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న 2వ పీఆర్సీ ని తక్షణమే అమలు చేయాలని, సీపీఎస్ స్కీమ్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. పెండింగ్లో ఉన్న డీఏ బకాయిలను వెంటనే విడుదల చేసి ఉద్యోగులకు, పెన్షనర్లకు నగదు రహిత వైద్యం కోసం హెల్త్ కార్డులను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న సుమారు రూ.13,000 కోట్ల బిల్లులను తక్షణమే విడుదల చేసి, పెన్షనర్లకు ఉద్యోగులకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ సైదులుకు అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో టీజీఈ జేఏసీ నాయకులు రాయల వీరస్వామి, శీలం ఆంజనేయులు, మండవ నరసయ్య, భద్రు, ఎం సతీష్, సిహెచ్ శ్రీనివాసరావు, యాకయ్య ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## బిజెపి ఎంపీ తేజస్వి సూర్య దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

*నేలకొండపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*

బిజెపి ఎంపీ తేజస్వి సూర్య చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం రాత్రి నేలకొండపల్లి లోని పొట్టి శ్రీరాములు సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నినాదాలు



చేస్తూ తేజస్వి సూర్య దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీ తేజస్వి సూర్య పై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, జెర్రిపోతుల అంజని, అజయ్ తండా, రాయగూడెం, రాజారాంపేట, బోదులబండ గ్రామాల సర్పంచ్ లు తేజావతి శివాజీ, బోయిన వేణు, రాయపూడి రామారావు, కట్టెకోల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి అజయ్ ఆరోపణలపై తీవ్ర ఆక్షేపణ

**అధికారం కోల్పోయి అసహనంతో మాట్లాడకు**

**జరుగుతున్న అభివృద్ధి కండ్లకు కనబడుట లేదా!**

**వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్**

*కారేపల్లి ఏప్రిల్ 17 ప్రభాతవార్త*

అధికారం కోల్పోయి అసహనంతో మాట్లాడుతున్న బి ఆర్ఎస్ నేత మాజీ మంత్రి అజయ్ కుమార్ జాగ్రత్తగా మాట్లాడాలని వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ అన్నారు. మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి ఇంటి వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైరా నియోజకవర్గ అభివృద్ధిని సర్వ నాశనం చేసిన ఘనత బి ఆర్ ఎస్ కే దక్కుతుందన్నారు . ప్రస్తుతం వైరా నియోజకవర్గ వ్యాప్తంగా పెరుగుతున్న అభివృద్ధి పనులు నీ కళ్ళకు కనబడట్లేదా అని విమర్శించారు. పేదల కోసం పనిచేసిన పార్టీ అని గొప్పలు చెప్పిన మీ బి ఆర్ఎస్పార్టీ చేసిన పనుల వల్ల చిన్న వ్యాపారులకు నష్టం జరిగినది మీకు తెలియదా అని అన్నారు. ఉద్యమాల ద్వారా పోరాటం చేసి రాజకీయాల్లోకి వచ్చామని మమ్మల్ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ద్వారా ప్రభుత్వం పదివేల కోట్ల రూపాయలకు పైగా ఆర్టీసీకి చెల్లించిందన్నారు. ఉచిత విద్యుత్తుతో వందలాది కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఉపయోగపడిందన్నారు. వైరా నియోజకవర్గ వ్యాప్తంగా రైతు భరోసా కింద 66, 284 మంది రైతులకు 176 కోట్ల రూపాయలు అందజేసింది అన్నారు.25 వేల 450 మంది రైతులకు 188 కోట్ల 65 లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా సీసీ బీటీ 1372 పనులకు 108 కోట్ల 68 లక్షల రూపాయలు వ్యయంతో పనులు జరుగుతున్నాయన్నారు ఆర్ అండ్ బి శాఖకు సంబంధించి నియోజకవర్గం వ్యాప్తంగా 219 కోట్ల 501 లక్షల రూపాయల పనులు జరుగుతున్నట్టు తెలిపారు నియోజకవర్గ వ్యాప్తంగా 12 వేల రేషన్ కార్డులు రేషన్ కార్డులు అందజేసినట్లు పేర్కొన్నారు, తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం విజయవంతమైందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు పగడాల మంజులఅడ్డగోడ ఐలయ్య బానోతు రామ్మూర్తి నాయక్ విష్ణువర్ధన్ రెడ్డి సొసైటీ మాజీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు పెదబోయిన ఉమా శంకర్ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# పేట మున్సిపాలిటీ "తప్పులో" కాలేసిందా !?

**తాజా సంత వేలం చట్టానికి విరుద్ధమేనా**

**"టివిసి" ఏర్పాటు కాకుండా ఫీజులెలా వసూల్ చేస్తారు**

**ఇలాంటి విధానం చెల్లదన్న సుప్రీంకోర్ట్**

**మహారాష్ట్ర ఏక్తా కేసు ని అధ్యయనం చేయండి**

**జిఓ 89 ని ఎలా విస్మరించారు**

**సర్వే..సర్టిఫికెట్.. ప్రక్రియ అనివార్యం**

**ప్రైవేటు వ్యక్తుల కలెక్షన్లు చెల్లనేరవు**

**ముంజెలమ్ముకునే వారూ కమిటీలో సభ్యులేనా**

**అప్పుడే ఐస్‌క్రీం వ్యాపారుల విజ్ఞప్తులు**

**ఇరకాటంలో చిక్కుకున్న కాంట్రాక్టర్**

**లక్షలు చెల్లించాలి నా సంగతేంటంటూ ఆందోళన**

**వ్యాపార గుర్తింపు లేకున్నా వేలం వేయచ్చన్న కమిషనర్**






**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

సంత వేలం ప్రక్రియలో అశ్వారావుపేట మున్సిపాలిటీ "తప్పులో" కాలేసిందా అంటే..,రోడ్లమీది చిరు వ్యాపారుల సంక్షేమానికి అటు ప్రభుత్వాలూ.,ఇటు న్యాయస్థానాలూ.,జారీ చేసిన అనేక మార్గదర్శకాలు, విధి విధానాలను అధ్యయనం చేసినప్పుడు.,ఈ పంక్తి ఆరంభంలో వాడిన పదం నిజమే అవుతుంది. నిజంగా వీళ్ళు దీనికి సంబంధించి పొరబడ్డారనే చెప్పాలి. ఈ పొరబాటు ఎంత అనర్థం తెచ్చిందో., గరిష్ఠంగా ఏడాది కాలానికి రూ.9లక్షలకు పైగా పాటపాడిన ఓ కాంట్రాక్టర్ గోడు వింటే తెలుస్తుంది. అలా ఆక్షన్ దక్కించుకున్నాడో లేదో.,నిముషం ఆలస్యం చేయకుండా కలెక్షన్‌కి ఊరంతా పరుగులు పెట్టాడు. "తాటి ముంజెలు" "ఇస్‌క్రీం బళ్ళు" ఇలాటి అనేక బతకలేక బతుకుతున్న అభాగ్యుల వెంట పడి రోజువారీ కలెక్షన్ రశీదులు చింపి వారి ఆదాయాన్నీ చింపేస్తున్నాడు. మీరిలానే రోజూ నాకు ఫీజులు చెల్లించాలని హుకుం జారీ చేశాడు. ఇందులో ఇతని తప్పు ఎంత మాత్రం కనిపించడం లేదు. అలా అని మున్సిపాలిటీ ఆదాయమూ తప్పనిసరే. దానికోసమే స్థానిక సంస్థలు ఈవిధంగా "మార్కెట్ వేలం" విధానాన్ని అమలు చేస్తాయి. ఇది దేశవ్యాప్త సాంప్రదాయమే. ఈ సాంప్రదాయంలో తప్పులేకున్నా.,మున్సిపాలిటీ తీసుకున్న అమలు విధానమే ఇప్పుడు వివాదాలకూ సమస్యలకూ దారితీసింది. వేలం ప్రక్రియ చట్టపరిధిలో ఉన్నట్లు కనిపించకపోవడంతో లక్షలకు పాడుకున్న వారేమైనా ఇబ్బందులు పడతారా అనేది ఇప్పుడు మున్సిపల్ పరిధిలోని ప్రజలంతా చర్చించుకుంటున్నారు.

**అసలు చట్టం చెబుతున్నదేమిటి**

మున్సిపాలిటీ ప్రధాన స్థానాల్లో లేదా పట్టణ ప్రాంతాల్లో అనేక రకాల చిరు వ్యాపారుల (రోడ్ సైడ్ వెండర్స్) కూ ప్రభుత్వాలు అనేక హక్కుల్ని ఇచ్చాయి. తెలంగాణా స్ట్రీట్ వెండర్స్(ప్రొటక్షన్ ఆఫ్ లైవ్లీహుడ్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండింగ్) రూల్స్ 2020 (సెంట్రల్ స్ట్రీట్ వెండర్ ఏక్ట్ 2014 కి అనుబంధంగా) ఫ్రేమ్ చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జి) ద్వారా జాతీయ స్థాయిలో వీధి వ్యాపారుల ప్రాథమిక హక్కుల కోసం పార్లమెంట్ 2009లో ప్రత్యేక బిల్లుని ఆమోదించిన నేపథ్యంలో పై చట్టాలు రూపొందించబడ్డాయి. ఇక్కడే జాగ్రత్తగా దృష్టి పెట్టాలి. ఏదయితే స్ట్రీట్ వెండర్స్ ఏక్ట్ 2014 ఉందో దాన్లో ఎలాంటి విధావిధానాలుపొందుపరిచారోఇప్పుడు తెలుసుకుందాం.

**"టివిసి" ఏర్పాటు అనివార్యం**

"టివిసి" అంటే "టౌన్ వెండర్స్ కమిటి". పైన ప్రస్తావించిన సమస్త చట్టాల తుది లక్ష్యమే ఇది. తెలంగాణా ప్రభుత్వపు జిఓ నెంబర్: 89/తేది: 10.06.2020 ఆఫ్ టిఎస్ మున్సిపల్ ఎడ్మినిస్ట్రేటివ్ డిపార్ట్‌మెంట్ జారీ చేసిన ఈ ఉత్తర్వులో., సెంట్రల్ ఏక్ట్ 7 ఆఫ్ 2014 అందించిన నిబంధనలకనుగుణంగా "టివిసి" ఎంపికని ఎలా జరపాలో ఆ జిఓ స్పష్టంగా చెప్పింది. ఎవరెవరు కమిటీ సభ్యులగా ఉండాలి, ఛైర్మెన్ ఎవరు, అసలు మున్సిపల్ పరిధిలో ఎన్నిరకాల స్ట్రీట్ వెండర్స్ ఉంటారు, ఎవరికి ఎంత ఫీజు విధించాలి, చట్టం వారికిచ్చిన ప్రాథమిక హక్కుల్ని ఎలా కాపాడాలి.., ఇలా ఇందులో బోలెడంత వ్యవహారముంది. పైగా ఈవిధంగా ఏర్పడే "టివిసి" ప్రత్యేక శాస్త్రీయ పద్ధతి ద్వారా సర్వే జరిపి వ్యాపారిని గుర్తించడంతో పాటు.,వారి కి సర్టిఫికెట్లు కూడా జారీ చేయాల్సి ఉంటుంది. ఈ అధికారిక తంతు పూర్తయితేనే తప్ప.,మున్సిపాలిటీ పరిధిలోని రోడ్‌సైడ్‌వెండర్స్ నుంచి ఫీజులు వసూలు చేసే ప్రక్రియని మొదలెట్టకూడదు. ఇది చట్ట విరుద్ధం.

**ప్రైవేటు వ్యక్తులు కలెక్షన్లు చేయరాదు : సుప్రీం తీర్పు**

మహారాష్ట్ర ఏక్తాహాకర్స్ యునియన్ వర్సెస్ ముంబై గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ కేసులో భారత అత్యున్నత న్యాయస్థానం ఇదే అంశానికి సంబంధించి కీలక నిబంధనలు విధించింది. మున్సిపల్ పరిధిలో విధిగా అధికారికంగా "టివిసి" ఎంపిక జరగాలి. ఆ కమిటీ ద్వారా మాత్రమే తమ పట్టణ పరిధిలోని స్ట్రీట్ వెండర్స్ సర్వే జరిపి, వారికి గుర్తింపు కార్డులు లేదా సర్టిఫికెట్లు ఇచ్చాక మాత్రమే.,వేలం ప్రక్రియ జరపాలని, ఇలా కాకుండా ఆక్షన్ పెడితే అది చట్టవిరుద్ధమని, అసలు చెల్లదని ఈ తీర్పులో చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మున్సిపాలిటీతో సంబంధం లేని ఏ ప్రైవేటు వ్యక్తి కూడా కలెక్షన్లు చేయకూడదని షరతు విధించారు. ఫీజు నిర్ధారణాధికారం కమీషనర్‌ది కాదని., టివిసి వైయుక్తిక నిర్ణయమని చట్టంలో స్పష్టం చేశారు. ఇలాంటి తీర్పులెన్నెన్నో కుప్పలు తెప్పలున్నాయి

**"టివిసి" లేకుండానే అశ్వారావుపేటలో వేలం**

పైన చెప్పుకున్న రూల్స్ ప్రకారమైతే టివిసి తర్వాతే ఆక్షన్ (సంత వేలం) ప్రక్రియ జరగాలి. కానీ అశ్వారావుపేట మున్సిపల్ కమీషనర్ మాత్రం నెంబర్: 107/ఎస్‌పిటి/ఆక్షన్/2026 తేది: 10.04.2026 ద్వారా డైలీ మార్కెట్ మార్కెట్ గదుల వేలం పూర్తి చేసేశారు. సరే ఈ నోటిఫికేషన్లోని తత్తిమా అంశాలు టివిసికి సంబంధం లేకున్నా.,రోడ్‌సైడ్ వెండర్స్ విషయానికొచ్చేసరికి మాత్రం ఖచ్చితంగా పైన పేర్కొన్న చట్టపరిధిలోనే జరగాలి. కాబట్టి ఆక్షన్ నుంచి ఒక్క రోడ్‌సైడ్ వెండర్స్ అంశాన్ని వేరుచేసి ఉంటే బాగుండేదేమో. కానీ దీని విషయంలో కూడా కమీషనర్ చెప్పింది వేరేలా ఉంది. టివిసి ఏర్పాటు లేకున్నా రోడసైడ్ వెండర్స్ నుంచి ఫీజులు వసూలు చేయవచ్చని., మెప్మా వారు త్వరలో సర్వే ప్రక్రియ మొదలెడతారని చెప్పారు. అంటే టివిసి ఎంపిక జరగలేదని ఆయన మాటల్లోనే అవగతమవుతున్నది. ఐతే ఇప్పటికిప్పుడు వచ్చిన కొంగారేమీ లేదు. త్వరలో ఆ కమిటీని నియమించుకున్నాక ఎలాగూ వేలం వేయడం తప్పదు కదా. ఐతే ఇక్కడొక ఆసక్తికర స్థితిని గమనించాలి. టివిసి ఎంపిక కాకుండా ఏ మున్సిపాలిటీ అయినా రోడ్‌సైడ్ వెండర్స్ నుంచి ఫీజులు వసూలు చేసే కార్యక్రమం మొదలెడితే ఆయా రాష్ట్రాల కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ ఎడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలోని "గ్రీవెన్స్ రిడ్రీసల్ కమిటి" కి బాధితులెవరైనా ఫిర్యాదు చేయవచ్చని అధికారికంగానే సూచనలున్నాయి. అందువల్ల జానెడు పొట్టకోసం పగలంతా ఎండలో దుమ్ములో నానా తంటాలు పడుతూ.,కిలో బియ్యానికే ఆదాయం దక్కని అభాగ్యులెవరైనా "కడుపుమండి" ఫిర్యాదు చేస్తే.,పాట పాడుకున్న కాంట్రాక్టర్ ఏమైపోతాడో ఆలోచించాలి. వాళ్ళదీ కష్టమేకదా. ఇప్పటికే తాటి ముంజెలమ్ముకునే ఓ పేద దగ్గర రూ.50 రుసుము చింపితే అతని కళ్లు చెమ్మగిల్లాయి. మరోచోట "ఐస్‌క్రీం" బండి నడుపుకునే చిరు వ్యాపారి ఆవేదన వ్యక్తం చేశారు. పగలంతా కష్టపడితే తమకు వచ్చే ఆదాయం చాలా స్వల్పమని.,మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జూపల్లి రమేష్ పేదల పక్షాన పనిచేసే మనసున్న మనిషైనందున.,తమలాంటి వారి ఇబ్బందులను కూడా పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రేపు పువ్వాడ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

**హాజరుకానున్న మాజీ మంత్రి హరీష్‌రావు**

**అదే రోజున అజయ్‌కుమార్ బర్త్‌డే వేడుకలు**

**5వేల మందికి భోజనాల ఏర్పాట్లు**

**కార్యకర్తల్లో నూతనజోష్‌ను నింపే లక్ష్యంతో ముందడుగు**

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**

సుదీర్ఘకాలం అనారోగ్యంతో ఇబ్బంది పడి ప్రజల్లోకి వెళ్లలేక పోయిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పూర్తిస్థాయి ఆరోగ్యంతో ప్రజా క్షేత్రంలోకి అడుగిడుతున్నారు.2023 ఎన్నికల్లో ఓటమి చెందిన తరువాత ఖమ్మం నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు అనేక ఎదురు దెబ్బలు తగిలాయి. ఒక వైపు అనారోగ్యానికి గురికావడం, మరోవైపు తను నమ్ముకున్న నాయకులు పార్టీని వీడటం పువ్వాడ అజయ్‌ను కుంగదీసింది. ఈ పరిణామాలతో ఢీలా చెందిన ఆయన కొంత కాలంగా ప్రజల్లోకి రాలేకపోయాడు. ఈ దరిమిలా పూర్తి స్థాయి ఆరోగ్యంగా తిరిగి కోలుకోవడంతో వారం రోజు క్రితం ఖమ్మంలో కార్యకర్తల సమావేశాన్ని ఏరానన్పటు చేసి తన ఆరోగ్యంపై ప్రజలకు క్లారిటీ ఇవ్వడం జరిగింది. తనను అనారోగ్యానికి గురి చేసిన కణాలపై తాను విజయం సాధించానని కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టిన అవినీతి కణాలను పారద్రోలడమే లక్ష్యంగా తాను పరిచేస్తానని ఇక ముందు అందరికి అందుబాటులో ఉంటానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ క్రమంలో ఖమ్మం నియోజకవర్గంతో పాటు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీకి గత వైభవాన్ని తీసుకువచ్చే లక్ష్యంతో కార్యచరణను సిద్ధం చేశాడు. గతంలో నాయకుల మధ్య విభేదాలు ఉండటం, వారి మధ్య సఖ్యత లేకపోవడంతో పార్టీకి జరిగిన నష్టాన్ని గుర్తించిన పువ్వాడ ఇక ముందు అలా జరగకుండా ఉండేందుకు నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నాడు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన మాజీ ఎమ్మెల్యేలను, మాజీ ఎంపీలను, ప్రస్తుత ప్రజా ప్రతినిధులను కలుపుకొని ఐక్యంగా ముందుకు వెళ్లాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన సలహా మేరకు పువ్వాడ అజయ్ కార్యచరణను చేపట్టారు. ఈ నేపథ్యంలో ఈ నెల 19 తేదీన ఆయన పుట్టిన రోజు సందర్భంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలను చేపడుతున్నాడు. ఖమ్మం నియోజకవర్గంతో పాటు జిల్లాలోని మిగిలిన నియోజకవర్గ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో ఖమ్మం నగరంలోని మమత ఆసుపత్రి ఆవరణంలో 10 వేల మంది కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తన్నీరు హరీష్‌రావు హాజరువుతున్నాడు. సభ అనంతరం 10 వేల మంది కార్యకర్తలకు పువ్వాడ అజయ్‌కుమార్ భోజనాలను ఏర్పాటు చేస్తున్నాడు. ఈ కార్యక్రమం వలన ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిస్తేజంగా ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తల్లో నూతన ఉత్తేజం కల్పించే లక్ష్యంతో పువ్వాడ అజయ్ కార్యచరణను సిద్ధం చేశాడు. ఆ రోజు జరిగే ఆత్మీయ సమావేశానికి రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యేలు, పలు నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఏది ఏమైనా ఖమ్మం జిల్లా రాజకీయాలలో పువ్వాడ అజయ్ తన మార్కును మరోసారి రుజువు చేసుకునేందుకు సిద్ధమయ్యాడని ఖమ్మం ప్రజల్లో చర్చ జరుగుతుంది. దీంతో పాటు గత పది రోజులుగా ఖమ్మంలోనే ఉంటూ పలువురు ముఖ్య నాయకులతో సమావేశాలు నిర్వహిస్తున్నాడు. రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహ్మద్ జావిద్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించాడు. కాంగ్రెస్‌కు చెందిన మంత్రుల కంటే ముందుగానే పువ్వాడ అజయ్ అక్కడికి చేరుకొని జావిద్ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలపడం ఖమ్మం ముస్లిం మైనార్టీ వర్గాల్లో సానుకూల వాతావరణం నెలకొందని పలువురు పేర్కొనటం గమనార్హం.

# వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్ద పీఠ

## అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## మండలంలో 45 కోట్ల వడ్డీ లేని రుణాలు

## నియోజకవర్గానికి 12 విద్యుత్ సబ్ స్టేషన్ లు

కారేపల్లి ఏప్రిల్17 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిందని రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రభుత్వం అమలు చేయడంతో పాటు రైతు బీమా రైతు భరోసా రుణమాఫీ అమలు చేసిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారుసింగరేణిమండల పరిధిలోని మాదారం గ్రామంలో కారేపల్లి విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించే క్రమంలో ప్రభుత్వం ఆర్థికంగా నష్టం వాటిల్లుతున్న రైతుల ప్రయోజనమే ప్రధాన ఏజెండాగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మొదటిసారిగా ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను నెలకొల్పడం అందరూ హర్షించదగ్గ విషయమన్నారు. రైతులు పండించిన పంటకు సరైన ధరలు అందించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మధ్యవర్తుల బాధలు లేకుండా రైతులకు నేరుగా లాభం చేకూరే విధంగా ఈ కేంద్రం పని చేస్తుందని తెలిపారు. మొక్కజొన్న క్వింటాలుకు మద్దతు ధర రూ.2,400 ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. క్వింటాకు 1000 రూపాయలు అదనంగా ప్రభుత్వం జమ చేసి కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కొనుగోలు కేంద్రం ద్వారా మాదారంతో పాటు పరిసర ప్రాంతాల రైతులు ఇక్కడ మొక్కజొన్నలు అమ్ముకోవచ్చని తెలిపారు. రైతులు గౌరవంగా ఉంటేనే మనకు మంచిదని అన్నారు. మండలంలో 45 కోట్ల వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్తు సన్న బియ్యం రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు.మాదారం గ్రామపంచాయతీలో డ్రైనేజీ సమస్య విషయమై ఎమ్మెల్యేని అడగ్గా ఫోన్ ద్వారా జిల్లా అధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో 12 విద్యుత్ సబ్స్టేషన్లు మంజూరు చేశానని ఇందులో భాగంగా మాదారంలో వారం రోజుల్లో సబ్ స్టేషన్ నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా చూస్తానని తెలిపారుఈ కార్యక్రమంలో తాసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారి బట్టు అశోక్ కుమార్, సీఐ నూనావత్ సాగర్, ఎస్ఐ బైరు గోపి, విద్యుత్ ఏఈ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల మంజుల, ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, సొసైటీ మాజీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మాదారం, కొత్తతండా సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ నాయక్, ధారావత్ మంగిలాల్ తో పాటు వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, మండల, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# తహసిల్దార్ శేషగిరిరావు కి వినతిపత్రం.

ఏన్కూరు,ఏప్రిల్ 17, ప్రభాతవార్త :

చర్ల శ్రీనివాసరావు జిపిఓ ఏటీజీ..స్టేట్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆధ్వర్యంలో టీజీ ఈ జేఏసీ చైర్మన్ లచ్చి రెడ్డి పిలుపు మేరకు..తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర వ్యా ప్తంగా అన్ని తహసిల్దార్ కార్యాలయాల్లో ఉద్యోగుల సమస్యలు పిఆర్సి..పెం డింగ్ డిఏలు..రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు..సిపిఎస్ రద్దు..తక్షణమే హెల్త్ కా ర్డు అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్నీ తాహసిల్దార్ కార్యాల యాల్లో వినతి పత్రాలు అందజేశారు.ఈ నేపథ్యంలో మండల కేంద్రమైన ఏను కూరు మండల తాహసిల్దార్ శేషగిరిరావు కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ...జూన్ రెండవ తేదీ నాటికి పి.ఆర్. సి.అమలు చేయాలి అని.. రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్స్ అన్ని క్లియర్ చే యా లని..హెల్త్ కార్డులు తక్షణమే అమలు చేయాలని..సిపిఎస్ రద్దుచేసి ఓ. పి.ఎస్ ను పునరుద్దించాలని..2004 సెప్టెంబర్ ఒకటే తేదీ తర్వాత నియామ క మై న ఉద్యోగులకు ఓపిఎస్ అమలు చేయాలని..పెండింగ్ బిల్లులతో పా టు పెండింగ్ డిఏ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గతం లో ప్రభు త్వం ఇచ్చిన హామీ ప్రకారం 61సంవత్సరాలు నిండిన వీఆర్ఏల స మస్యల ను..అవుట్ సోర్సి ంగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చే సి..ఉద్యో గ భద్రత కల్పించాలని.. ఉద్యోగ.. ఉపాధ్యాయుల సాధారణ బది లీలు చేపట్టాలని..ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్క రించేందుకు ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందించాలని కోరారు.ఈ కా ర్యక్రమం లో ఏన్కూరు మండల టీపీయుఎస్ జిల్లా జనరల్ సెక్రెటరీ భూక్యసేవ్య,రమేషు, మోలానా,తిరుమలరావు ,సీతారత్నం ,బాలకృష్ణ,వాసు,శంకర్,నాగరాజు, వరుణ్,ఎం.శ్రీనివాసరావు,హాత్తి రామ్,పలు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు నాయకులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన

## టి జి ఈ జె ఎ సి సింగరేణి

కారేపల్లి ఏప్రిల్ 17 ప్రభాతవార్త

దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల, కాంట్రాక్ట్, ఔట్సో ర్సి ంగ్, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర టి జి ఈ జె ఎ సి ఇచ్చిన పిలుపుమేరకు దశలవారీ పోరాట కార్యక్రమంలో భాగంగా సింగరేణి కమిటీ శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయం లో నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం మండల డిప్యూటీ తహసీల్దార్ మెమోరాండం కు విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాక్ నేతలు మాట్లాడుతూ.రెండవ పిఆర్సి కమిషన్ రిపోర్ట్ తెప్పించి వెంటనే అమలు చేయాలి అన్నారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు నెలకు ..700 కోట్లు విడుదల చేసినప్పటికీ, రాష్ట్రంలో నెలకు సగటున 600 మంది ఉద్యోగులు రిటైర్ అవుతుండటంతో బకాయిలు భారీగా పేరుకు పోతున్నాయి. అని చెప్పారు. ఏకమొత్తంగా పెండింగ్ లో ఉన్న రూ.13000 కోట్లను వెంటనే విడుదలచేసి పెన్షనర్స్ కుటుంబాలు ఇబ్బ ందులు పడకుండా చూడాలన్నారుఅందరికీ ఆరోగ్య కార్డులను వెంటనే మంజూరు చేసి అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లోనాయకులు మల్లెల రవీంద్రప్రసాద్ టీజీవో అసోసియేటెడ్ అధ్యక్షులు, కేవీ కృష్ణా రావు, బానోత్ మంగీలాల్ టీఎస్ యుటిఎఫ్ హరీష్, బి. శ్రీనివాసరావు , మంగీలాల్, ఆ. శంకర్ ,బి. మంగ్య రమేష్, బాలాజీ, అజ్మీరా బన్సీలాల్, అజ్మీరా వీరు నాయక్, రాంకోటి.రమేష్, రాములు పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్ష/కార్యదర్శి నెహ్రూ,హరి,ల సంఘం అధ్యక్షులు బంపర్, రెవెన్యూ ఉద్యోగుల సంఘ బాధ్యులు పాషా, మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ బాధ్యులు రమేష్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ సంఘ బాధ్యులు ప్రకాష్, ఇంజనీర్ల సంఘ బాధ్యులు నరసింహారావు, చంద్రశేఖర్, నరేందర్, హౌసింగ్ ఇంజనీర్ల సంఘ బాధ్యులు నాగేందర్ మరియు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు అత్యధికంగా పాల్గొన్నారు.



# బార్ కౌన్సిల్ ఆర్థిక సహాయం.

.కొణిజర్ల ఏప్రిల్ 17ప్రభాత వార్త

:మండల పరిధిలో చిన్నమునగాల గ్రామానికి చెందిన యువ న్యాయవాది పాపగంటి వెంకటేష్ ఇటీవలే అకాల మరణం చెందిన విషయం విధితమే..కాగా ఇట్టి విషయమై ఖమ్మం బార్ కౌన్సిల్ సభ్యులు శుక్రవారం నాడు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి, 1,70,000 రూపాయల ఆర్థిక సహాయం అందించినారు.కార్యక్ర మంలో స్టేట్ బార్ కౌన్సిల్ మెంబెర్ మందడపు శ్రీనివాసరావు, జిల్లా బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ యడ్లపల్లి రమేష్,కార్యదర్శి కొప్పుల రవికుమార్, సీనియర్ న్యాయవాది చింతనిప్పు వెంకట్, పలువురు సీనియర్ న్యాయవాదులు, మాజీ సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి, కాంగ్రెస్ నాయకులు చిన్నబాబు, చుక్కయ్య, సిపిఐ మండల నాయకుడు పాపగంటి సుదర్శనం, పలువురు గ్రామస్తులు ఉన్నారు.



# గోల్డెన్ అవర్"లో వైద్య సహాయం అందించి ప్రాణాలు కాపాడుదాం : అడిషనల్ డీసీపీ అడ్మిన్

వైరా రూరల్ ఏప్రిల్ 17 (ప్రభాతవార్త)

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి "గోల్డెన్ అవర్"లో సరైన వైద్య సహాయం అందిస్తే బాధితుడి ప్రాణాన్ని కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం అన్నారు. ఖిఅరైవ్ అలైవ్ఖి ప్రచార కార్యక్రమంలో భాగంగా "గోల్డెన్ అవర్ రెస్పాన్స్" శిక్షణా



కార్యక్రమాన్ని వైరా మండలం, తాటిపుడి గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమానికిముఖ్యఅతిగా హాజరైన అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం వంటి అత్యవసర సమయాల్లో బాధితుడికి దగ్గరగా ఉన్నవారు వెంటనే స్పందించి వైద్య సహాయం అందిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని అన్నారు. అలా ఆస్పత్రికి చేర్చి ప్రాణాలు నిలిపిన వారిని "రాహ్ వీర్లుఖిగా గుర్తించి 25 వేల రూపాయ నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తోందన్నారు. అదేవిదంగా ప్రమాదాలు జరిగిన చోటుకురక్షి ంచేందుకు వెళ్లే రహావీర్లకు కేసులు ఎదుర్కోవాల్సి న భయం లేదని స్పష్టం చేశారు. రహవీర్లకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందన్నారు. పోలీసు, ఇతర శాఖలు నుంచి ఎలాంటి కేసులు ఉండవన్నారు.ప్రమాద సమయాల్లో ఆకస్మికంగా వచ్చే గుండెపోటు వచ్చినప్పుడు, గుండె కొట్టుకోవడం ఆగిపోతే, సకాలంలో సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని, ఇది ఛాతీపై ఒత్తిడి కలిగించడం ద్వారా రక్త ప్రసరణను కృత్రిమంగా పునరుద్ధరించే అత్యవసర ప్రక్రియని, సకాలంలో సీపీఆర్ చేస్తే ప్రాణాలు నిలిచే అవకాశాలు పెరుగుతా యన్నారు.ఈ సందర్భంగా సీపీఆర్ ప్రథమ చికిత్స, అత్యవసర కాల్స్, పీఎం రహత్, నగదు ప్రోత్సాహం, సామాజిక బాధ్యత, గోల్డెన్ అవర్ రెస్పాన్స్ సమయం గురించి శిక్షణ, అవగాహన కల్పించారు. అనంతరం రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటప్రసాద్, ఎస్సై రామారావు, పీహెచ్సీ డాక్టర్ పాల్గొన్నారు.

# సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకోవాలి

## పట్టాలు జారీ చేసిన చేసినరైతుల జోలికి పోవద్దు.వైరా ఎమ్మెల్యే

కారేపల్లి ఏప్రిల్ 17 ప్రభాతవార్త.

ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వాలతో పోరాడి ప్రభుత్వం ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వం జారీ చేసిన పట్టాల రైతుల జోలికి అటవీ శాఖ అధికారు లు వెళ్లవద్దని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సూచించారు. గాదపాడు గ్రామంలో పంచాయతీరాజ్ రహదారి పనులకు శంకుస్థాపన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన నన్నే పోయిన రాము ఈ వెంకట్ లక్ష్మి ఇండ్లకు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరంమండల పరిధిలోని గాదపాడు పంచాయితీ గ్రామ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన గ్రామసభ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ రంజిత్ కుమార్ పంచాయతీ పరిధి శివారు గ్రామాల్లో గత రెండున్నర సంవత్సరాలుగా 27మంది రైతులు విద్యుత్తు లైను ఏర్పాటు విషయంలో అటవీ అధికారులు అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యేకు తెలుపగా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా విద్యుత్ శాఖ తన పనిని తాము చేసుకోవాలని అటవీ శాఖ అడ్డు వస్తే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల తో వందలాది కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ద్వారా పదివేల కోట్ల రూపాయలు వ్యయం చేస్తుందని ఉచిత విద్యుత్తు ద్వారా లక్షలాది రూపాయలు చెల్లిస్తుందన్నారుఈ కార్యక్రమం లో తాసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారి బట్టు అశోక్ కుమార్, సీఐ నూనావత్ సాగర్, ఎస్ఐ బైరు గోపి, విద్యుత్ ఏఈ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల మంజుల, ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, సొసైటీ మాజీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మాదారం, కొత్తతండా సర్పంచ్ అజ్మీరా ఉమా, ధారావత్ మంగిలాల్ తో పాటు వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, మండల, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల ఉద్యోగుల హామీల అమలుపై నిరసన

**- తహసిల్దార్‌కు మెమోరండం అందజేత**

**టేకులపల్లి ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ పిలుపుమేరకు 1) సిపిఎస్ రద్దు 2) పి ఆర్ సి అమలు 3) బకాయి డి ఎ లను ప్రకటించాలి 4) ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించాలి అనే డిమాండ్ లతో మండలం లోని ఉద్యోగులు నల్ల రిబ్బన్ ధరించి విధులకు హాజరై మధ్యాహ్నం భోజన విరామం లో నిరసన తెలియజేశారు. 2004 నుంచి అమలు లో ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ సి. పి. యస్ విధానం వలన ఉద్యోగులు రోడ్డున పడుతున్నారు. ప్రభుత్వం మ్యానిఫెస్టో లో పెట్టినట్లుగా పాత పెన్షన్ ను అమలు చేయాలి. పి ఆర్ సి రిపోర్ట్ ను తెప్పించి సంఘాలతో చర్చించి వెంటనే అమలు చేయాలి. ఉద్యోగ విరమణ చేసిన



ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన ఆర్థిక ప్రయోజనాలను వెంటనే విడుదల చేయడం తో పాటు ఇప్పటికి 5 డి ఏ ను ప్రకటించాలని ఈ రోజు మండలం లోని ఉద్యోగ ఉపాధ్యాయులు నిరసన తెలియజేయడం తో పాటు టేకులపల్లి తహసీల్దార్ కు మెమోరాండం అందించారు ఈ డిమాండ్స్ పై ప్రభుత్వం వెంటనే స్పందించపోతే భవిషత్ లో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల పోరాటం ఆగదని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో యుటిఎఫ్, పిఆర్టియు, టిటిఎఫ్, సిపిఎస్ ఈయు సంఘాలకు చెందిన ఉపాధ్యాయ సంఘ నాయకులు లక్ష్మణ్, హరి, సుజాత వెంకటరావు, రమణ, పుల్సింగ్, రమేష్, నాగునాయక్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయం ను కలిసిన నెల్లిపాక కాంగ్రెస్ నాయకులు

**- ప్రధాన సమస్యలపై వినతిపత్రం అందజేత**

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 17:**

పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ (ప్రజా భవన్)లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను కలిసి నెల్లిపాక పంచాయితీ కాంగ్రెస్ నాయకులు కలిసి గ్రామ పంచాయతీ లోని ప్రధాన సమస్యలపై వినతి పత్రాన్ని అందచేశారు. గ్రామ పంచాయతీ లో ఇందిరమ్మ ఇల్లులు, సీసీ రోడ్డులు, నూతన పంచాయితీ భవనం, నెల్లిపాక గ్రామం లో నూతన పుష్కర ఘాట్ నిర్మాణం, వంటి పలు అంశాల మీద ఎమ్మెల్యే కు దరఖాస్తు అందజేశారు. ఈ సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ



కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పర్సబోయిన రాధాకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్ళూరి సత్యనారాయణ(మాజీ వార్డు సభ్యులు ) గాదె వెంకటేశ్వర్లు, పర్సబోయిన నాగరాజు, చెవుల కృష్ణదాస్ పాల్గొన్నారు.

## నేడు హిందూ సమ్మేళనం

**- మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో ఏర్పాట్లను పరిశీలించిన ఉత్సవ సమితి సభ్యులు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 17 :**

మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో శనివారం హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించనున్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను శుక్రవారం హిందూ సమ్మేళనం ఉత్సవ సమితి సభ్యులు పరిశీలించారు. ఈ హిందూ సమ్మేళన కార్యక్రమం సాయంత్రం 4:00 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా అప్పాల ప్రసాద్ హాజరవుతున్నారన్నారు. మండలంలోని ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి హిందూ సమ్మేళనం ఉత్సవాన్ని విజయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ ఉత్సవానికి తరలివచ్చే ప్రజల కోసం అన్న ప్రసాద



కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు, తొలుత పెద్ద ఎత్తున సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు నెట్టెం రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి భోగే చందర్ రావు, కార్యదర్శి యలమాటిపూర్ణచంద్రరావు, సంఘం సభ్యులు బొజ్జనాగేశ్వరరావు, కోశాధికారిఉదయ్ కిరణ్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## "గోల్డెన్ అవర్"లో వైద్య సహాయం అందించి ప్రాణాలు కాపాడుదాం : అడిషనల్ డీసీపీ అడ్మిన్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి "గోల్డెన్ అవర్"లో సరైన వైద్య సహాయం అందిస్తే బాధితుడి ప్రాణాన్ని కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం అన్నారు. ఖిఅరైవ్ అలైవ్‌ఖి ప్రచార కార్యక్రమంలో భాగంగా "గోల్డెన్ అవర్ రెస్పాన్స్" శిక్షణా కార్యక్రమాన్ని వైరా మండలం, తాటిపుడి గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమానికిముఖ్యఅతిగా హాజరైన అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం వంటి అత్యవసర సమయాల్లో బాధితుడికి దగ్గరగా ఉన్నవారు వెంటనే స్పందించి వైద్య సహాయం అందిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని అన్నారు. అలా ఆస్పత్రికి చేర్చి ప్రాణాలు నిలిపిన వారిని "రాహ్ వీర్‌లుఖిగా గుర్తించి 25 వేల రూపాయ నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తోందన్నారు. అదేవిదంగా ప్రమాదాలు జరిగిన చోటుకురక్షించేందుకు వెళ్లే రహవీర్లకు కేసులు ఎదుర్కోవాల్సిన భయం లేదని స్పష్టం చేశారు. రహవీర్లకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందన్నారు. పోలీసు, ఇతర శాఖలు




నుంచి ఎలాంటి కేసులు ఉండవన్నారు. ప్రమాద సమయాల్లో ఆకస్మికంగా వచ్చే గుండెపోటు వచ్చినప్పుడు, గుండె కొట్టుకోవడం ఆగిపోతే, సకాలంలో సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చుని, ఇది ఛాతీపై ఒత్తిడి కలిగించడం ద్వారా రక్త ప్రసరణను కృత్రిమంగా పునరుద్ధరించే అత్యవసర ప్రక్రియని, సకాలంలో సీపీఆర్ చేస్తే ప్రాణాలు నిలిచే అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ సందర్భంగా సీపీఆర్ ప్రథమ చికిత్స, అత్యవసర కాల్స్, పీఎం రహత్, నగదు ప్రోత్సాహం, సామాజిక బాధ్యత, గోల్డెన్ అవర్ రెస్పాన్స్ సమయం గురించి శిక్షణ, అవగాహన కల్పించారు. అనంతరం రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటప్రసాద్, ఎస్సై రామారావు, పీహెచ్‌సీ డాక్టర్ పాల్గొన్నారు.

## చిల్డ్రన్స్ పార్క్‌ని సందర్శించిన కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు

**కల్లూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :**

కల్లూరు రెవెన్యూ డివిజన్ అయిన సందర్భంగా ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి ఫండ్స్ తో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమాయి దయానంద్ సహకారంతో కల్లూరు లోని గవర్నమెంట్ కాలేజీలో చిన్నపిల్లల కోసం ఆహ్లాదపరిచే విధంగా పిల్లలు ఆడుకోవడానికి ముస్తాబవుతున్న చిల్డ్రన్స్ పార్క్ ని శుక్రవారం కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, ఆర్యవైశ్య నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్, చారు గుండ్ల వెంకటేశ్వరరావు, పిఈటి వీర రాఘవయ్య, తోట జనార్ధన్, మాజీ ఎంపీటీసీ దామల రాజు కుమారుడు నరేష్, గంగుల నారాయణరావు తదితరులు సందర్శించారు. అదే విధంగా ఇక్కడున్న పెద్దలు, చిన్నలు కల్లూరు అసెంబ్లీ కావాలని కల్లూరు ని ఇంకా అభివృద్ధి పదంలో తీసుకెళ్లాలని మన స్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది.

## దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**- న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి**

**- తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్**

**కొత్తగూడెం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**



ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ రోజు తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) పిలుపులో భాగంగా కొత్తగూడెం ఆర్డీవో గారికి వినతిపత్రం అందించడం జరిగిందని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారమే లక్ష్యంగా టీజీఈజేఏసీ ప్రకటించిన కార్యచరణలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో స్థానిక తహసీల్దార్కు వినతిపత్రం సమర్పించిన అనంతరం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్న ఉద్యోగుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరారు. టీజీఈ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళిన అనేక సమస్యలలో కొన్ని సమస్యలు పరిష్కారమైనప్పటికీ ఇంకా అనేక సమస్యలు, నేటికి పెండింగ్‌లోనే ఉన్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. జూన్ 2వ తేదీ నాటికి ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ మండల ప్రతినిధులు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ కార్యాచరణ ఉంటుందన్నారు. 2026 జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలుతో పాటు పెండింగులో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలని, అలాగే రిటైర్డ్ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ జారీ చేసి తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ వేసి తర్వాత నియామకమైన ఉద్యోగులకు వెంటనే ఓపీఎస్ విధానమును అమలు చేయాలని కోరారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఎల వారసుల ఉద్యోగ నియామక సమస్యను సత్వరం పరిష్కరించాలని కోరారు. అలాగే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కోట రవికుమార్, ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, గన్యా నాయక్, ఎంఏ రాజు, బద్రు నాయక్, హసన్ ఖాన్, నారాయణరావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి తోలకాలకు అనుమతి ఇవ్వండి

**కల్లూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలకు మట్టి తోలకాలకు అనుమతి ఇవ్వాలని మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న సర్పంచులుసబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు శుక్రవారం వినతిపత్రాన్ని అందించారు. పొలాలలోని ఎత్తుపల్లాలను సవరించుకోవడానికి ఐకెపి గ్రామ సమైక్య భవన నిర్మాణాలు కు, మట్టి తోలకాలకు అనుమతిని ఇవ్వాలని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు వినతి పత్రం అందించారు. మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి, లింగాల, పాయపూరు, చెన్నూరు, గోకారం, గ్రామాలకు చెందిన సర్పంచులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా పాయపూరు గ్రామానికి చెందిన సర్పంచ్ శ్రీనివాసరావు శిథిలావస్థలో ఉన్న గ్రామపంచాయతీ భవనానికి నూతన గ్రామపంచాయతీ భవనం మంజూరు చేయాలని అజయ్ యాదవ్ కు వినతి పత్రం అందించారు. స్పందించిన సబ్ కలెక్టర్ ఈ విషయమై కలెక్టర్ కు తెలియపరుస్తారని పేర్కొన్నారు.



## దమ్మపేట పట్టణ ఆర్యవైశ్య సంఘ ప్రెసిడెంట్‌గా అత్తులూరి సతీష్

**దమ్మపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**

దమ్మపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన ప్రెసిడెంట్ అభ్యర్థిగా అత్తులూరి సతీష్ ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక శ్రీ అయ్యప్పస్వామి



దేవాలయంలో ఈ ఎన్నిక నిర్వహించారు. ఆర్యవైశ్య పెద్దలందరూ ఆలోచించి ఎలక్షన్ లేకుండా మంచి వాతావరణం కల్పించి అభ్యర్థుల్ని ముగ్గురి తో కూడా మాట్లాడి పెద్దల నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పిన తర్వాత అందరూ కూడా ఒక నిర్ణయాన్ని వెలిబుచ్చారు. ఆ ప్రకారంగా సతీష్‌ని ఎన్నిక చేయడం జరిగింది. పట్టణ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన సతీష్ కూడా మనకు మనం వసూలు చేస్తే సభ్యత్వం డబ్బుల్లో గాని దానిపై వచ్చే వడ్డీ లో కానీ ఒక పైసా కూడా వాడకుండా మన అమ్మవారి కార్యక్రమాలు, వనభోజనాలు తదితర పనులు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పెద్దలు దారా మల్లిఖార్జునరావు, దారా సతీష్ పాల్గొన్నారు.

## అశ్వారావుపేట మండల సర్పంచ్ ల సంఘం నూతన కమిటీ ఎన్నిక

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట మండల నూతన సర్పంచ్ ల సంఘం ఎన్నిక శుక్రవారం జరిగింది. మండలంలోని ఊట్లపల్లి సమీపంలోని కాసాని గార్డెన్‌లో జరిగిన ఈ ఎన్నికలో మండల సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు గా గుజ్జా



సంకుర్‌రావు (కన్నాయిగూడెం సర్పంచ్), ప్రధాన కార్యదర్శిగా మడకం నాగేశ్వరరావు (రామన్నగూడెం ప్రంచాయతీ సర్పంచ్), ఉపాధ్యక్షులుగా పాయం శ్రీదేవి (గుమ్మడివల్లి సర్పంచ్ ), మడకం కుమారి (నారాయణ పురం సర్పంచ్ ), సత్యం లక్ష్మి ్మ కుమారి (ఉట్ల పల్లి సర్పంచ్ ), గౌరవ అధ్యక్షులుగా వగ్గేల లక్ష్మ్మణరావు (కొత్త మామిళ్ళ వారి గూడెం సర్పంచ్ ), కోశాధికారిగా కోర్స రాజేష్ (తిరుమల కుంట సర్పంచ్) ఇతర సర్పంచ్ ల సంఘం సభ్యులను రెండు సంవత్సరాల కాలమునకు ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి..

### టీ జీపీఓ జిల్లా అధ్యక్షులు గురుమూర్తి

**కొణిజర్ల ఏప్రిల్ 17 ప్రభాత వార్త :**

దీర్ఘకాలికంగా నెలకొన్న ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పరిపాలన అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మన్నే గురుమూర్తి విజ్ఞప్తి చేశారు. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయ (జేఏసి) ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాన భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ ఎన్ అరుణకు,ఎంపీడీఓ ఉపేంద్రయ్య కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ప్రసాద్ నరేష్ రమేష్ వీరస్వామి టీఎన్జీఓ డివిజజన్ నాయకులు పుల్లయ్య, కేస్యా బాషా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## అస్తవ్యస్తంగా జనగణన డ్యూటీలు

**గూడూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

త్వరలో నిర్వహించబోయే జనగణనకు సంబంధించి మండలంలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్ల నియామక ప్రక్రియ అస్తవ్యస్తంగా జరిగిందని, తప్పుడు సీనియారిటీ లిస్టులతో జూనియర్లకు డ్యూటీలు కేటాయించారని టిజిటిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంగోతు ధర్మనాయక్ ఆరోపించారు. కొన్ని ఉపాధ్యాయ సంఘాల భాధ్యులు, సంబంధిత అధికారులు సహకారంతో సీనియర్ ఉపాధ్యాయులను కాదని జూనియర్ ఉపాధ్యాయులను ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లుగా నియమించారన్నారు. జనగణన విధులను సీనియర్‌లకు మాత్రమే అప్పగించాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఉన్నతాధికారుల ఆదేశాలను పక్కన పెట్టి ఒకరిద్దరు ఉపాధ్యాయ సంఘాల భాధ్యుల మాటలను విని జూనియర్ ఉపాధ్యాయులకు డ్యూటీలు వేసారని, వీటిని వెంటనే రద్దు చేసి విద్యాశాఖ ద్వారా సీనియారిటీ జాబితాలు తెప్పించుకొని తిరిగి డ్యూటీలు కేటాయించాలని, లేకుంటే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని అన్నారు.

## ఈనెల 19న ఇంటర్ ప్రవేశ పరీక్ష

**గూడూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గరుకుల కళాశాలలో కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష ఈనెల 19న నిర్వహిస్తున్నట్లు దామరవంచ గిరిజన బాలుర గురకుల కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. ప్రవేశ పరీక్ష ఆరోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నాం 1 వరకు ఉంటుందని తెలిపారు. ప్రవేశ పరీక్ష రాయదలచుకున్న విద్యార్థులు ట్రైబల్ వెల్ఫేర్ గురకుల పాఠశాల వెబ్‌సైట్ నందు తమ హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు.

## ఉద్యోగ సంఘాల జెఏసి ఆందోళన

**గూడూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

తెలంగాణ ఉద్యోగ సంఘాల జెఏసి పిలుపు మేరకు శుక్రవారం మండలంలోని వివిధ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు స్థానిక తహసిల్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈమేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ నాగభవానికి వినతిపత్రం అందజేసారు.



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటినా ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చలేదని, ఉద్యోగుల పట్ల చిన్నచూపును ప్రదర్శిస్తున్నారని జెఏసి నాయకులు ఆరోపించారు. తమ పోరాటాలను ఉధృతం చేయకముందే ప్రభుత్వం సముచిత నిర్ణయం తీసుకొని ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేసారు.

## హామీలను అమలు చేయాలి

**కొత్తగూడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త**

ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను రెండున్నర సంవత్సరాలుగా అమలు చేయకపోవడంపై శుక్రవారం టీజీఈజెఏసి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపారు. తహసిల్దార్ రాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లా చైర్మన్ నెల్లూట్ల భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ అమలు చేయకపోవడం ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు అసంతృప్తికి గురైనరని, జూన్ 2 తారీకు లోపు ప్రధానమైన డిమాండ్లు పిఆర్సి నివేదికను తెప్పించుకొని 51శాతం ఫిట్మెంట్తో అమలు చేయాలని, పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, హెల్త్ కార్డులను ఇవ్వాలని, సి పి ఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల సాంబయ్య, వాసం .వీరస్వామి, ఈ .చంద్రయ్య, ఎస్.కృష్ణ, పి. రామచందర్, టీ. రమేష్, నరసింహారావు, చాట్ల. పోట్టయ్య, జె.జమ్మెలాల్, కల్తీ.ఎల్లయ్య, పులుసుని సాంబయ్య పాల్గొన్నారు.




## మినీ గురుకులం దరఖాస్తు చేసుకోవాలి

**కొత్తగూడ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

మండలంలోని గోవిందపురంలో ఉన్న గిరిజన మిని గురుకులంలో 1వ తరగతి లో 30 సీట్లు 5వ తరగతిలో 20 సీట్లు ఖాళీగా ఉన్నాయని జిల్లా గిరిజన కోఆర్డినేటర్ పి రత్నకుమారి తెలిపారు. సీట్ల కేటాయింపులో కొత్తగూడ, గంగారం ఉమ్మడి మండలాలకు చెందిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని మిగత వారికి రెండో ప్రాధాన్యత ఉంటుదని తెలిసారు.మినీ గురుకులంలో నేరుగా ఈనెల 20 నుండి దరఖాస్తులు చేసుకోవాలని, వచ్చే నెల 5న ఎంపిక ప్రక్రియ ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాల కోసం సంప్రదించాలని కోరారు.

## సమస్యలు పరిష్కరించండి

**గంగారం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

తెలంగాణ జేఏసీ పిలుపు మేరకు గంగారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఉపాధ్యాయులు నిరసన తెలియజేసి తహసిల్దార్ కు నితిపత్రం అందజేశారు.దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న



ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ఉద్యోగ,ఉపాధ్యాయుల, రిటైర్డ్ ఉద్యోగుల హెల్త్ కార్డులు వెంటనే విడుదల చేసి మే ఒకటో తేదీ నుంచి అమలయ్యేలాగా చర్యలు తీసుకోవాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సెప్టెంబర్ 2004 కంటే ముందు నోటిఫికేషన్ విడుదలై తర్వాత నియామకం కాబడిన వారికి పాత పెన్షన్ పునరుద్ధరించాలని, ఇతర పెండింగ్ సమస్యలు కూడా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీకల, నాగేశ్వర్ రావు, శ్రీనివాస్ , శ్రీనివాస్, లక్ష్మి ్మ నారాయణ, సారంగపా ణి, సైదులు, రమేష్, సహస్ర, వీరాస్వామి,నాయక్ , వెంకటేశ్వర్లు,స్వామి పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా అవకాశం కల్పించాలి

**కేసముద్రం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి, ఎన్ఎస్యుఐ మాజీ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల చరణ్ గౌడ్ తనకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అవకాశం కల్పించాలని ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్



మీనాక్షి నటరాజన్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో శుక్రవారం ఆమెను కలిసి తన వినతి పత్రాన్ని అందజేశారు. ఆయనతో పాటు ఎన్ఎస్‌యూఐ జాతీయ ప్రధాన కార్యదర్శి అనులేఖ బూస కూడా ఉన్నారు. తాను పార్టీ కోసం చేసిన సేవలను చరణ్ గౌడ్ వారిద్దరికీ ఈ సందర్భంగా వివరించారు. పార్టీకి దీర్ఘకాలంగా సేవలందిస్తున్న నాయకులకు తగిన గుర్తింపు దక్కేలా చర్యలు తీసుకుంటామని మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చినట్లు చరణ్ గౌడ్ తెలిపారు.

## అంగన్వాడీ సెంటర్ లో దుస్తులు పంపిణీ

**గంగారం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

మండలంలోని మర్రిగూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు శుక్రవారం దుస్తులు పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ సువర్ణపాక దీపక్ తన సొంత ఖర్చులతో అంగన్వాడీ పిల్లల కు శుక్రవారం దుస్తులు పంపిణీ చేసారు.పిల్లల తల్లిదండ్రులు గ్రామస్థులు అంగన్వాడీ టీచర్ శుశిల దీపక్ ను అభినందించారు.

